RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
LGTV
# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి
ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,220 | పేజీలు -12 | శనివారం - 05 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

## దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు
# అసద్ తక్కువేమీ కాదు
### ఎంఐఎం దేశ వ్యతిరేకమనేది దుష్ప్రచారమన్న రేవంత్

- ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై అసద్, అక్బర్‌తో చర్చించానని వెల్లడి
- అసద్ సూచించిన అభివృద్ధి పనులను వెంటనే మంజూరు చేయాలని ఆదేశం
- పాతబస్తీ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ
- హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించడమే లక్ష్యమని వెల్లడి



హైదరాబాద్: ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు అసదుద్దీన్ ఒవైసీ ఏమీ తక్కువ కాదన్నారు. అసద్, ఎంఐఎం దేశానికి వ్యతిరేకమంటూ జరుగుతున్న ప్రచారం దుష్ప్రచారం మాత్రమేనని చెప్పారు. సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని సీఎం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. అసదుద్దీన్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. మిగతా 2 లో



## ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయుల
# జాబితా విడుదల

- పాఠశాల విద్యాశాఖ నుంచి 79 మంది, ఇంటర్ బోర్డు నుంచి 24 మందిని ఎంపిక
- ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, లెక్చరర్లు, ప్రిన్సిపాళ్ల పేరుతో జీవో జారీ

అమరావతి: 2026 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ నుంచి 79 మంది, ఇంటర్ బోర్డు నుంచి 24 మందిని ఎంపిక చేసింది. ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, లెక్చరర్లు, ప్రిన్సిపాళ్ల పేరుతో జీవో జారీ చేసింది. రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు ఈ అవార్డులను ఖరారు చేశారు. శనివారం గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం సత్కరించనుంది.

## స్థానిక ఎన్నికలే లక్ష్యం.. ఎన్డీయే
# సమన్వయ కమిటీ కీలక భేటీ
### ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయంపై విస్తృత చర్చ



- క్షేత్రస్థాయిలో ఐక్యంగా పనిచేయాలని నాయకుల నిర్ణయం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తీర్మానం

అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎన్డీయే కూటమి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భాగస్వామ్య పక్షాల సమన్వయ కమిటీ కీలక సమావేశం నిర్వహించింది. ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

## బాసర నుంచి భద్రాచలం వరకు
# ఆలయాలన్నీ అభివృద్ధి చేస్తాం

- రూ.351 కోట్లతో చేపడుతున్న ఆలయ పునఃనిర్మాణ పనులను మంత్రి పరిశీలన
- బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అన్ని ఆలయాలను పుష్కరాల నాటికి అభివృద్ధి చేయాలి




భద్రాచలం: భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలోని స్వామి వారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.351 కోట్లతో చేపడుతున్న ఆలయ పునఃనిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. భద్రాద్రి ఆలయాన్ని భక్తులు మెచ్చేలా విశాలంగా, అత్యంత సుందరంగా పునర్నిర్మిస్తామని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అన్ని ఆలయాలను పుష్కరాల నాటికి అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. అందులోభాగంగానే రాములోరి ఆలయాన్ని, భద్రాచలం పట్టణాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.



## కేసీఆర్ చాలా మంచోడు
# కొండా సురేఖ ప్రశంసలు

- వార్తా ఛానళ్లకు వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్న కొండా సురేఖ
- కేసీఆర్ తమను హుందాగా రిసీవ్ చేసుకునేవారని వెల్లడి
- కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారన్న సురేఖ

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు
# ప్రభుత్వం సిద్ధంగా ఉంది
### ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు నేడు కీలక భేటీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రేపు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కొత్త పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలుతో పాటు కరవు భత్యం బకాయిలు తదితర కీలక అంశాలపై ఈ భేటీలో సమగ్రంగా చర్చించనున్నారు. నిన్న సచివాలయంలో ఏపీ జేఏసీ నాయకులు ఎ. విద్యాసాగర్, డీవీ రమణ, భారతీ ప్రసాద్ తదితరులు సీఎం చంద్రబాబును కలిశారు. ఉద్యోగ వర్గాల్లో నెలకొన్న ఆందోళనలను, ఆర్థికేతర సదుపాయాల పెండింగ్ అంశాలను విద్యాసాగర్ సీఎంకు వివరించి, తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందో స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగులకు అందాల్సిన న్యాయమైన ప్రయోజనాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా చర్చలు జరుపుతున్న తరుణంలో, ఉద్యోగ సంఘాలు తొందరపడి ఆందోళన బాట పట్టడంపై సీఎం చంద్రబాబు కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సమగ్ర చర్చల వేదిక అందుబాటులో ఉన్నప్పుడు కొద్దిగా ఓర్పు వహించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రితో భేటీపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ జేఏసీ నేతలు... ప్రభుత్వం వైపు నుంచి సానుకూల చర్చల ప్రక్రియను స్వాగతిస్తున్నామని, సీఎం స్థాయిలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం
# తప్పుడు ప్రచారం

- ఏపీ అక్షరాస్యతపై మంత్రి లోకేశ్ ప్రకటనను తప్పుబట్టిన జగన్
- ఇది పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారమని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ వివరణ ఇచ్చిన మాజీ సీఎం
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గుతున్నారని ఆందోళన వ్యక్తీకరణ
- విద్యాశాఖపై దృష్టి పెట్టాలని లోకేశ్‌కు సూచించిన జగన్



అమరావతి: ఏపీలో అక్షరాస్యత రేటు 2024లో 72.6శాతం నుంచి 2026 నాటికి 82.1శాతానికి పెరిగిందంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మిగతా 2 లో



## రికార్డు సృష్టించిన ఇటలీ ప్రధాని..
## 'నా స్నేహితురాలు మెలోనీ' అంటూ మోదీ అభినందనలు

- ఇటలీలో ఎక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా రికార్డు సృష్టించిన మెలోనీ
- మెలోనీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రధాని మోదీ
- ఇరు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతంపై హర్షం
- మెలోనీ స్నేహం ఎంతో విలువైందంటూ మోదీ ప్రశంసలు
- గతంలో మోదీకి కూడా ఇలాగే శుభాకాంక్షలు తెలిపిన మెలోనీ




## సోనియా గాంధీ పుస్తకానికి కొత్త పబ్లిషర్.. నవంబర్ 10న విడుదల

- సోనియా గాంధీ పుస్తకానికి కొత్త పబ్లిషర్‌గా హార్పర్‌కాలిన్స్
- నవంబర్ 10న భారత్‌లో 'బిలాంగింగ్' విడుదల
- పెంగ్విన్ ప్రచురణపై వచ్చిన వార్తలను సంస్థ ఖండన
- పుస్తకంలో సోనియా వ్యక్తిగత, రాజకీయ ప్రయాణం

## నిరీక్షణ ముగిసింది..
# త్వరలో కీలక నిర్ణయాన్ని ప్రకటిస్తా
### మంత్రి పదవి నుంచి తొలగింపు తర్వాత మౌనం వీడిన కొండా సురేఖ

- త్వరలోనే కీలక నిర్ణయం ప్రకటిస్తానని సోషల్ మీడియాలో పోస్ట్
- సీఎం రేవంత్‌కు సవాల్ విసిరిన కొండా సురేఖ కుమార్తె సుస్మిత
- తన వ్యాఖ్యల వల్లే తల్లిపై వేటు వేశారని సుస్మిత ఆవేదన
- కొండా ఫ్యామిలీ తదుపరి అడుగుపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ



హైదరాబాద్: మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ అయిన తర్వాత కొండా సురేఖ ఎట్టకేలకు తన మౌనాన్ని వీడారు. త్వరలోనే ఓ కీలక నిర్ణయం ప్రకటిస్తానని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. "నిరీక్షణ ముగిసింది.. త్వరలో కీలక నిర్ణయాన్ని ప్రకటిస్తా" అని ఆమె చేసిన పోస్ట్ రాష్ట్ర రాజకీయాల్లో మిగతా 2 లో

## దాడులు ఆపితేనే.. ఇరాన్‌తో చర్చలపై అమెరికా కీలక నిర్ణయం



- హర్మూజ్‌లో ఆపరేషన్లకు గడువు లేదని వాన్స్ వెల్లడి
- ఇంధన రవాణా కొనసాగించడమే అమెరికా ప్రధాన లక్ష్యం
- ఇరాన్‌పై అన్ని రకాల ఒత్తిళ్లు కొనసాగుతాయని హెచ్చరిక
- అమెరికాకు చైనా కొంత సహకరిస్తోందని వాన్స్ వ్యాఖ్య
- పలు గల్ఫ్ దేశాలు ఇరాన్‌పై ఒత్తిడికి సహకారం

## రికార్డు సృష్టించిన ఇటలీ ప్రధాని..
## 'నా స్నేహితురాలు మెలోనీ' అంటూ మోదీ అభినందనలు

ఢిల్లీ: ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఆ దేశ రాజకీయ చరిత్రలో ఒక అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. యుద్ధానంతర ఇటలీ చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధానిగా పనిచేసిన వ్యక్తిగా ఆమె నిలిచారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. మెలోనీని 'నా స్నేహితురాలు' అని సంబోధిస్తూ, ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఈ మైలురాయి నిదర్శనమని ప్రశంసించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా మోదీ స్పందిస్తూ.. "ఇటలీ యుద్ధానంతర చరిత్రలో సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగుతున్న నా స్నేహితురాలు జార్జియా మెలోనీకి అభినందనలు. ఈ విజయం ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలు ఉంచిన నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీక" అని పేర్కొన్నారు. భారత్-ఇటలీ మధ్య 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' బలోపేతం కావడంలో మెలోనీ స్నేహం కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. భవిష్యత్తులో కూడా ఇరు దేశాల ప్రజల శ్రేయస్సు కోసం కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. 2022 అక్టోబర్ 22న ఇటలీ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన జార్జియా మెలోనీ, ఇవాళ్టికి 1,413 రోజులు పదవిలో పూర్తి చేసుకున్నారు. తద్వారా మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ రికార్డును ఆమె అధిగమించారు. గత జులైలో ప్రధాని మోదీ భారత చరిత్రలో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా నిలిచినప్పుడు మెలోనీ కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇరు దేశాల ప్రజలకు కొత్త అవకాశాలు సృష్టించేందుకు కలిసి పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు. గత నెలలో మోదీ ఇటలీలో పర్యటించినప్పుడు ఇరు దేశాల సంబంధాలను 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతూ ఇరు నేతలు నిర్ణయం తీసుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా మోదీ, మెలోనీకి సరదాగా 'మెలోడీ' చాక్లెట్ల ప్యాకెట్‌ను బహుమతిగా ఇచ్చారు. సోషల్ మీడియాలో వారిద్దరి పేర్లతో వైరల్ అయిన 'ఐమెలోడీ' ట్రెండ్‌ను ఇది గుర్తుచేసింది. ఈ ఆసక్తికర క్షణాలను మెలోనీ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటూ మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇరు నేతల మధ్య ఉన్న ఈ స్నేహపూర్వక వాతావరణం ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## దాడులు ఆపితేనే..
## ఇరాన్‌తో చర్చలపై అమెరికా కీలక నిర్ణయం

ఢిల్లీ: ఇరాన్‌తో చర్చలకు అమెరికా తాత్కాలికంగా బ్రేక్ వేసింది. వాణిజ్య నౌకలపై దాడులు ఆపే వరకు టెహ్రాన్‌తో చర్చలు జరిపే ప్రసక్తే లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. ఇరాన్ చర్యలను బట్టి తమ ఆపరేషన్లు కొనసాగుతాయని చెప్పారు. వాటికి ఎలాంటి గడువు విధించబోమన్నారు. వైట్‌హౌస్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో వాన్స్ మాట్లాడారు. వాణిజ్య నౌకలపై దాడులు కొనసాగుతున్నంత కాలం ఇరాన్‌తో చర్చలు ఉండవని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంగా చెప్పారని తెలిపారు. హార్ముజ్ జలసంధిలో ఇంధన రవాణా సజావుగా సాగడమే ప్రస్తుత అమెరికా ప్రధాన లక్ష్యమని వాన్స్ చెప్పారు. తమ చర్యల వల్ల గురువారం రాత్రి 1.5 కోట్ల బ్యారెళ్ల చమురు హార్ముజ్ జలసంధి నుంచి బయటకు వెళ్లిందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం రాకుండా అమెరికా చర్యలు అడ్డుకున్నాయని తెలిపారు. ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా వద్ద ఆర్థిక, సైనిక, దౌత్య, రహస్య చర్యలు సహా అన్ని మార్గాలు ఉన్నాయని వాన్స్ చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని తిరిగి నిర్మించకుండా అడ్డుకోవడం కూడా తమ లక్ష్యమన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి పెంచడంలో చైనా సహకరిస్తోందని వాన్స్ తెలిపారు. టెహ్రాన్‌కు ఆర్థిక సేవలు పరిమితం చేసే విషయంలో చైనా కొన్ని అమెరికా అభ్యర్థనలకు స్పందించిందన్నారు. టర్కీ, అజర్‌బైజాన్, యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్ కూడా ఇరాన్‌పై ఒత్తిడి పెంచడంలో సహకరిస్తున్నాయని చెప్పారు. హార్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలక మార్గం. గల్ఫ్ దేశాల నుంచి అంతర్జాతీయ మార్కెట్లకు చమురు తరలింపులో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇక్కడ రవాణాకు అంతరాయం ఏర్పడితే ఇంధన ధరలు, బీమా ఖర్చులు, రవాణా వ్యయం పెరిగే అవకాశం ఉంది.

## స్థానిక ఎన్నికలే లక్ష్యం..
## ఎన్డీయే సమన్వయ కమిటీ కీలక భేటీ

అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎన్డీయే కూటమి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భాగస్వామ్య పక్షాల సమన్వయ కమిటీ కీలక సమావేశం నిర్వహించింది. ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, నాయకులు-కార్యకర్తల మధ్య ఐక్యత వంటి అంశాలు ఈ భేటీలో ప్రధాన అజెండాగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని నాయకులు నిర్ణయించారు. గ్రామ, మండల స్థాయిలలో కూటమి నేతలంతా సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకుని, ఐక్యంగా పనిచేయడం ద్వారా స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## సోనియా గాంధీ పుస్తకానికి కొత్త పబ్లిషర్..
## నవంబర్ 10న విడుదల

ఢిల్లీ: సోనియా గాంధీ రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకానికి భారత్‌లో కొత్త ప్రచురణకర్త ఖరారైంది. 'హార్పర్‌కాలిన్స్ ఇండియా' ఈ పుస్తకాన్ని ప్రచురించనుంది. 2026 నవంబర్ 10న భారత్‌లో పుస్తకం విడుదల కానుంది. ఈ విషయాన్ని 'హార్పర్‌కాలిన్స్ ఇండియా' శుక్రవారం ప్రకటించింది. అత్యంత ఆసక్తి రేపుతున్న రాజకీయ జ్ఞాపకాల పుస్తకాల్లో ఇదొకటని తెలిపింది. ప్రేమ, గుర్తింపు, బాధ్యత, అనుబంధం వంటి అంశాల చుట్టూ సోనియా గాంధీ వ్యక్తిగత జీవితాన్ని ఇందులో వివరించినట్లు పేర్కొంది. ఇటీవల సోనియా గాంధీ పుస్తకానికి పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ప్రచురణకర్త కాదని ప్రకటించింది. పుస్తకంలోని కొన్ని అంశాలపై రచయితతో చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడిందని సంస్థ తెలిపింది. అయితే సంపాదకీయ మార్పులకు సోనియా గాంధీ అంగీకరించకపోవడంతోనే పుస్తక ప్రచురణ నుంచి తప్పుకున్నారన్న వార్తలను పెంగ్విన్ ఖండించింది. బాహ్య ఒత్తిడి కారణం కాదని స్పష్టం చేసింది. 'బిలాంగింగ్' పుస్తకాన్ని అమెరికాకు చెందిన ఆల్ఫ్రెడ్ ఏ.నాఫ్ నవంబర్ 10న విడుదల చేయనున్నట్లు గతంలో ప్రకటించింది. భారత్‌లో మాత్రం ప్రచురణ బాధ్యతలు ఇప్పుడు 'హార్పర్‌కాలిన్స్ ఇండియా'కు దక్కాయి. ఈ పుస్తకంలో సోనియా గాంధీ తన ఆరు దశాబ్దాల అనుభవాలను ప్రస్తావించారు. 1984లో అత్త ఇందిరా గాంధీ హత్యతో తన జీవితం ఎలా మారిందో వివరించారు. 1991లో భర్త రాజీవ్ గాంధీ హత్య తర్వాత ఎదురైన పరిస్థితులనూ పంచుకున్నారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన తీరాన్ని పుస్తకంలో ప్రస్తావించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సుదీర్ఘకాలం కొనసాగిన సోనియా గాంధీ.. ప్రధానమంత్రి పదవిని చేపట్టే అవకాశం వచ్చినా తిరస్కరించారు. 2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భాజపా అధికారంలోకి వచ్చిన పరిణామాలనూ ఆమె తన పుస్తకంలో ప్రస్తావించారు.

## కేసీఆర్ చాలా మంచోడు
## కొండా సురేఖ ప్రశంసలు



హైదరాబాద్: మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం

మొదటి పేజి తరువాయి

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఎస్ఎస్ఓ విడుదల చేసిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్) 2023-24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. దాని ప్రకారం.. 2023 జూన్ నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018-19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు. అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్ఎఫ్ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడీఐఎస్ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురావాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమైందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ 'రెడ్ బుక్ గవర్నెన్స్' మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.

## నిరీక్షణ ముగిసింది..
## త్వరలో కీలక నిర్ణయాన్ని ప్రకటిస్తా

మొదటి పేజి తరువాయి

అని ఆమె చేసిన పోస్ట్ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సురేఖ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు, తన తల్లిని మంత్రి పదవి నుంచి తొలగించడంపై కొండా సురేఖ కుమార్తె సుస్మిత తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన తల్లిపై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. తాను రేవంత్ రెడ్డి కుటుంబ అవినీతి గురించి వ్యక్తిగతంగా మాట్లాడానని, అంతమాత్రానికే తన తల్లిపై వేటు వేయడం సరికాదని సుస్మిత అన్నారు. తన వ్యాఖ్యలకు, పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. "నా తల్లిని ఇలా చూడటం బాధగా ఉంది. ఈ విషయంలో నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నాను" అని సుస్మిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో సురేఖ భర్త కొండా మురళి మీసాలు మెలివేయడం వంటి పరిణామాలు.. కొండా ఫ్యామిలీ 'ప్లాన్ బీ' ఏమై ఉంటుందనే ఉత్కంఠను మరింత పెంచుతున్నాయి. మొత్తం మీద ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి.

## దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు
## అసద్ తక్కువేమీ కాదు

మొదటి పేజి తరువాయి

ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై తాను అసదుద్దీన్, అక్బరుద్దీన్‌తో చర్చించినట్లు తెలిపారు.

గత ప్రభుత్వంపై విమర్శలు

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి గత ప్రభుత్వం కొబ్బరికాయ కొట్టిందే తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాతే పనులు ముందుకు సాగాయని చెప్పారు. ఇన్నేళ్లలో ఎంతమంది ముఖ్యమంత్రులు ఓల్డ్‌సిటీకి వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పాతబస్తీ గల్లీల్లోకి తాను తప్ప మరెవరూ రాలేదన్నారు.

అసద్ చెప్పిన పనులకు వెంటనే అనుమతులు

ఓల్డ్‌సిటీ అభివృద్ధి కోసం అసదుద్దీన్ ఏది సూచించినా వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశిస్తున్నట్లు రేవంత్ చెప్పారు. పాతబస్తీలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. పెద్దలు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు.

హిందూ, ముస్లింలు కలిసి ఉండాలి

ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వమేనని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో హిందువులు, ముస్లింలు కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు.

## నింగిలోకి ఈవోఎస్-05..
## ఇస్రో ఖాతాలో మరో భారీ విజయం!


ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున 2:55 గంటలకు, శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈవోఎస్-05 (జిశాట్-1ఏ) ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగంతో భారత అంతరిక్ష సామర్థ్యం మరో మెట్టు పైకెక్కినట్లయింది. భూస్థిర కక్ష్య నుంచి పనిచేయనున్న భారత్ తొలి ఇమేజింగ్ శాటిలైట్ ఇదే కావడం ఈ ప్రయోగం ప్రత్యేకత. భూమికి దాదాపు 36,000 కిలోమీటర్ల ఎత్తులో ఉంటూ, భూభ్రమణంతో పాటే ఇది తిరుగుతుంది. దీనివల్ల భారత ఉపఖండం, పరిసర ప్రాంతాలపై నిరంతరం ఒక కన్ను వేసి ఉంచడం సాధ్యమవుతుంది. సాధారణంగా లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లోని ఉపగ్రహాలు ఒక ప్రాంతంపై నుంచి పరిమిత సమయం మాత్రమే వెళ్తాయి. కానీ, ఈవోఎస్-05 స్థిరంగా ఒకే ప్రాంతాన్ని పర్యవేక్షించగలదు. ఈ ఉపగ్రహం ప్రతి 30 నిమిషాలకు ఒకసారి మొత్తం భారత భూభాగాన్ని చిత్రీకరించగలదు. ప్రకృతి వైపరీత్యాలైన తుఫానులు, వరదలు, అడవుల్లో కార్చిచ్చులను ముందుగా పసిగట్టడంలో, వాతావరణ మార్పులను గమనించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. వ్యవసాయం, జలవనరుల నిర్వహణ, సరిహద్దు ప్రాంతాల పర్యవేక్షణలో కూడా ఇది కీలక పాత్ర పోషించనుంది. ఐదేళ్ల క్రితం, అంటే 2021 ఆగస్టులో, జీఎస్ఎల్వీ-ఎఫ్10 రాకెట్ సాంకేతిక వైఫల్యం కారణంగా జిశాట్-1 (ఈవోఎస్-03) మిషన్ విఫలమైన విషయం తెలిసిందే. ఆ లోటును పూడ్చుతూ, ఇప్పుడు ఈవోఎస్-05ను విజయవంతంగా ప్రయోగించి ఇస్రో తన సత్తా చాటింది. ప్రస్తుతం ఉపగ్రహం సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ఉందని, దాని సోలార్ ప్యానెళ్లు తెరుచుకొని పనిచేస్తున్నాయని ఇస్రో తెలిపింది. రాబోయే రోజుల్లో దశలవారీగా కక్ష్యను పెంచుతూ, దానిని తుది భూస్థిర కక్ష్యలో ప్రవేశపెడతారు. ఈ ప్రయోగం భారత భూపర్యవేక్షణ రంగంలో ఒక కీలక మైలురాయిగా నిలవనుంది.

## రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రహస్యాలు బహిర్గతం..
## 'తెలుగు స్క్రైబ్'పై సైబర్ క్రైమ్ కేసు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు సంబంధించిన అత్యంత రహస్య భద్రతా సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారన్న ఆరోపణలపై 'తెలుగు స్క్రైబ్' అనే ఎక్స్ ఖాతా నిర్వాహకులపై కేసు నమోదైంది. సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) కేబీ ఫ్రాంక్లిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రేవంత్ రెడ్డి జులై 13న ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనకు సంబంధించి ఆయన నిమిషం-నిమిషం కార్యక్రమం, జడ్-ప్లస్ భద్రతా ఏర్పాట్లు, సీఎస్-వో అధికారిక మొబైల్ నంబర్, అత్యవసర పరిస్థితుల కోసం సీఎం బ్లడ్ గ్రూప్ వంటి సున్నితమైన వివరాలతో కూడిన వైర్‌లెస్ సందేశాన్ని సీఎం ప్రైవేట్ సెక్రటరీ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులకు పంపించారు. అయితే, అదే రోజు ఈ రహస్య సమాచారాన్ని 'తెలుగు స్క్రైబ్' తమ ఎక్స్ ఖాతాలో ప్రచురించింది. దీంతో సీఎం భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక వివరాలు బహిర్గతమయ్యాయి. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కేబీ ఫ్రాంక్లిన్, జులై 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యంత గోప్యంగా ఉండాల్సిన సమాచారం బయటకు రావడం భద్రతకు ముప్పు కలిగించే చర్య అని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారుల్లో ఎవరో ఒకరు ఈ సమాచారాన్ని అక్రమంగా లీక్ చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తొలుత ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఉన్నతాధికారుల ఆదేశాలతో దర్యాప్తు కోసం దీనిని సైబర్ క్రైమ్ పోలీసులకు బదిలీ చేశారు. భారతీయ న్యాయ సంహిత, ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ కేసు నమోదుపై 'తెలుగు స్క్రైబ్' ఎక్స్ వేదికగా స్పందించింది. "ఢిల్లీ పర్యటనలపై వార్త రాసినందుకు రేవంత్ రెడ్డి మరో మెడల్ ఇచ్చారు. దేశంలో ఒక సీఎం తన పర్యటనలపై వార్త రాసినందుకు కేసు పెట్టడం ఇదే మొదటిసారి" అని తమ పోస్ట్‌లో పేర్కొంది. గతంలోనూ ఈ సోషల్ మీడియా హ్యాండిల్ ప్రభుత్వం, సీఎంపై విమర్శనాత్మక పోస్టులు పెడుతూ ఉండేది. ఈ ఏడాది ఏప్రిల్‌లో యూఏపీఏ సెక్షన్ కింద ఈ ఖాతా వివరాలు ఇవ్వాలంటూ పోలీసులు 'ఎక్స్'కు నోటీసులు పంపడం అప్పట్లో చర్చనీయాంశమైంది.

## సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం.. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వెనుక ఉన్న స్ఫూర్తిదాయక కథ!




ఢిల్లీ: భారతదేశవ్యాప్తంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని (టీచర్స్ డే) ఎంతో ఘనంగా జరుపుకుంటారు. మన భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించే గురువులను స్మరించుకుని, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపే ఈ ప్రత్యేకమైన రోజు, మన దేశ రెండవ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కూడా. ఆయన కోరిక మేరకే ఆయన పుట్టినరోజును గురుపూజోత్సవంగా జరుపుకోవడం దశాబ్దాలుగా ఆనవాయతీగా వస్తోంది. ఈ సంప్రదాయం వెనుక ఒక ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. 1962లో సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన శిష్యులు, మిత్రులు కొందరు సెప్టెంబర్ 5న ఆయన పుట్టినరోజును ఘనంగా నిర్వహించడానికి అనుమతి కోరారు. దానికి ఆయన ఎంతో వినమ్రంగా స్పందించారు. తన పుట్టినరోజును వ్యక్తిగత వేడుకగా కాకుండా దేశంలోని ఉపాధ్యాయులందరినీ గౌరవించేలా 'ఉపాధ్యాయ దినోత్సవం'గా జరపాలని సూచించారు. ఆ మహనీయుడి నిరాడంబరత, గురువుల పట్ల ఆయనకున్న అపారమైన గౌరవం ఈ గొప్ప సంప్రదాయానికి నాంది పలికాయి. 1888లో జన్మించిన డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం రాజనీతిజ్ఞుడే కాదు, అంతకుమించి గొప్ప విద్యావేత్త. ఆయన తన జీవితంలో ఎక్కువ కాలాన్ని బోధనకే అంకితం చేశారు. కలకత్తా యూనివర్సిటీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఆయన ఆచార్యులుగా పనిచేశారు. యువత ఆలోచనలను, తద్వారా సమాజ నిర్మాణాన్ని ఉపాధ్యాయులే సరైన మార్గంలో నడిపించగలరని ఆయన బలంగా విశ్వసించారు. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో గురుపూజోత్సవ వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. విద్యార్థులు తమ గురువులకు బహుమతులు అందించి, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి తమ కృతజ్ఞతను చాటుకుంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు కూడా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులతో సత్కరిస్తాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన ఈ గొప్ప వారసత్వం, గురువుల ప్రాముఖ్యతను ప్రతి ఏటా మనందరికీ గుర్తుచేస్తూనే ఉంటుంది.

## బాండ్ పేపర్లపై రాసిచ్చిన హామీలు ఏమయ్యాయి ?



మెదక్: రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులైనా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు 420 హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు దుయ్యబట్టారు. వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను ఎండగడుతూ మెదక్ జిల్లా కౌడిపల్లిలో గురువారం భారాస ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు హాజరై మాట్లాడారు. వంద రోజుల్లో నెరవేరుస్తామని ఇచ్చిన బాండ్ పేపర్ల హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుబీమాను బంద్ చేసి, రైతుబంధు ఎగ్గొట్టి రూ.29 వేల కోట్లు రేవంత్ సర్కారు లూటీ చేసిందని ఆరోపించారు. రుణమాఫీపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాలు విసిరారు. కౌడిపల్లిలో అందరికీ రుణమాఫీ జరిగిందని తేలితే తాను రాజీనామా చేయడానికి సిద్ధమని, మాఫీ కాలేదని తేలితే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. ఇంజినీరింగ్ విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అంటారా అని దుయ్యబట్టారు. రైతులకు చెందిన పట్టాభూములను నిషేధిత జాబితాలో చేర్చిన కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో అదే జాబితాలో వేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు 77 సార్లు దిల్లీకి వెళ్లారని, వెయ్యి రోజుల్లో సుమారు 300 రోజులు అక్కడే ఉన్నారన్నారు. విమానం టికెట్లు దండగ తప్ప రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని, కాంగ్రెస్ పాలన కుట్రలు, కబ్జాలు, సెటిల్‌మెంట్లకే పరిమితమైందని హరీశ్ ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉనికిని కాపాడుకునేందుకే భాజపా నేతల విమర్శలు



హైదరాబాద్: తమ పార్టీలో నెలకొన్న అంతర్గత పోరులో అధిష్ఠానం వద్ద ఉనికిని కాపాడుకునేందుకే భాజపా రాష్ట్ర నేతలు ఒకరిని మించి ఒకరు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. నిజంగా రాష్ట్ర ప్రయోజనాలపై ఆ పార్టీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే ప్రధాని నరేంద్రమోదీని నిలదీయాలని గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 'రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడటం లేదు? భాజపా పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు ఏవిధంగా మంజూరు అవుతున్నాయో.. తెలంగాణకు ఎందుకు కావడం లేదో సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే తమ ఉనికిని కాపాడుకోగలమని భావించడం సరికాదు. గత భారాస ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు భాజపా నేతలు ఎందుకు ప్రశ్నించలేదు? మెట్రో రైల్ 2వ దశ, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ సహా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అన్ని పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్రం వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలి' అని పొన్నం డిమాండ్ చేశారు.

## గోదావరిలో కాలుష్యంపై సమగ్ర అధ్యయనం చేయాలి

అమరావతి: గోదావరి నదిని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. కాలువల ద్వారా కలుస్తున్న కాలుష్య కారక వ్యర్థాలపై దృష్టి సారించాలన్నారు. నది ప్రక్షాళనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని, 'స్వచ్ఛ గోదావరి-పవిత్ర పుష్కరాలు' అనే థీమ్‌తో సమగ్ర కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు. పుష్కరాల నాటికి గోదావరి పవిత్రత ఉట్టిపడేలా, భక్తులు స్వచ్ఛమైన జలాల్లో స్నానం చేసే వాతావరణం కల్పించాలని సూచించారు. రాజమహేంద్రవరం నుంచి అంతర్వేది వరకు గోదావరిలో కలుస్తున్న అన్ని ప్రధాన, ఉప కాలువలపై సమగ్ర అధ్యయనం చేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు గురువారం ఆయన ఆదేశాలిచ్చారు. కాలుష్యంపై చర్యలు తీసుకోవాలి: ప్రతి కాలువలో క్రమం తప్పకుండా నీటి నమూనాలు సేకరించి కాలుష్య స్థాయులను నిర్ధారించాలి. పారిశ్రామిక వ్యర్థాలు నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధవుతున్నాయా, లేదా అనే అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలి. వ్యర్థ జలాలు గోదావరిలో కలిసే ముందే శుద్ధి కావాలి. పరిమితికి మించి కాలుష్యాన్ని గుర్తించిన సందర్భాల్లో వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టాలి. క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలి. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుంచి విడుదల చేసిన రూ.100 కోట్ల నిధులను సమర్థంగా వినియోగించుకోవాలి. గోదావరి తీరప్రాంత గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే జీరో లిక్విడ్ డిశ్చార్జ్ లక్ష్యంతో చర్యలు ప్రారంభమయ్యాయి. పుష్కరాల నాటికి గ్రామాలను మోడల్ పుష్కర పంచాయతీలుగా తీర్చిదిద్దేలా చర్యలు వేగవంతం చేయాలి.

## వన్యప్రాణుల సంరక్షణలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించండి



అమరావతి: రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న వన్యప్రాణుల మరణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అటవీశాఖాధికారులను ఆదేశించారు. పులుల మరణాలపై అధ్యయనానికి అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, అదనపు పీసీసీఎఫ్ రాహుల్ పాండే నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీకి ఈ బాధ్యతలు అప్పగించారు. వన్యప్రాణుల ఆవాసాల నిర్వహణ, రక్షణ చర్యలు, మానవ-వన్యప్రాణి ఘర్షణల నివారణ, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంరక్షణ కార్యక్రమాల ప్రభావాన్ని సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. 'రాష్ట్రవ్యాప్తంగా వన్యప్రాణుల సంచారం ఉన్న ప్రాంతాలను సందర్శించి వాటి మరణాలకు దారితీస్తున్న అంశాలు, వాటి ఆవాసాల్లోని పరిస్థితులు, వాటి సంచార మార్గాల్లో అమలు చేస్తున్న భద్రత, వేట నిరోధక చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థలు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నియంత్రణ, నీటి వనరుల లభ్యత తదితర అంశాలను ఉన్నత స్థాయి కమిటీ క్షుణ్ణంగా పరిశీలించాలి. పులులు, చిరుతలు, ఏనుగులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు అమలవుతున్న కార్యక్రమాలను సమీక్షించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి నివారణ చర్యలకు సూచనలు చేయాలి. మానవ-వన్యప్రాణి ఘర్షణలు తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలు, విద్యుత్ లైన్లు, రహదారులు, రైల్వే మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాల వల్ల ఏర్పడే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిఫార్సులు చేయాలి' అని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ వివరాలను ఉప ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## వైద్య విద్యలో గుగులోత్ కిషోర్ నాయక్ ఘన విజయం

**కిషోర్ నాయక్‌కు సర్పంచ్ బానోత్ హీరాలాల్ అభినందనలు**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 4, లోకల్ గైడ్ న్యూస్ :** భాగ్యనగర్ తండా 10వ వార్డు సభ్యురాలు శ్రీమతి గుగులోత్ జ్యోతి, రాములు దంపతుల ద్వితీయ కుమారుడు గుగులోత్ కిషోర్ నాయక్ నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో వీదీదీూ వైద్య విద్యలో ప్రవేశం పొందడం పట్ల భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ హర్షం వ్యక్తం చేస్తూ కిషోర్ నాయక్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఇష్టంతో, పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. కిషోర్ నాయక్ తన భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా మరింత కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి భాగ్యనగర్ తండాకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. పిల్లలను ఉన్నతంగా చదివిస్తూ వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్న తల్లిదండ్రులు జ్యోతి, రాములు దంపతులను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. కిషోర్ నాయక్ విజయం గ్రామంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ భిక్కులాల్, వార్డు సభ్యులు గాంధీ, పద్మ, సుమ, మహేష్, భూలి, సంధ్య, నగేష్, కిషన్, దేవి, అంకి, మాజీ ఎంపీటీసీ రాంచందర్, జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, గుగులోత్ మోతిలాల్ (జీఎం), యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ హర్ష నాయక్, మండల నాయకులు భగవాన్ దాస్ తదితరులు కిషోర్ నాయక్‌ను అభినందించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామస్తులు సైతం కిషోర్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సిరీషాకు న్యాయం చేయాలి.. నిందితులను కఠినంగా శిక్షించాలి

**కోమట్లగూడెం గాంధీనగరంలో కొవ్వొత్తుల ర్యాలీ**

**అఘాయిత్య ఘటనపై ఆదివాసీలు, రాజకీయ నాయకులు, గ్రామస్తుల నిరసన**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 4, లోకల్ గైడ్ న్యూస్ :** సింగరేణి మండలం కోమట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగరం గ్రామంలో సిరీషాపై జరిగిన అఘాయిత్య ఘటనను నిరసిస్తూ శుక్రవారం రాత్రి గ్రామస్తులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధితురాలు సిరీషాకు తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా కొవ్వొత్తులు చేతబూని ర్యాలీ నిర్వహించిన ప్రజలు ఘటనను తీవ్రంగా ఖండించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించాలని, ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మహిళలు, యువతులకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సిరీషాకు న్యాయం చేయాలని నినదించారు.

## ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో..

**కరెంటుకోతలతో సతమతం అవుతున్న గ్రామాలు**

**విద్యుత్ శాఖ అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం**



**ఆదిలాబాద్ నేరడిగొండ సెప్టెంబర్ 4 (లోకల్ గైడ్) :** మండల కేంద్రంతో పాటు మండలం లోని వివిధ గ్రామాల్లో నిత్యం విద్యుత్ కోతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎలాంటి ముందస్తున మాచారం లేకుండా తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. విద్యుత్ ఎప్పు డు పోతుందో... ఎప్పుడు వస్తుందో తెలి యని పరిస్థితి నెలకొంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో గృ హ వినియోగదారులతో పాటు చిన్న వ్యాపారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కరెంటు కోతలు విధించడంతో పిల్లల చదువులకు అంతరాయం కలు గుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారిని సంప్రదించాలన్నా కష్టమే విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు సంబంధిత విద్యుత్ శాఖ ఏఈ ఎవరో కూడా తమకు స్పష్టంగా తెలియదని మండల వాసులు వాపోతున్నారు. అధి కారిని ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినా ఫోన్లో అందుబాటు లో ఉండటం లేదని, సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెల కొందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమాచారం లేకుండానే కోతలు విద్యుత్ సరఫరా నిలిపివేసే సమయంలో కనీసం ముందస్తు సమాచారం ఇవ్వాలని ప్రజ లు కోరుతున్నారు. అత్యవసర సమ యాల్లో కూడా విద్యుత్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. తరచూ విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడటంతో విద్యుత్ శాఖ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. విద్యుత్ శాఖ ఉన్నతా ధికారులు స్పందించి మండలంలోని గ్రామాల్లో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత ఏఈ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించే విధంగా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్శఖ ఉన్నతాధికారులు స్పందించి మండల ప్రజల కష్టాలను తీర్చాలని మండల వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ కోతలు లేకుండా చూడాలి. జిల్లా లైవ్ అధ్యక్షుడు జాదవ్ మహేందర్ విద్యుత్ స్థంబం తీగలు, జాదవ్ మహేందర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ కోతలు నిరంతరం కొనసాగుతున్నాయి ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏఈ కి ఫోన్ చేస్తే ఫోన్ కలవదు అసలు విద్యుత్ శాఖ ఏఈ ఉన్నారో లేదో తెలియదని ఇలా విద్యుత్ కోతలు నిరంతరం కొనసాగుతున్నాయి ఇప్పటి అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరుతున్నాడు.

## కేసీఆర్ రాజీనామా చేయాలిఆడే గజేందర్

**ఇచ్చోడ, సిరికొండ మండల**

**కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో బైక్ ర్యాలీ**



**ఆదిలాబాద్ ఇచ్చోడ, సెప్టెంబర్ 4 (లోకల్ గైడ్):** ప్రతిపక్ష నాయకుడిగా పూర్తిగా విఫలమైన కే సీ ఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చే యాలని బోథ్ నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ డిమాండ్ చేశా రు. కేసీఆర్ ప్రజా సమస్యలపై ప్రజాక్షేత్రం లోకి రావడం లేదని విమర్శిస్తూ ఇచ్చోడ, సిరికొండ మండల అధ్యక్షుల ఆధ్వర్యం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లా డుతూ.. కేసీఆర్ రాజీనామా చేయి అని నినదించారు. ప్రజల కోసం పనిచేయాల్సి న ప్రతిపక్ష నాయకుడు ప్రజల్లోకి రాకుండా ఫామ్ హౌజ్ కే పరిమితమయ్యారని విమర్శించారు. జీతం, భద్రత, వాహనాలు తదితర సౌకర్యాల కోసం భారీగా ప్రజాధనం ఖర్చ వుతున్నప్పటికీ ప్రజా సమస్యలపై కేసీఆర్ ఒక్కరోజు కూడా ప్రజా క్షేత్రంలో కనిపించలేదని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల గొంతుకగా నిలవాల్సిన కేసీఆర్ ప్రజా సమ స్యలను పట్టించుకోవడం లేదు. ప్రజల కోసం ప నిచేయలేని పరిస్థితిలో పదవిలో కొనసాగడం ఎందుకు? వెంటనే రాజీనా మా చేయాలి అని ఆడే గజేందర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి ఆడే గజేందర్ మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు లు, మహిళలు, పేదలు, యువత, విద్యా ర్థులు, ఉద్యోగులు అన్ని వర్గాల సంక్షే మానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్ర మాలను అమలు చేస్తోందని ఆడే గజేంధర్ తెలిపారు. రైతు సంక్షేమం, రుణమాఫీ, రైతు భరోసా, పంటల కొనుగోలు, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలపై భారీగా నిధులు ఖర్చు చేస్తున్నట్లు అలాగే వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆడే గజేందర్ తెలిపారు.

# ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ -- సురక్ష ప్రతినిధి.

**మలబార్ గ్రూప్ ఉద్యోగులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన.**






**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఫుచర్ సిటీ ట్రాఫిక్ డీసీపీ శివం ఉపాధ్యాయ్ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై ఉద్యోగుల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో మహేశ్వరం పరిధిలోని మలబార్ గ్రూప్ సంస్థలో మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ ఏ. చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు నిబంధనలు ఉల్లంగించిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే వాహనాలు నడిపేవారితో ఇతరులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ఉద్యోగులకు రహదారి భద్రతకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సంకేతాలను తప్పనిసరిగా పాటించడం, రహదారి దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించడం, రహదారిపై ఎడమ వైపున నడవడం, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండటం తప్పనిసరి అని సూచించారు. అలాగే, ముగ్గురు వ్యక్తులు ఒకే ద్విచక్ర వాహనంపై ప్రయాణించడం, అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లతో వాహనాలు నడిపించడం వల్ల కలిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఏసీపీ ఏ. చంద్ర శేఖర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, దాని పట్టీని సక్రమంగా బిగించుకోవాలని తెలిపారు. కార్లలో ప్రయాణించే సమయంలో సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. నిషేధిత పార్కింగ్ ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై వాహనాలను నిలుపరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఎడమ వైపు ఉచిత మార్గాన్ని వాహనాల రాకపోకలకు ఖాళీగా ఉంచాలని సూచించారు. బస్సుల్లో ప్రయాణించే సమయంలో సురక్షితంగా ఎక్కడం, దిగడం వంటి జాగ్రత్తలను పాటించాలని, ముందున్న రహదారి పూర్తిగా స్పష్టంగా ఉండి, సురక్షితంగా అధిగమించేందుకు తగినంత దూరం ఉన్నప్పుడు మాత్రమే ఇతర వాహనాలను అధిగమించాలని వివరించారు. ఈ సందర్భంగా లిఉద్యోగులతో ట్రాఫిక్ నిబంధనలను తాము తప్పనిసరిగా పాటించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన ప్రత్యక్ష వీడియోలు, రహదారి భద్రతా సూచికలను ప్రదర్శించి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలను ఉదాహరణగా తీసుకుని ప్రమాదాల వల్ల సంభవించే ప్రాణనష్టం, బాధిత కుటుంబాలు ఎదుర్కొనే విషాద పరిస్థితులు, వారి జీవితాలపై పడే తీవ్ర ప్రభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## సిండికేట్ 'మత్తు'లో ఆబ్కారీ శాఖ?

**ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ**

**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నిర్మల్, సెప్టెంబర్ 04 (లోకల్ గైడ్):** నిర్మల్ జిల్లాలోని పలు గ్రామాల్లో మద్యం సిండికేట్ల హవా కొనసాగుతోందన్న ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేకుండానే బెల్షాపులు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో తాగేందుకు మంచి నీరు దొరకకపోయినా.. మద్యం మాత్రం సులభంగా లభిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి పేరుతో వివిధ కమిటీలు ఏర్పాటు చేసి వేలం పాటల ద్వారా పెద్ద మొత్తంలో డబ్బులు సమీకరించి బెల్ట్ షాపుల నిర్వహణకు మార్గం సుగమం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బెల్షాపులతో పాటు కొన్ని వైనాపుల్లోనూ ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో బాటిల్పై రూ.20 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు చెబుతున్నారు. అధిక ధరలపై ప్రశ్నించిన వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీని పై అధికారులు దృష్టి సారించి ఎమ్మార్పీ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సరిహద్దుల్లో 'దేశీ' దందా

జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో పక్క రాష్ట్రం నుంచి దేశీ మద్యం అక్రమంగా తరలించి విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. మారుమూల గ్రామాలకు సైతం రహస్య మార్గాల్లో మద్యం చేరుతోందని స్థానికులు చెబుతున్నారు. తనిఖీల సమయంలో దుకాణాలను మూసివేసి, అధికారులు వెళ్లిన అనంతరం తిరిగి విక్రయాలు కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

తనిఖీలు.. తూతూమంత్రమేనా

అక్రమ మద్యం విక్రయాలపై ఫిర్యాదులు వస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ తనిఖీలు నామమాత్రంగానే సాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాత్రివేళల్లో షట్టర్లు మూసివేసి దొడ్డిదారిన మద్యం విక్రయిస్తున్నారన్న ఫిర్యాదులు కూడా ఉన్నాయి. అక్రమ విక్రయాలపై నిరంతర నిఘా, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



కుటుంబాలపై పెనుభారం

అధిక ధరలకు మద్యం విక్రయించడం వల్ల కూలీలు, పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో మద్యం సులభంగా అందుబాటులోకి రావడంతో యువతపై ప్రతికూల ప్రభావం పడుతోందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యపానం కారణంగా కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, గొడవలు పెరుగుతున్నాయని వారు చెబుతున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి ఆదాయం వస్తుందనే కారణంతో బెల్టాపులపై చర్యలు తీసుకోవడం లేదన్న వాదనను అధికారులు సమర్థించుకుంటున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రజల ప్రాణాలు, కుటుంబాల పై ప్రభావం కంటే ప్రభుత్వ ఆదాయానికే ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి బెల్షాపులపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

గణేష్ ఉత్సవాలకు ముప్పు

రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో బెల్షాపుల నిర్వహణపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. నిమజ్జనం తదితర కార్యక్రమాల సమయంలో వైన్ షాపులు మూసివేసినప్పటికీ బెల్టాషాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగితే పరిస్థితులు అదుపు తప్పే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. వైన్ షాపులు మూసి ఉంచే సమయంలో వైన్ షాపుల సహాయ సహకారాలతో నడుస్తున్న బెల్ట్ షాపులోకి మొదట గాని మద్యాన్ని గత రెండు మూడు రోజుల ముందుగానే తరలించి నిల్వ ఉంచడం జరుగుతుంది. వైన్ షాపులు బంద్ ఉన్నప్పుడు ఉత్సవాల సమయంలో మద్యం ఏరులై పారుతుంది. వైన్ షాపులను సీలు వేసే ముందు ఎక్సైజ్ అధికారులు వైన్ షాప్ లో ఎంత మద్యం ఉందో దానిని మొదట లెక్క తేల్చాలి. అంతకంటే ముందుగా లైసెన్స్ ఉన్న వైన్ షాపులోకి ఎంత మద్యం వస్తుంది ఎంత అమ్ముడు అవుతుంది ఎంత స్టాక్ ఉంది మళ్లీ మిగిలిన స్టాక్ ఎంతుందో దానిపై కూడా దృష్టి సారిస్తే ఈ ఉత్సవ సమయాల్లో అక్రమమద్యం బెల్ట్ షాపుల ద్వారా అమ్మకాల్ని అరికట్టవచ్చు. కానీ ఎక్సైజ్ అధికారులు వాటిపై దృష్టి సారించకుండా వారు మరియు వైన్స్ షాపుల వారు ఇచ్చే లంచాలకు మరిగి బెల్ట్ షాపులు అరికట్టే ఆలోచన మర్చిపోయారు ఎక్సైజ్ అధికారులు. ఉత్సవాల సమయంలో మద్యం మత్తులో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉన్నందున పండుగల సమయంలో వైన్షాపులతో పాటు అక్రమ బెల్టాషాపులపైనా ప్రత్యేక నిఘా పెట్టాలని కోరుతున్నారు. వైన్స్ షాపులు నుంచి బెల్టాపులకు మద్యం సరఫరా కాకుండా కట్టడి చేయడంతో పాటు, సున్నితమైన ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసు, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఎక్సైజ్ సీఐ వివరణ...

గ్రామాల్లో బెల్టాపులు నిర్వహిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఎక్సైజ్ సీఐ తెలిపారు. అయితే బెల్టాపులను మూసివేయాలని ప్రజల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. అందువల్ల ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని 'లోకల్ గైడ్ ' కి వివరణ ఇచ్చారు.

## అంకెలు మాట్లాడే వేళ.. అనుభవాలు చెప్పే నిజం!

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 4 :** వెయ్యి రోజులు పూర్తవడం ప్రభుత్వానికి ఒక రాజకీయ మైలురాయి కావచ్చు.. కానీ ప్రజాస్వామ్యంలో పాలనకు అసలు మార్కులు క్యాలెండర్ పేజీలపై కాదు, ప్రజల జీవితాల్లో పడాలి. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో అధికార పక్షం తన పాలనా కార్యక్రమాలు, నిర్ణయాలు, అభివృద్ధి-సంక్షేమ చర్యలను ప్రజల ముందుకు తెస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి అంశాల్లో ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. మరోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుపై 'చార్జ్' విడుదల చేసి విమర్శలు చేసింది. బీజేపీ పోస్టర్ ప్రచారంతో ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అయితే ఇక్కడ అసలు ప్రశ్న ఎవరి ప్రచారం బలంగా ఉందన్నది కాదు.. ఎవరి వాదనకు ఎంత ఆధారం ఉందన్నదే. ప్రభుత్వం చెప్పే విజయాలైనా, ప్రతిపక్షం చేసే విమర్శలైనా అధికారిక పత్రాలు, బడ్జెట్ వివరాలు, శాఖల నివేదికలు, అమలు ఫలితాల ముందు పరిశీలించాల్సిందే. రాజకీయ వాదనలు చర్చకు తెరతీయవచ్చు. కానీ ప్రజా తీర్పుకు అవే ప్రమాణం కావు. వెయ్యి రోజుల పాలనకు తొలి మార్కు పోస్టర్లపై కాదు.. పాలన ఫలితాల పై పడాలి. తుది మార్కు మాటలకు కాదు.. ప్రజల జీవితాల్లో కనిపించిన మార్పుకే దక్కాలి. హామీ కంటే అమలే పాలనకు అసలు పరీక్ష ఎన్నికల హామీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం. దాన్ని అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత, కానీ అమలు అంటే ప్రకటన చేయడం, ఉత్తర్వు జారీ చేయడం మాత్రమే కాదు. నిధులు, కార్యాచరణ, అర్హుల గుర్తింపు, సేవల చేరిక, అమలు వేగం, నాణ్యత, ప్రజలకు కలిగిన ప్రయోజనం. ఇవన్నీ కలిసినప్పుడే ఒక పథకం ఫలితంగా మారుతుంది. అందుకే వెయ్యి రోజుల పాలనను అంచనా వేయాలంటే ఎన్ని హామీలు ఇచ్చారు? ఎన్ని ప్రకటించారు? అనే ప్రశ్నలతో పాటు ఎన్ని ఆచరణలోకి వచ్చాయి? ఎంతమందికి చేరాయి? ఫలితం ఏమిటి? అనే ప్రశ్నలు కూడా ఉండాలి. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, ఉపాధి, ప్రజా రవాణా వంటి ప్రతి రంగానికీ ఇదే ప్రమాణం వర్తిస్తుంది. బడ్జెట్లో కేటాయింపు ఉండటం ఒక ప్రారంభ సూచిక మాత్రమే. వినియోగించబడ్డాయి, సేవలు ఎంత సమర్థంగా చేరాయి, ప్రజలకు ఉపయోగం ఎంత కలిగింది అన్నదే తదుపరి పరీక్ష. తెలంగాణ ఆర్థిక శాఖ 2026-27 బడ్జెట్కు సంబంధించిన అధికారిక పత్రాలను అందుబాటులో ఉంచింది. పథకం ప్రకటించడం ఒక అడుగు మాత్రమే.. అది అర్హుడికి చేరి, జీవితంలో మార్పు తీసుకురావడమే అసలు ఫలితం. నిధులు ఎలా ప్రభుత్వం చెబుతున్న లెక్క ప్రతిపక్షం అడుగుతున్న ప్రశ్న ప్రభుత్వం తన పనితీరును వివరించడం ప్రజాస్వామ్యంలో సహజం. ప్రతిపక్షం దానిని ప్రశ్నించడం కూడా అంతే సహజం. తెలంగాణలో వెయ్యి రోజుల మైలురాయి ఈ రాజకీయ చర్చకు మరో వేదికగా మారింది. బీఆర్ఎస్ తన చార్జ్ షీట్లో పలు హామీలు, పాలనా అంశాలపై విమర్శలు చేసింది. బీజేపీ కూడా ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తూ పోస్టర్ ప్రచారం చేపట్టింది. అవి ఆయా రాజకీయ పార్టీల విమర్శలు, ఆరోపణలు: వాటిని స్వతంత్రంగా నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించడం సరికాదు. అదే ప్రమాణం ప్రభుత్వ ప్రకటనలకూ వర్తిస్తుంది. ప్రభుత్వం ఒక విజయాన్ని ప్రకటిస్తే దాని ఆధారం ఏమిటి? ప్రతిపక్షం ఒక వైఫల్యాన్ని ప్రస్తావిస్తే దానికి ఆధారం ఏమిటి? ఈ రెండు ప్రశ్నలూ సమానంగా అడగాలి. ప్రశ్నించడం ప్రభుత్వ వ్యతిరేకత కాదు.. పాలనపై సమాధానం కోరడం ప్రజాస్వామ్య హక్కు అయితే ప్రశ్నకైనా, సమాధానానికైనా ఆధారమే బలం. ప్రభుత్వ వాడనైనా, ప్రతిపక్ష విమర్శైనా... ఆధారాల ప్రమాణంపై నిలిచినప్పుడే ప్రజా చర్చకు విలువ ఉంటుంది..అంకెలు ఎన్ని ఉన్నా మార్చే అసలు మార్కు 1,000 రోజుల పాలనకు అసలు మార్కులు ఎవరు. వేయాలి? ప్రభుత్వం తన పనితీరుకు అనుకూలమైన ప్రమాణాలను ముందుకు తెచ్చుకోవచ్చు. ప్రతిపక్షం తన రాజకీయ ప్రమాణాలతో విమర్శలు చేయవచ్చు. కానీ ప్రజాస్వామ్యపు తుది కొలమానం ప్రజల అనుభవమే. రైతుకు అవసరమైన సహాయం సమయానికి అందిందా? యువతకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయా? విద్యార్థికి నాణ్యమైన విద్య చేరువైందా? పేద కుటుంబానికి ఆహారం, గృహం, వైద్యం వంటి ప్రాథమిక సేవలు అందుబాటులో ఉన్నాయా? గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల నాణ్యత పెరిగిందా? ఈ ప్రశ్నలకు సమాధానాలు సభల నినాదాల్లోనూ, పోస్టర్లలోనూ పూర్తిగా దొరకవు. అవి అధికారిక గణాంకాలు, బడ్జెట్ పత్రాలు, శాఖల నివేదికలు, స్వతంత్ర పరిశీలన, ప్రజల ప్రత్యక్ష అనుభవాల్లో కనిపించాలి. ప్రతిపక్షం విమర్శలను ఆధారాలతో బలపరచాలి. మంచి పాలన తనకు తానే మార్కులు వేసుకోదు.. ప్రజల జీవితాల్లో కనిపించిన మార్పే దానికి అసలు మార్కు వెయ్యి రోజుల పాలనకు నిజమైన నివేదిక ప్రభుత్వ ప్రకటనల్లోనూ, ప్రతిపక్ష విమర్శల్లోనూ కాదు.. ప్రజల అనుభవాల్లోనే ఉంటుంది. అనుభవాలే ప్రజల తుది తీర్పుకు అసలు గీటురాయి.

## విజిబుల్ పోలీసింగ్,బలమైన పోలీసింగ్ వ్యవస్థ అమలు చేయాలి

**ప్రజలు మెచ్చిన....ప్రజలకు నచ్చిన...పోలీసింగ్ వ్యవస్థ అమలు చేయాలి**

**లోక్ అదాలత్ను విజయవంతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలి**

**డీజీపీ సూచనలను సిబ్బందికి వివరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**అదిలాబాద్, సెప్టెంబర్ 4(లోకల్ గైడ్):** ఆదిలాబాద్ జిల్లా పోలీసుల పనితీరు, విజిబుల్ పోలీసింగ్, బలమైన పోలీసింగ్ వ్యవస్థ అమలు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యా లయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా జిల్లా పోలీసు అధికారులతో సమీక్షస మావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ జిల్లాలో కేసుల దర్యా ప్తు, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాల పరిశోధ నలో పోలీసులు మెరుగైన పనితీరు కన బరుస్తున్నారని, నిందితులను గుర్తించ డంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందు కుగాను సిబ్బందిని అభినందించారు. జి ల్లా పోలీసుల కీర్తి ప్రతిష్టలు పెరిగేలా కృషి చేస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి అభినంద నలు తెలిపారు. రానున్న లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు ప్రత్యేకదృ ష్టి సారించాలని, రాజీకి అవకాశం ఉన్న ఎక్కువ సంఖ్యలో కేసులను లోక్ అదాల త్ ద్వారా పరిష్కరించేలా కృషి చేయాల నిసూచించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఈ-పెట్టి, ఎక్సైజ్, గేమింగ్ యాక్ట్ కేసులపై దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి పోలీస్ స్టేషన్లో లో ఎఫ్ ఐఆర్ నమోదు ప్రక్రియ విస్తృతంగా కొన సాగాలని, ఆన్లైన్ ఎఫ్ఐఆర్ నమోదు మరింత పెరగాలని సూచించారు. కేసుల దర్యాప్తును నిర్ణీత సమయంలో పూర్తి చేసి కోర్టుల్లో చార్జిషీట్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సైబర్ క్రై మ్, వ్యవస్థీకృత నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ సూచనలను జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరికి తెలియజేసి అమలు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈతకాలో ఎలాంటి పెండెన్సీ లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను నవీకరించాలని సూచించారు. డీఎస్పీలు, అదనపు ఎస్పీలు సకాలంలో పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్షన్లు పూర్తి చేయాలని, తరచూ పోలీస్ స్టేషన్లను సందర్శిస్తూ స్టేషన్ నిర్వహణ, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచాలని తెలిపారు. నైపుణ్యత, నైతికత, చట్టబద్ధతతో కూడిన పోలీసింగ్ వ్యవ స్థను కొనసాగించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్పీ తెలిపారు. గంజాయి సేవించే వారిని గుర్తించి డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించి

అవసరమైన చికిత్స అందించేలా చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

తీసుకోవాలని సూచించారు. గంజాయి రహిత జిల్లాగా ఆదిలాబాద్ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు ప్రతి పోలీస్ అధికారి తమ కార్యాలయంలో ప్రజలకు, సిబ్బందికి అందుబాటులో ఉండాలని తెలిపారు. డయల్-100కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో స్పందించాలని సూచించారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రెచ్చగొట్టే వ్యాఖ్యలు, వీడియోలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గణపతి నవరాత్రి ఉత్సవాలపై ప్రత్యేక సూచనలు

రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. గణపతి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి గణపతి కమిటీ తమ కమిటీ, గణపతి మండపానికి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో పూర్తిస్థాయిలో నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల స్థాయిలో పీస్కమిటీ సమావేశాలు నిర్వహించాలని, గణపతి మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాల నిర్మాణంలో నాణ్యమైన వస్తువులను వినియోగించాలని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఫైర్ సిబ్బంది సులభంగా చేరుకునే విధంగా సరైన మార్గం ఉండేలా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి పోలీసు అధికారి సమన్వయంతో పనిచేస్తూ నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి. మౌనిక ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, డీఎస్పీలు ఎల్. జీవన్ రెడ్డి, ఎం. వెంకట నర్సయ్య, సీఐలు, ఎస్సైలు, డీసీఆర్బి, కమ్యూనికేషన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 4 (లోకల్ గైడ్) :** కాంగ్రెస్ ప్రజా పాలన వెయ్యి రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదిలాబాద్ రూరల్ మండలం తంతోలి గ్రామంలో ప్ర జల పాలన సంబరాలను నిర్వహించడం జరిగింది. కార్య క్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సం జీవ్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ తో కలిసి గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రజా పాలనా అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివ రించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభు త్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజల సంక్షేమం నుంచి రా ష్ట్ర సమగ్ర అభివృద్ధి వరకు.. వర్తమాన అవసరాల నుంచి భవిష్యత్ తెలంగాణ నిర్మాణం వరకు.. ఈ వెయ్యి రోజుల ప్రజా పాలన రాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని అన్నారు. రైతులు, మహిళలు, యువ త, బడుగు బలహీన వర్గాలకు భరోసా కల్పించడంతో పా టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచి త బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అభివృ ద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై ఆ రోపణలు చేస్తున్నారని, వాటికి ప్రజలే సరైన సమాధానం చెబుతారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను పునర్నిర్మిస్తూ సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పాలుగొన్న వారు వెంకట్ యాదవ్, మాజీ జేపీటీసీ కొండా గంగాధర్,అభిషేక్ రెడ్డి, డీసీసీ ఉపా అధ్యక్షులు సుధాకర్ గౌడ్, –సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుంఢ్ర నర్సింగ్, తంతోలి గ్రామ నాయకులు వీరయ్య, రాజేశ్వర్, దండు మధుకర్, సత్మరం,రాములు, రవి, వినోద్ రెడ్డి, పోచారెడ్డి, మరియు వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చోడ పీఏసీఎస్ చైర్మన్ కోసం దరఖాస్తు



**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, సెప్టెంబర్ 04(లోకల్ గైడ్):** ఇచ్చోడమండల్ పదవిని సిరికొండ మండలానికి కేటాయించాలని నాయకులు ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ కు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఉట్నూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

### కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం రాజకీయ అణచివేత

**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ (లోకల్ గైడ్ )సెప్టెంబర్ 4:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నుంచి బీసీ బిడ్డ కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం రాజకీయ అణచివేతేనని బీసీ సంఘం ఉట్నూర్ మండల అధ్యక్షుడు శ్రీపతి లింగగౌడ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో మండల బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ మహిళను మంత్రి పదవి నుంచి తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు. బీసీలను రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బీసీ బిడ్డలు రాజకీయంగా, విద్యాపరంగా, అన్ని రంగాల్లో ముందుకు వస్తున్న సమయంలో వారిని ప్రోత్సహించాల్సిందిపోయి పదవుల నుంచి తొలగించడం బీసీ సమాజాన్ని అవమానించడమేనన్నారు. కొండా సురేఖ కుటుంబం ఉద్యమ నేపథ్యం నుంచి రాజకీయాల్లోకి వచ్చిందని, అలాంటి కుటుంబానికి చెందిన బీసీ మహిళను మంత్రి పదవి నుంచి తొలగించడం వెనుక బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా చేసే కుట్ర ఉందని ఆరోపించారు

## నేడు వనపర్తికి మంత్రి సీతక్క రాక.

--- మంత్రులచే పీఆర్ రోడ్లకు పైలాన్ ఆవిష్కరణ.

-- వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 4:** వనపర్తి జిల్లా కేంద్రానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క రానున్నారని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ఒక లిఖిత పూర్వక ప్రకటన విడుదల చేశారు. హమ్ ప్రా జెక్టులో భాగంగా రూ. 69 కోట్లతో నిర్మించనున్న పంచాయతీరాజ్ శాఖ రోడ్లకు సంబంధించిన పైలాన్ ను మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి , వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి లు ఆవిష్కరణ చేస్తారని ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి క్యాంపుకార్యాలయంకు మధ్యాహ్నం 2 గంటలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేరుకోవాలని తెలిపారు. అదే విధంగా వెయ్యి రోజుల ప్రజా పాలనలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు, అలాగే ప్రతిపక్ష నాయకులు హోదాలో ఉండి 1000 రోజులు అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల , మండల కేంద్రాల నుంచి భారీ ఎత్తున మధ్యాహ్నం 2 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు.అదే విధంగా కొల్లాపూర్ నుంచి వనపర్తి కి వచ్చే మంత్రి కి భారీ ర్యాలీతో స్వాగతం పలుకనున్నట్లు తెలిపారు.

## లోకపల్లి లక్ష్మమ్మను దర్శిం చుకున్న బిజెపి రాష్ట్ర నేత రతంగ్



**నారాయణపేట సెప్టెంబర్ 4:** శ్రావణ శుక్రవారం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి దంపతులు,పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధ న్ రెడ్డి లోకపల్లి లక్ష్మమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ప్రజలను చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రతంగ్ పాండురెడ్డి దంపతులను ఆలయ కమిటీ ఉపాధ్య క్షుడు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ పిల్లి నర్సింలు, లప్ప అశోక్,కన్నా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 2. రతంగ్ పాండురెడ్డి దంపతులను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

## కొనసాగుతున్న లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 4:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 65వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది. సత్యనారా యణ స్వామి చౌరస్తా లో బాట దారులకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించా రు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడు తూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భట్టా డ్ ,శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 3. అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

# పేరుకే సర్పంచ్ మహిళే.. పెత్తనం మాత్రం..భర్తదేనంటూ..!

కొన్ని గ్రామపంచాయతీల్లోనే సర్పంచ్ భర్తల హవా?

భార్యకు పదవి.. అధికారుల ముందు భర్తలే చలామణి అవుతున్నారంటూ విమర్శలు

కొన్ని పంచాయతీల్లోనే ఈ పరిస్థితి ఉందంటూ ఆరోపణలు

వాస్తవాలు తేల్చేందుకు అధికారుల సమగ్ర విచారణకు డిమాండ్




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 4 :** మహిళా సాధికారత పేరుతో పదవి మహిళలకు.. కానీ కొన్ని గ్రామపంచాయతీల్లో పాలనా పెత్తనం మాత్రం వారి భర్తలదేనా? వాంకిడి మండలం లోని కొన్ని గ్రామపంచాయతీల్లో మహిళా సర్పంచ్ల స్థానంలో వారి భర్తలు గ్రామ పాలనా వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారంటూ ఆరోపణలు, విమర్శలు వినిపిస్తున్నాయి. మండ లంలోని అన్ని గ్రామపంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి ఉందని కాదు. మహిళా సర్పంచ్లు స్వయంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పంచాయతీ లు కూడా ఉన్నాయి. అయితే కొన్ని గ్రామపంచా యతీల్లో మాత్రమే సర్పంచ్ల భర్తలు ముందుండి అధికారులను కలవడం, అభివృద్ధి పనులపై చర్చించడం, గ్రామ సమస్యలపై నిర్ణయాలు తీసుకునే విధంగా వ్యవహరిస్తున్నారంటూ స్థానికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. భార్య సర్పంచ్.. భర్తకు ఏ హోదా..? ప్రజలు ఓటు వేసి ఎన్నుకున్నది




మహిళా సర్పంచ్ ను. మరి పంచాయతీకి సంబంధించిన అధికారిక వ్యవహారాల్లో ఆమె స్థానంలో భర్త ముందుండి వ్యవహరిస్తే.. ఆయనకు ఉన్న అధికారిక హోదా ఏ మిటి? అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. కుటుంబ సభ్యుడిగా సర్పంచ్కు సహకరించడం వేరు.. సర్పంచ్ స్థానంలో అధికారులతో అధికారికంగా వ్యవహరించడం వేరు పలువురు అంటున్నారు. అధికారుల కార్యాలయాల్లోనూ జోక్యమంటూ ఆరోపణలు.... కొన్ని గ్రామాలకు చెందిన సర్పంచ్ భర్తలు అధి కారుల కార్యాలయాలకు వెళ్లి గ్రామపంచా యతీ వ్యవహారాలపై చర్చిస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనులు, పంచాయతీ సమస్యలు, నిధుల వినియోగం తదితర అంశాల్లో సర్పంచ్ల కంటే భర్తలే ముందుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల మండలంలోని ఓ అధికారి కార్యాలయంలో కూడా ఓ మహిళా సర్పంచ్ భర్త వ్యవహారంపై అధికారులు ప్రశ్నించినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఘటనకు సంబంధించి అధికారికంగా పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది. మహిళా సర్పంచ్ పేరు మాత్రమేనా.. మహిళలను స్థానిక పాలనలోకి తీసుకురావడం వెనుక ఉద్దేశం వారు స్వయంగా నిర్ణయాలు తీసు కుని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించడమే. అలాంటప్పుడు కొన్ని పంచాయతీల్లో మహిళా సర్పంచ్ పేరు మాత్రమే ఉండి, వెనుక నుంచి భర్తలే వ్యవహారాలు నడిపిస్తున్నారనే ఆరోపణలు నిజమైతే.. మహిళా సాధికారతకు అర్థమేంటి? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి సర్పంచ్ భర్త విషయం లోనూ ఇదే పరిస్థితి ఉందని చెప్పలేమని, ఆరోప ణలపై అధికారిక విచారణ ద్వారానే వాస్తవాలు తేలాలని స్థానికులు అంటున్నారు. అధికారులు విచారణ చేస్తారా.. కొన్ని గ్రామపంచాయతీల్లో వస్తున్న ఆరోపణలపై అధికారులు దృష్టి సారించి వాస్తవ పరిస్థితిని పరిశీలించాలని ప్రజలు కోరుతు న్నారు. సర్పంచ్ భర్తలు ఏ హోదాలో అధికారులను కలుస్తున్నారు. పంచాయతీ సమావేశా ల్లో వారి పాత్ర ఏమిటి? అభివృద్ధి పనులపై నిర్ణయాలు ఎవరు తీసు కుంటున్నారు? అధికారిక పత్రాలపై సంతకాలు ఎవరు చేస్తున్నారు? వంటి అంశాలను పరిశీలిస్తే వాస్తవాలు బయటపడతాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. గుసగుసలకు కాదు.. వాస్తవాలకు చోటివ్వాలి..ఆరోపణలు వస్తున్న కొన్ని గ్రామ పంచాయతీల్లో మాత్రమే అధికా రులు ప్రత్యేకంగా పరిశీలన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలు ఎవరిని ఎన్నుకున్నారో.. అధికారికంగా బాధ్యత వహించాల్సింది కూడా వారే. మహిళా సర్పంచ్లకు కుటుంబ సభ్యుల' సహకారం ఉండ టం తప్పు కాకపోయినా, వారి స్థానంలో అధి కారిక పాలనా వ్యవహారాలను మరొకరు నిర్వ హిస్తున్నారనే పరిస్థితి ఉంటే దానిపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిందే. కొన్ని గ్రామపంచాయతీల్లో వినిపిస్తున్న సర్పంచ్ భర్తల పెత్తనం ఆరోపణ ల్లో నిజమెం? కేవలం ప్రచారమేనా? అధికారుల విచారణతోనే తేలాలి. ఈ అంశంపై మండల అధికారులు స్పందించి వా స్తవాలను ప్రజల ముందు ఉంచాలని గ్రామస్థులు కోరుతున్నారు.

https://chatgpt.com/s/m_6a9a6b28872481918b4404800ea1e037

# మృత్యుదారిగా జాతీయ రహదారి..!

కుప్టి బ్రిడ్జి వద్ద తప్పిన పెను ప్రమాదం

లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు

చిక్కుకుపోయిన అంబులెన్స్





**ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ సెప్టెంబర్ 4 (లోకల్ గైడ్):** నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో రద్దీ గా ఉండే 44వ నంబర్ జాతీయ రహదారి శ్రీనగర్-కన్యాకుమారి హైవే రక్తసిక్తంగా మారుతోంది. అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నత్తనడక పనుల కారణంగా సామాన్య ప్రయాణికుల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారుతున్నా యి. నేరడిగొండ మండల పరిధిలోని కుప్టి వంతెనపై భారీ రంధ్రం (బుం) పడి పక్షం రోజులు గడుస్తున్నా కనీస మరమ్మ తులు చేపట్టకపోవడంతో అధికారులు పరోక్షంగా ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నారు. బుధవారం అర్ధరాత్రి ఇక్కడ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్న ఘటనలో పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. అసలు అర్ధరాత్రి వేళ ఏం జరిగింది..? ఆదిలాబాద్ వైపు నుంచి హైదరాబాద్ కు ప్రయాణికులతో బయలుదేరిన డైమండ్ ట్రావెల్స్ (నెం. టిఎస్ 01 యుసి 0901) బస్సు అర్ధరాత్రి సుమారు 11:45 గంటలకు కుప్టి బ్రిడ్జి ఎమీపంలోకి చేరుకుంది. వంతెన దెబ్బతినడంతో ఆ మార్గంలో ఒకవైపు రాకపోకలను నిలిపివేసి, వాహనాలను వన్- వే గా మళ్లించారు. అయితే ప్రైవేట్ బస్సు డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యంతో ఎదురుగా ఏ వా హనం రావడం లేదనే భావనతో ముందున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయాడు. సరిగ్గా అదే సమయంలో కుప్టి బ్రిడ్జి సమీపం లో ఎదురుగా వస్తున్న లారీని బస్సు నేరుగా బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి బస్సు ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది. క్యాబిన్లో డ్రైవర్తో పాటు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఎవరికీ ప్రాణాపాయం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చు కున్నారు. స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో ధ్వంసమైన బస్సును రోడ్డు పక్కకు తొలగిం చారు.



15 రోజులుగా మృత్యుకుహరం.. నిమ్మకు నీరెత్తిన అధికారులు..! కుప్టి వంతెనపై స్లాబ్ ఊడిపోయి రాడ్లు తేలి భారీ రంధ్రం ఏర్పడి 10 నుంచి 15 రోజులు గడిచింది. నిత్యం లక్షల రూపాయల టోల్ పన్నులు వసూలు చేస్తున్న నేషనల్ హైవేస్ ఆథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు మా త్రం తాత్కాలికంగా ఒక పాత రేకుల డ్రమ్ము నుపెట్టిచేతులు దులుపుకున్నారు. బ్రిడ్జిని శాశ్వతంగా బాగు చేయకుండా ఒకవైపు మార్గాన్ని బారికేడ్లతో మూసివేసి, ఎదురెదురుగా వచ్చే వాహనాలన్నింటిని ఒకే ట్రాక్లికి మళ్లించారు. దీనివల్ల రాత్రి వేళల్లో వాహ నాలు ఒకదానికొకటి ఎదురై ఘోర రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నేరడిగొండ నుంచి అదిలాబాద్ కు గంటలో చేరుకునే ప్రయాణం, ప్రస్తుతం ఈ గుంతలు, డ్రైవర్లన్న పుణ్యమా అని రెండు గంటలకు పైగా పడుతోంది. అలాగే ఇచ్చోడ నుంచి నేరడిగొండకు 15 నిమిషాల్లో వెళ్లాల్సిన ప్రయాణం గంట సమయం తీసుకుంటోంది అని వాహనదారులు మండిపడుతున్నారు. గంటల తరబడి ట్రాఫిక్ జామ్.. అంబులెన్స్ కు తప్పని తిప్పలు.. ఈ ప్రమాదం ధాటికి అర్ధరాత్రి నుంచి తెల్ల వారుజాము వరకు, అటుపై మధ్యాహ్నం వరకు జాతీయ రహదారిపై 2 నుంచి 3 కిలో మీటర్ల మేర భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. తమిళనాడు వైపు నుంచి అత్యవసర సేవల నిమిత్తం వస్తున్న ఓ అంబులెన్స్

# ఆరు గ్యారంటీలకు అడ్రస్ ఏది..

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

కారేపల్లి క్రాస్‌రోడ్డులో వంటావార్పుతో నిరసన..

ఎమ్మెల్సీ తాత మధు




కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 4, లోకల్ గైడ్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలకు నేడు అడ్రస్ లేకుండా పోయిందని, తెలంగాణ రాష్ట్రానికి ఎప్పటికైనా బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు చేసిన మోసానికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు సింగరేణి మండలం కారేపల్లి క్రాస్‌రోడ్డులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమరభేరి సమావేశంలో ఎమ్మెల్సీ తాత మధు, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. ప్రజలు అడగకముందే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మేధావుల ఆలోచనతో, ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిందని, తెలంగాణ అస్తిత్వం కోసం ఉద్యమించి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నాయకుడు కేసీఆర్ అని నాయకులు అన్నారు. రైతు బిడ్డగా రైతుల కష్టాలు, సమస్యలను అర్థం చేసుకున్న కేసీఆర్.. తన పాలనలో రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కంటే భూముల విక్రయాలపైనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ దృష్టి సారిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ప్రజల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వంటావార్పు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలిపారు.

పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బానోత్ మనీషా లక్ష్మీ మదన్‌లాల్, లాకావత్ గిరిబాబు, బానోత్ చంద్రావతి, పొట్ల శ్రీనివాస్‌రావు, కట్ల కృష్ణ, బాణాల శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీలు ముత్యాల సత్యనారాయణ, ఉనేం వీరేందర్, వాంకుడోత్ జగన్, అప్పారావు, దొంకేన రవీందర్, మాజీ సర్పంచ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు శంకర్, అజ్మీర రవి, అచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, తాత వెంకన్న, నాగరాజు, గౌసుద్దీన్, వికాస్, రాజేష్, మాజీ సర్పంచులు జర్పల హచ్చు, సక్రూ, మోహన్, జాల సాంబతో పాటు సింగరేణి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టెంపర్ణికా రెడ్డికి మంత్రి పదవి, వాకిటి శ్రీహరికి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలి.

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.డి.సలీం



**నారాయణపేట,సెప్టెంబర్ 4:** యువతకు ప్రాధాన్యత నిస్తూ నారాయణపేట యువ ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణికరెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని,అలాగే బీసీ వర్గాలకు సముచిత ప్రాతి నిధ్యం కల్పించేలా మంత్రి వాకిటి శ్రీహరికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించాలని జిల్లా కాంగ్రె స్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.డి.సలీం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సలీం మాట్లాడుతూ.కేవలం 30 ఏళ్ల వయసులోనే ఎమ్మెల్యే గా సంచలన విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న డా.పర్ణికా రెడ్డికి మంత్రి పదవి కల్పిస్తే యువత, మహిళలు,కొత్త తరం నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ మరింత ప్రోత్సాహం ఇచ్చినట్లవుతుందని అన్నా రు.అత్యంత వెనుకబడిన నారాయణపేట జిల్లా నుంచి ఇప్పటికే మంత్రి వాకిటి శ్రీహరి ప్రాతినిధ్యం వహిస్తున్నారని,బడుగు బలహీన వర్గాల నాయకు డిగా ఉన్న ఆయనకు రాష్ట్రంలో గణనీయమైన జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి సము చిత ప్రాధాన్యతనిస్తూ ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వా లని కోరారు. దీనివల్ల బీసీ వర్గాలకు మరింత రాజకీ య ప్రాతినిధ్యం లభించ దంతో పాటు సామాజిక న్యాయానికి బలం చేకూరు తుందనిపేర్కొన్నారు.రాష్ట్రంలో అత్యంత వెనుక బడిన నారాయణపేట జిల్లా అభివృద్ధి కోసం, యువతఆకాంక్షలు,మహిళలు,బీసీ వర్గాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకునిడా.చిట్టెం.పర్ణికారెడ్డికి మంత్రి పదవి,మంత్రి వాకిటి శ్రీహరికి ఉప ముఖ్య మంత్రి పదవి కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

ఫోటో రైట్ అప్: 1. ఎండి.సలీం

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక



## నేపాల్ విపత్తు బాధితులకు శ్రీరామానుజ సేవా ట్రస్టు అండ

**రూ.10.55 లక్షల విరాళం సేకరణ.. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 4:** ప్రకృతి విపత్తుతో తీవ్రంగా నష్టపోయిన నేపాల్ బాధితులను ఆదుకునేందుకు శ్రీరామానుజ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన సహాయ కార్యక్రమానికి దాతలు స్పందించారు. ఇప్పటివరకు రూ.10,55,116 విరాళాన్ని సేకరించినట్లు ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. సేకరించిన మొత్తాన్ని చెక్కు రూపంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా డీఆర్డీఓ మాజీ చైర్మన్, ప్రధానమంత్రికి రక్షణ సలహాదారు జి.సతీష్‌రెడ్డికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఈ మొత్తాన్ని నేపాల్ ప్రధానమంత్రి విపత్తు సహాయ నిధికి అందించనున్నట్లు తెలిపారు. విపత్తు సమయంలో మానవతా దృక్పథంతో స్పందించి బాధితులకు అండగా నిలిచిన దాతలకు శ్రీరామానుజ సేవా ట్రస్టు ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డా.ధనుంజయ, మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి మండలంలో 6 గ్యారంటీల అమలుకు బీఆర్ఎస్ పోరుబాట!

**కేసీఆర్--కేటీఆర్ పిలుపుతో కదిలిన శ్రేణులు.. బానోత్ హరిప్రియ పిలుపుతో**

**కొత్తలింగాల క్రాస్ రోడ్ వద్ద 'వంట వార్పు' – ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిరసన**





**కామేపల్లి, సెప్టెంబర్ 4, లోకల్ గైడ్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కామేపల్లి మండలంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్), తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు, ఇల్లందు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పిలుపుతో కొత్తలింగాల క్రాస్‌రోడ్‌లో 'పోరుబాట--వంట వార్పు' కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కామేపల్లి మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజులు దాటినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వంట వార్పుతో నిరసన

నిరసనలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వంట వార్పు నిర్వహించారు. మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్యతో కలిసి నాయకులు కార్యకర్తలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాస్, సామా మోహన్‌రెడ్డి, ఒడియాల కృష్ణారెడ్డి, తీర్థాల చిదంబర్‌రావు, పుచ్చకాయల బాబు, అజ్మీరా శంకర్, అజ్మీరా రాజు, నునావత్ సూర్య, రాయల వెంకన్న, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నమాల రాంబాబు, గండమాల రమేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గండమాల చందర్‌రావు (చందు) తదితరులు పాల్గొన్నారు. అలాగే కామేపల్లి మండలంలోని బీఆర్ఎస్ సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, అన్ని గ్రామాల శాఖ అధ్యక్షులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో హాజరై 'పోరుబాట--వంట వార్పు' కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**అభివృద్ధిని విస్మరించి భూ కబ్జాలపై దృష్టి: గంద్రత్ రమేష్**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 4 :** ఆదిలాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని మాజీ ఎంపీపీ గంద్రత్ రమేష్ ఆరోపించారు. మరోవైపు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి భూ కబ్జాలపై దృష్టి సారిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా మాజీ మంత్రి జోగు రామన్న ఆదేశాల మేరకు సత్నాల మండల, ఆదిలాబాద్ రూరల్ మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సాత్రాల ఎక్స్‌రోడ్ వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించి రోడ్డుపైనే భోజనాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గంద్రత్ రమేష్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసిందన్నారు. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, తులం బంగారం, మహిళలకు స్కూటీలు, దళిత బస్తీలకు భూములు, మహిళల పేరుపై మూడు ఎకరాల భూమి వంటి సంక్షేమ కార్యక్రమాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. తల్లి కడుపులో ఉన్న బిడ్డ నుంచి... వృద్ధుల వరకు వివిధ వర్గాలకు సంక్షేమ పథకాలు, పింఛన్లు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అలాంటి ప్రభుత్వానికి నాయకత్వం వహించిన కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన రాజకీయ స్థాయికి తగదని విమర్శించారు.తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని గంద్రత్ రమేష్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ విధానాలతో పాటు స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్‌పై వస్తున్న భూ కబ్జాల ఆరోపణలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి మరోసారి ఘన విజయం అందించేలా ముందుకు వస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంద్రత్ రమేష్, పెందుర్ దేవన్న, జగదీష్, మెట్టు ప్రహ్లాద్, చందాల రాజన్న, అలాల్ అజయ్, పరమేశ్వర్, కొమురు రాజు, పోతన్న, దివిటి రాజు.పాచ్చన్న తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి సందర్భంగా అలరించిన చిన్నారులు



**నారాయణపేట సెప్టెంబర్ 4:** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వ దినాన్ని గ్రామ గ్రామాన భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా చిన్నారులను శ్రీ కృష్ణుని వేషధారణ చేసి అలాగే గొల్ల భామల వేషాదారణలు అలంకరించి కోలాటాలు ఆడుతూ భజనలు చేస్తూ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మురిసిపోయారు. అనంతరం పాల ఉట్లు పగులగొట్టి కేరింతలు కొట్టారు. ఉల్లాసంగా గడిపారు.

ఫోటో రైట్ అప్: 4. ఆకట్టుకున్న చిన్నారి కృష్ణుడు

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మాజీ మంత్రి జోగు రామన్న గారి ఆధ్వర్యంలో బేలా,జైనథ్ జాతీయ రహదారిపై వంటావార్పు

**జాతీయ రహదారి పై మహిళలు నాయకులతో కలిసి భోజనం చేసి నిరసన వ్యక్తం చేసిన జోగు రామన్న....**

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 4 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ గారి ఆదేశానుసరం ...నీతి గారి పిలుపు లో భాగంగా చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జైనథ్ బేలా, జాతీయ మాకొడా ఎక్స్ రోడ్ రహదారిపై వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి జాతీయ రహదారిపై మాజీ మంత్రి జోగు రామన్న భోజనం చేసి నిరసనను వ్యక్తం చేశారు.మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. బేల సాంప్రదాయ సంస్కృతికభజన కార్యక్రమాలను రోడ్లపై ప్రదర్శించగా మాజీ మంత్రి జోగు రామన్న గారు వారితో కలిసి ఉత్సహంగా పాల్గొన్నారు..జైనథ్, బేల, భోరాజ్ మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు జైనథ్‌లోని జాతీయ రహదారిపై వంటా వార్పు కార్యక్రమాన్ని పాల్గొన్నారు.. లిఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జోగు రామన్న అందరితో కలిసి రోడ్డుపై వంటా వార్పులో ఆయన పాల్గొని భోజనం చేశారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి గత ఎతీం ప్రభుత్వం బాధ్యత యూతంగా ఎన్నో సంక్షేమ పతకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తే.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కనికరం లేకుండా ప్రతి ఇంటిని సంక్షోభానికి గురి చెయ్యడమే కాకుండా గత ప్రభుత్వం ప్రజలకు అండగా ఉన్న పథకాలను సైతం నీర్వేర్యం చేసే కుట్రలు పన్నడం సమంజసం కాదన్నారు.గత ప్రభుత్వం పై ఉన్న అక్కసును తెలంగాణ ప్రజలపై రుద్దడం సమంజసం కాదని మాజీ మంత్రి జోగు రామన్న ఆవేదన వ్యక్తం చేశారు.. గత ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో విద్యార్థులు మహిళలు ప్రత్యేక గుర్తింపునిస్తూ ఆదిలాబాద్ నియోజకవర్గంలో షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి, తోపాటు విద్యార్థిని విద్యార్థుల ఉన్నత విద్యా విధానాన్ని పెంపొందిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కడుపులో పుట్టిన బిడ్డనుండి వృద్ధుల వరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ గారిని కొనియాడారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.మహిళలకు నెలకు రూ.2,500, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ కింద తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు ఇలా 420 దొంగ హామీలు ఇచ్చి అధికారం రాగానే మితిమీరిన అహంకారంతో రేవంత్ రెడ్డికి ప్రజలఇచ్చిన హామీలు గుర్తు రావడంలేదని ఎద్దేవా చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరించినా, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. భూ కబ్జాలలో బీజేపీ ఎంపీలు ఏమ్మెల్యే బయట పడుతున్నారరు.. హిందుత్వం పేరు చెప్పి దేవుళ్లను మింగే నాయకులు కేవలం బిజెపి పార్టీలోనే ఉన్నారన్నారు..ఈ కార్యక్రమంలో యాసం నర్సింగ్ రావు,ప్రమోద్ రెడ్డి, సతీష్ పవర్, పిప్పిన్, మారిశెట్టి గోవర్ధన్, గంభీర్ టాకరే, గణేష్ యాదవ్, జక్కుల మధుకర్, కిషన్ వైద్య, తన్వీర్, దేవన్న, వెంకన్న, రవి కాంత్ రెడ్డి, పురుషోత్తం, కో రెడ్డి నర్సింగ్, నితిన్ రెడ్డి, అడప తిరుపతి, ఊసన్న,తదితరులు పాల్గొన్నారు.

# బేలా మండల్.. మకోడా...



## మద్దూరులో అభివృద్ధి పనులను పరిశీలించిన డి ఎం రేవంత్ రెడ్డి

**పనులు వేగవంతం చేయాలని అధికారుల కు ఆదేశం**

**లోకల్ గైడ్ సెప్టెంబర్ 4 :** నారాయణపేట జిల్లా కొడం గల్ నియోజక వర్గంలోని మద్దూరు మండల కేంద్రం లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించా రు.మద్దూరుకు చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ ప్రియాంక హెలిప్యా డ్ వద్ద పుష్పగుచ్ఛం అంద జేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సంద ర్భంగా కళాశాల భవన నిర్మాణ నమూనా చిత్రప టాన్ని పరిశీలించిన ముఖ్య మంత్రి, భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం, నిర్మా ణ విస్తీర్ణం, తరగతి గదు లు, ప్రయోగశాలలు తదిత ర వివరాలను అధికారు లను అడిగి తెలుసుకున్నా రు.మొత్తం 4 ఎకరాల స్థలంలోని 13,670 చద రపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తుల భవ నాన్ని నిర్మిస్తున్నట్లు ఈడబ్ల్యూఐడీసీ ఎం.డీ. గణపతిరెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం భవనం లోపల జరుగుతు న్న నిర్మాణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించా రు.కళాశాల భవనం పక్కన ప్రధాన రహదారి వైపు ఉన్న అదనపు భూమిని సర్వే చేయించాలని, అది పట్టా భూమి అయితే కొనుగోలు చేసి కళాశాలకు విశాలమైన ప్రాంగణం, ప్రహరీ నిర్మాణా నికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకకు ముఖ్యమంత్రి సూచించారు.వచ్చే మార్చి నెలలోపు కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్స రంలో విద్యార్థులకు అందు బాటులోకి తీసుకురావా లని ముఖ్యమంత్రి అధి కారులను ఆదేశించారు. మద్దూరు ప్రాంతంలో చేప డుతున్న అన్ని అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమా ణాలతో, నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని సూచించారు.





గురుకుల బాలికల పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనుల పరి శీలన అనంతరం ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి రోడ్డు మార్గంలో చింతల్ దిన్నే వైపు కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశా ల నిర్మాణ పనులను పరిశీ లించారు.నిర్మాణ పనుల ను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా వేగవం తంగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ ప్రతి పడవద్దని సూచించా రు. పనులు నిర్దేశిత ప్రమా ణాలకు అనుగుణంగా లేకపోతే బాధ్యులపై చర్య లు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అయితే గురుకుల పాఠశాల నిర్మా ణానికి స్థలం ఇచ్చిన దాత లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించా రు. ముఖ్యమంత్రి మద్దూ రుకు చేరుకున్న సందర్భం గా పట్టణంలో అభిమాను లు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగ తం పలికారు.ఈ కార్యక్ర మంలో ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్, తాండూర్ ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి, కడ ప్రత్యేక అధి కారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, మద్దూరు మున్సిపల్ చైర్ పర్సన్ సరస్వతీ, మద్దూరు మాజీ జెడ్పీటీసీ రఘుప తిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సిములు, వీరేశ్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతిని ధులు, సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 5.మద్దూరులో అభివృద్ధి పనులు పరిశీలించిన సి ఎం.రేవంత్ రెడ్డి,6.అభిమానులతో కరచాలనం చేస్తున్న సి ఎం

## ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్

**పెన్షన్లు పెంచాలి, మహిళలకు రూ.2,500 ఇవ్వాలి.**

**వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బి ఆర్ ఎస్ వంటవార్పు.**

**కాంగ్రెస్ తీరుపై ఫైరైనా బి ఆర్ ఎస్ నేతలు..**





**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 4:** గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిందని బీ ఆర్ ఎస్ నాయకులు అగ్రహాన్ని వ్యక్తం చేశారు. శుక్ర వారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి గాంధీచౌక్‌లో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు గట్టు యాదవ్,వాకిటి శ్రీదర్, పలస రమేష్ గౌడ్ , మాణిక్యం లు మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగుల పెన్షన్లు పెంచడంతో పాటు మహిళలకు నెలకు రూ.2,500, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, విద్యార్థినులకు స్కూటీలు తదితర హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని వారు ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినా వితంతువులు, హెచ్ఐవీ బాధితులకు ఆసరా పెన్షన్లు అందించిందని గుర్తుచేశారు. 2014 నవంబర్ 14న కొత్తూరు మండలంలో ఆసరా పెన్షన్లను ప్రారంభించినట్లు తెలిపారు. వృద్ధులు, ఇతర పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే పెన్షన్లను పెంచినట్లు వారు చెప్పారు . ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లను మరింత పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా అమలు చేయలేదని వారు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన సింగిరెడ్డి...

వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పుల్లా రెడ్డి కూతురు శ్వేతా రెడ్డి (44)ఇటీవల జరిగిన నేపాల్ వరదలో తప్పి పోయింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన సతీమణి వాసంతి లు కుటుంబ సభ్యుల ను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రకృతి విపత్తు కారణంగా నేపాల్ అతల కుతలమైందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బాదను వ్యక్తం చేశారు. వేల మంది మృత్యువాత పడ్డారని చెప్పారు.ఆ విపత్తు లో శ్వేతారెడ్డి వరదలో తప్పిపోవడం విషాదకరమన్నారు .

## రవీంద్రభారతిలో ఘనంగా 'మంజీరానందం'

**రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు కె.వి. రమణారావు ఆధ్వర్యంలో వైభవంగా సాంస్కృతిక వేడుక**

**శివపార్వతి నాట్య అకాడమీ ఆధ్వర్యంలో అలరించిన నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు**




**హైదరాబాద్ సెప్టెంబర్ 04 ( లోకల్ గైడ్ ప్రతినిధి):** కళలు, సంస్కృతిని పరిరక్షిస్తూ యువ కళాకారులను ప్రోత్సహించాలనేలక్ష్యంతోనిర్వహించినమంజీరానందం' సాంస్కృతిక కార్యక్రమం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో శివపార్వతి నాట్య అకాడమీఆధ్వర్యంలో గురువారం సాయంత్రం రవీంద్రభారతి మెయిన్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు కె.వి. రమణారావుఆధ్వర్యంలోజరిగినఈకార్యక్రమానికి అకాడమీ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ చెట్టి నాగశేఖర్ నేతృత్వం వహించారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు,కళాకారులు,నృత్యగురువులు,కొరియోగ్రాఫర్లు, సాంస్కృతిక రంగానికి చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.సంప్రదాయ కళలకు ప్రోత్సాహం 'మంజీరానందం'లో భాగంగా చిన్నారులు, యువ కళాకారులు ప్రదర్శించిన వివిధ నృత్య రూపాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ, జానపద, ఆధునిక నృత్యాలను సమన్వయం చేస్తూ కళాకారులు అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. హావభావాలు, లయబద్ధమైన నృత్య విన్యాసాలు, సంగీతం, రంగురంగుల వస్త్రధారణ ప్రేక్షకులను అలరించాయి.ప్రతి నృత్య ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కళాకారుల ప్రతిభను అభినందిస్తూ చప్పట్లతో ప్రోత్సహించారు. నృత్యం, సంగీతం, నాటక కళల సమ్మేళనంతో కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ప్రముఖుల హాజరుకార్యక్రమానికి తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఎనుగు నరసింహారెడ్డి, డాక్టర్ ఆర్. ప్రసన్న రాణి, మాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ దేదీప్యా రావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.టీవీ, సినీ రంగానికి చెందిన ప్రముఖ కొరియోగ్రాఫర్లు హరినాథ్ రెడ్డి, సత్య మాస్టర్, డా. శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొని కళాకారులను అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కళలు, సంస్కృతి సమాజానికి జీవనాడి వంటివని అన్నారు. ఆధునిక కాలంలోనూ మన సంప్రదాయ కళలను కాపాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో కళల పట్ల ఆసక్తిని పెంచడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ల సహకారంమంజీరానందం' కార్యక్రమానికి డ్యాన్స్ మాస్టర్లు గణేష్ మాస్టర్, డా. ఎన్. రవి కుమార్, జ్యోత్స్న వాసంశెట్టి (డి ఫర్ డ్యాన్స్ ఫౌండర్), ఈశ్వర్ సమల్, ఆకుల వినోద్ కుమార్, ఎ.కె. శ్రీదేవి తదితరులు సహకరించారు. థియేటర్ ఆర్టిస్ట్ వెంకటేష్తో పాటు పలువురు కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు.కళాకారులకు వేదిక కల్పించడమే లక్ష్యంఈ సందర్భంగా శివపార్వతి నాట్య అకాడమీ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ చెట్టి నాగశేఖర్ మాట్లాడుతూ యువ కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి తగిన వేదిక కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సంప్రదాయ నృత్య కళలను పరిరక్షిస్తూ, వాటిని భావితరాలకు అందించేందుకు అకాడమీ తరపున నిరంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణలో భాష, సాహిత్యం, కళలు, సంస్కృతికి మరింత ప్రోత్సాహం లభించేలా కార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు.కళాకారుల అద్భుత నృత్య ప్రదర్శనలు, ప్రముఖ కొరియోగ్రాఫర్ల హాజరు, సాంస్కృతిక కార్యక్రమాలతోరవీంద్రభారతిప్రాంగణంకళాభిమానులతో సందడిగా మారింది. 'మంజీరానందం' కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులను పలువురు అభినందించారు.



RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# హిందువుల ఐక్యతకు కృషి చేద్దాం

**ఆర్యసమాజ్ సార్వదేశి ప్రతినిధి విఠల్ రావు**

**ఘనంగా వి ఎచ్ పి ఆవిర్భావ దినోత్సవం**



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 4 : నారాయణపేట సెప్టెంబర్ 4:**విశ్వహిందూ పరిషత్ 63 వ ఆవిర్భావ దినోత్సవం నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనం గా నిర్వహించారు. చౌక్ బజార్లో శ్రీకృష్ణుని పటానికి పూజలు నిర్వహించి కేసరి పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్య సమాజ్ సార్వదేశి ఆర్య ప్రతినిది విఠల్ రావు జెండా ఆవిష్క రణ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజు ల్లో హిందూ సమాజం ఐక్యమత్యం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. హిందువాంస్థలూ హిందువుల ఐక్యత కోసం కృషి చేయాలని కోరారు. గోవును జాతీయ జంతు వుగా ప్రకటించాలని ఆయ న డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, విశ్వహిం దూ పరిషత్ నగర అధ్య క్షుడు మురళి బట్టడ్, నగర కార్యదర్శి ప్రవీణ్ కడదాస్, ఉత్సవ సమితి అధ్యక్షుడు భీమ్ ఛందర్ గౌడ్, రవి కుమార్ గౌడ్ ,ఉమాదేవి శ్రవణ్ ,సందీప్ ,కౌన్సిలర్ల ప్రభాకర్ ,రాము సతీష్ కృష్ణ నీరటి వెంకటేష్ ఆకాష్ అనిల్ బాలు చక్రి బస్తీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:7.వి ఎచ్ పి ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న నాయకులు

# మాగనూర్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక లు.



నారాయణపేట సెప్టెంబర్ 4. శ్రీకృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని మాగ నూరు మండల కేంద్రంలోని మార్గదర్శి విద్యాలయంలో శుక్రవారం శ్రీకృష్ణ ఉత్సవ విగ్రహానికి వేదమంత్రాల మధ్య పంచామృతాభిషేకం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు కోలాటలతో గ్రామంలోని పురవీధుల గుండా పుష్ప విగ్రహాలను ఊరేగించా. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణ ,గోపిక వేషధారణలో నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ప్రదర్శనను అందరిని అలరించాయి. అనంతరం పాఠశాల ఆవరణలో పాల ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల కర స్పాండెంట్ డి నరసిం హులు, మేనేజ్మెంట్ అధ్య క్షులు జి ప్రహ్లాద రెడ్డి, ఉపా ధ్యాయులు వనిత, వెంకట గౌడ్, మహేష్ ,ఆకాష్ గౌడ్, నర్మద, రేణుక, నాగేశ్వరి, మహేశ్వరి, శ్రీకాంత్, నరస మ్మ, విద్యార్థులు విద్యార్థి నులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:8.విశేష వేషాదారణలో విద్యార్థులు

# లోకపల్లిలో శుక్రవారం విశేష పూజలు



నారాయణపేట సెప్టెంబర్ 4: నారాయణపేట మండ లం శ్రీ లోకాయ పల్లి సంస్థా నంలో వెలసిన లక్ష్మమ్మ మాత, శ్రీకృష్ణ జన్మాష్టమి శ్రావణ శు క్రవారం రావడం తో సంస్థానంలో వెలిసిన శ్రీకృష్ణ దేవాలయం, కోట ఆంజనేయస్వామి దేవాల యం, శ్రీ కాళి మాత దేవాల యంలో భక్తులు భక్తిశ్రద్ధల తో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారికి ఒడిలను నింపి మొక్కుబడులు తీర్చుకోవ డం జరిగింది. శ్రీ కాళి మాత దేవాలయ అభివృద్ధికి ఆలయ కమిటీ అధ్యక్షులు శశికాంత్ యాదవ్ నూత నంగా బండలు వేసి, స్టీల్ రైలింగ్ పనులు పూర్తి చేయించారు. అదేవిధంగా ఈరోజు సంస్థానంలో వెలిసి న శ్రీకృష్ణ దేవాలయంలో భక్తులు రద్దీగా ఉండి స్వామివారిని దర్శించుకో వడం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు శశికాంత్ యాదవ్, ఉపాధ్యక్షులు కన్న జగదీష్ , లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్,లడ్డి రాధాకృష్ణ, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి , కోశాధికారి లప్ప అశోక్, పిల్లి నరసింహులు, పెద్ద రాంరెడ్డి, గొల్ల బుగ్గన, సంతోష్ నామాజీ, బోయ మహేష్ కుమార్, మరియు శ్రీ లోకపల్లి లక్ష్మి మాత మహిళా సమితి సభ్యులు పాల్గొన్నారు. మరి వచ్చే శుక్రవారం సెప్టెంబర్ 11 తేది నాడు జాతర మహో త్సవం నిర్వహిస్తున్నట్లు, అదే రోజు అన్న ప్రసాద కార్యక్రమం, నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఫోటో రైట్ అప్:9.అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటున్న మహిళలు

## ఎస్ఎస్సీ క్లాస్‌మేట్ సంపత్ రెడ్డి వివాహ వేడుకకు తరలివచ్చిన స్నేహితులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకున్న పాత క్లాస్‌మేట్స్.. మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్న మిత్రులు హైదరాబాద్: ఎస్ఎస్సీ క్లాస్‌మేట్ సంపత్ రెడ్డి వివాహ వేడుక సందర్భంగా తోటి క్లాస్‌మేట్స్ అందరూ ఒక్కచోట చేరి నూతన వధూవరులను ఆశీర్వదించారు. హైదరాబాద్‌లోని తుమ్ముకుంటలో సంపత్ రెడ్డి వివాహ వేడుకను ఘనంగా నిర్వహించారు. తన వివాహానికి తోటి ఎస్ఎస్సీ క్లాస్‌మేట్స్‌ను స్వయంగా ఆహ్వానించిన సంపత్ రెడ్డి తన స్నేహభావాన్ని చాటుకున్నారు. ఆయన ఆహ్వానం మేరకు క్లాస్‌మేట్స్ అందరూ వివాహ వేడుకకు హాజరై సంపత్ రెడ్డి, నూతన వధువుకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత పాత క్లాస్‌మేట్స్ అందరూ ఒకే వేదికపై కలుసుకోవడంతో వివాహ వేడుక ఆత్మీయంగా మారింది. పాఠశాల రోజుల్లోని మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి స్నేహాలు, పాఠశాల రోజుల్లో జరిగిన సరదా సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా క్లాస్‌మేట్స్ మాట్లాడుతూ సంపత్ రెడ్డి వివాహానికి అందరినీ స్వయంగా ఆహ్వానించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. స్నేహానికి, ఆత్మీయతకు ఇలాంటి కలయికలు మరింత బలాన్ని చేకూరుస్తాయని పేర్కొన్నారు. నూతన వధూవరులకు పూలమాలలు, శుభాకాంక్షలతో అభినందనలు తెలిపిన క్లాస్‌మేట్స్.. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ప్రేమానురాగాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఏళ్ల తర్వాత జరిగిన ఈ ఆత్మీయ కలయిక పాత స్నేహబంధాలను మరోసారి గుర్తు చేస్తూ అందరిలో ఆనందాన్ని నింపింది. సంపత్ రెడ్డి వివాహ వేడుక తమ ఎస్ఎస్సీ క్లాస్‌మేట్స్ మధ్య స్నేహబంధాన్ని మరింత బలపరిచిన మధురమైన సందర్భంగా నిలిచిపోయిందని మిత్రులు పేర్కొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి.

**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.**





రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శు క్రవారం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చేవెళ్ల ఎంపీ శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు ఎన్. మల్లారెడ్డి, బొక్క బాల్ రెడ్డి, ఎం. కొమురయ్య లు పాల్గొన్నారు. ప్రత్యేక పూజల్లో జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరారు. సకల సంపదాలు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటూన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి, కొమరయ్య,, ఏబొక్క బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న అమరేందర్ రెడ్డి, విజయ్, జిత్తు సింగ్, జయానాథ్ రెడ్డి, రాజు పైలాన్, శశికాంత్ శర్మ విజయ రాథోడ్ లకన్ బాలకృష్ణ కిట్టు సాయికుమార్ వెంకటరెడ్డి మసూదన్ రెడ్డి శంకర్ రెడ్డి స్థానిక నాయకులు యువకులు ఇస్కాన్ టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సూరసముద్రం చెరువు పరిరక్షణకు మున్సిపల్ చర్యలు

**చెత్త, ప్లాస్టిక్ కవర్లు వేస్తే రూ.50 వేల వరకు జరిమానా**

**మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి**

**చెరువు సుందరీకరణపై కౌన్సిల్‌లో చర్చిస్తాం: చైర్మన్ పత్య నాయక్**







**ఆమనగల్లు, సెప్టెంబర్ 4:రంగారెడ్డి జిల్లా :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సూరసముద్రం చెరువు సమీపంలో చెత్తాచెదారం, పూజా సామగ్రి వేస్తున్నారంటూ సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్. పత్య నాయక్, కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి శుక్రవారం పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి చెరువు గట్టు వద్ద శుభ్రత కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభించారు. చెరువులో నీటి మట్టం తగ్గడంతో గతంలో పడేసిన వ్యర్థాలు బయటపడినట్లు అధికారులు గుర్తించారు. చెరువు పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టామని, రాబోయే కొన్ని రోజుల పాటు పారిశుద్ధ్య పనులు కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ చెరువులను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చెరువుల్లో చెత్త, పూజా సామగ్రి, ఇతర వ్యర్థాలను వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. నిబంధనలను ఉల్లంఘించి చెత్త వేస్తే రూ.50 వేల వరకు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా సూరసముద్రం చెరువును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు సుందరీకరణ చర్యలు చేపట్టే బాధ్యతను మున్సిపల్ కౌన్సిల్ తీసుకుంటుందని తెలిపారు. చెరువు అభివృద్ధి, సుందరీకరణకు సంబంధించిన అంశాలను రాబోయే కౌన్సిల్ సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్, వెంకటయ్య, మహేష్, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య నగర్ లో సింధూర గణపతి దేవాలయం మండపం అభివృద్ధికి శ్రీకారం.

**దేవాలయాల అభివృద్ధి తో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, విలువల పరిరక్షణకు కృషి.**

**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.**



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 4. :** జడ్చర్ల మున్సిపాలిటీలోని అయోధ్య నగర్ లో సింధూర గణపతి దేవాలయం మండపం అభివృద్ధి పనుల నిర్మాణానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి భూమి పూజ నిర్వహించి పనులను శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అయోధ్య నగర్ లోని సింధూర గణపతి దేవాలయం భక్తులకు ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పుణ్యక్షేత్రమని అన్నారు. దేవాలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మండపం నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల విశ్వాసాలు, ఆధ్యాత్మిక సాంప్రదాయాలను గౌరవిస్తూ దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత వారికి సూచించారు.

# కోర్టు ఆదేశాలు ఉన్నా అక్రమ నిర్మాణాలు

**–కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు బాధితుడి ఫిర్యాదు**




**పెద్దపల్లి , సెప్టెంబర్ 4: (లోకల్ గైడ్ ) :** పెద్దపల్లి పట్టణంలోని సుభాష్‌నగర్‌లో తన భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ పట్టణానికి చెందిన ఆడప సంతోష్‌కుమార్ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. కోర్టుల్లో కేసులు కొనసాగుతున్నప్పటికీ నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అడప సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. పట్టణంలోని గాంధీ బొమ్మ వెనుక ఉన్న 425 గజాల భూమిని బ్యాంకు వేలంలో కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే పడాల నరేష్‌గౌడ్, ఏడ్ల శంకరయ్యలు కలిసి తన భూమితో పాటు అదనంగా 115 గజాల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ భూవివాదంపై పెద్దపల్లి కోర్టులో కేసు కొనసాగుతున్న సమయంలోనే అక్రమ నిర్మాణాలకు సంబంధించి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారని తెలిపారు. అయినప్పటికీ నిర్మాణ పనులను తిరిగి కొనసాగిస్తున్నారని, కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సంతోష్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై హైకోర్టులోనూ కేసు కొనసాగతున్నా.. కమిషనర్ ఆర్డర్ వున్నా.. గవర్నమెంట్ సెలువు చూసుకుని శుక్రవారం కబ్జా చేసిన స్థలంలో షెడ్ నిర్మాణం చేశారని వాపోయారు. భూవివాదానికి సంబంధించిన కోర్టు ఉత్తర్వులు, ఇంజక్షన్ ఆర్డర్, మున్సిపల్ అధికారులకు ఇచ్చిన నోటీసులు తదితర పత్రాలను తన ఫిర్యాదుతో పాటు కలెక్టర్, మున్సిపాలిటీ అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. కోర్టు కేసు పరిష్కారమయ్యే వరకు వివాదాస్పద స్థలంలో నిర్మాణ పనులను నిలిపివేసి, అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని కబ్జా ప్రయత్నాలను అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఇదే విషయంపై స్థానిక పోలీసు, మున్సిపల్ అధికారులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోవడం లేదని సంతోష్‌కుమార్ వాపోయారు. కోర్టు పరిధిలో ఉన్న భూవివాదంలో నిర్మాణ పనులు కొనసాగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో కళావతి, లక్ష్మి రాజం, ఎస్. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఎంప్లాయిస్ కాలని పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 4.:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని 24 వ వార్డులో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఎంప్లాయిస్ కాలనీ పార్క్ అభివృద్ధి పనులకు శుక్రవారం రోజు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం, పిల్లలకు ఆట స్థలం, వాకింగ్కు అనువైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో పార్కును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పార్క్ అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్చర్ల పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు మౌలిక వసతులతో పాటు పార్కులు, రహదారులు, డ్రైనేజీ వంటి సదుపాలను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

# కనకాద్రి ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

**ఎంపీ అరుణ**



నారాయణపేట సెప్టెంబర్ 4:నారాయణపేట జిల్లా, మండలం నెమల్లపల్లి గ్రామంలో కనకాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు. శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన కామన్ వర్క్ షెడ్ ఎంపీ డీకే అరుణ ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిటిడి కల్యాణ మండపం,ఆలయానికి బిటి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి ,రాష్ట్ర నాయకులు పగడాకుల శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామయ్య గౌడ్ ,మైనార్టీ మోచ్చ నాయకుడు మహబూబ్ అలీ,మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల జీ ఆర్ రెడ్డి ,జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్, కౌన్సిలర్ సత్య రఘుపాల్ తదితరులు.

ఫోటో రైట్ అప్:10.కామన్ షెడ్ ను ప్రారంబించిన ఎంపీ అరుణ

## మత్స్య పారిశ్రామిక సంఘం అభివృద్ధికి కృషి చేయాలి: మంత్రి సీతక్క

**చైర్మన్ మోపిదేవి వెంకటేశ్వర్‌రావు, పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం**



**ములుగు జిల్లా లోకల్ గైడ్ :** ములుగు: గత మూడు నెలల క్రితం చల్వాయి ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సంఘం లిమిటెడ్ చైర్మన్‌గా ఎంపికైన మోపిదేవి వెంకటేశ్వర్‌రావు ని, సంఘం పాలకవర్గ సభ్యులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఘనంగా సన్మానించారు. గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులతో సమావేశమై సంఘం కార్యకలాపాలు, సభ్యుల సంక్షేమం, మత్స్యకారుల అభివృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. మత్స్యకార కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి సంఘాలు కీలకంగా పనిచేయాలని, సభ్యుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి, మత్స్యకారులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పాలకవర్గ సభ్యులను కోరారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మోపిదేవి వెంకటేశ్వర్‌రావుకు మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు చింత క్రాంతి, యువజన నాయకులు గొంది కిరణ్, కాడబోయిన రవి, వాసం శ్రావణ్, ఉపాధ్యక్షులు ఈర్ల నరసింహస్వామి, కార్యదర్శి నిమ్మల భాస్కర్, డైరెక్టర్లు దారం రాజు, కుక్కల సమ్మయ్య, పుప్పాల కిరణ్‌కుమార్, బోయిని అయిలయ్య, రేగుల నాగరాజు, మోపిదేవి సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాల కోసం 60 రోజుల ఉచిత ప్రత్యేక శిక్షణ

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 4 :** ఆదిలాబాద్ జిల్లాలో కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం బీసీ, ఎస్సీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో 60 రోజుల ప్రత్యేక ఉచిత శిక్షణ బ్యాచ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 200 మంది అభ్యర్థులకు, 100 మంది కానిస్టేబుల్, 100 మంది ఎస్ఐ అభ్యర్థులకు శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 05 నుంచి 11వ తేదీ వరకు బీసీ స్టడీ సర్కిల్, ఆదిలాబాద్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలన్నారు.

ఎంపిక విధానం

- బీసీలు -- 25 శాతం - ఎస్సీలు -- 25 శాతం - ఎస్టీలు -- 25 శాతం - ఈబీసీ/ఈడబ్ల్యూఎస్/అనాథలు -- 25 శాతంఅభ్యర్థులు రూ.3 లక్షల ఆదాయ పరిమితికి సంబంధించిన ఇన్‌కమ్ సర్టిఫికెట్‌తో పాటు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లు, పోలీస్ ఉద్యోగానికి దరఖాస్తు చేసిన పత్రం సమర్పించాలి. అభ్యర్థులు పోలీస్ రిక్రూట్‌మెంట్ నిబంధనలకు అనుగుణంగా ఉండాలన్నారు. - దరఖాస్తుల ప్రారంభం: 05-09-2026 - దరఖాస్తుల చివరి తేదీ: 11-09-2026 - మెరిట్ జాబితా: 16-09-2026 - సర్టిఫికెట్ వెరిఫికేషన్: 17-09-2026 నుంచి 18-09-2026 వరకు - శిక్షణ ప్రారంభం: 19-09-2026 శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత పుస్తకాలు అందించడంతో పాటు, ప్రతిరోజూ నిపుణులైన అధ్యాపకులతో నాలుగు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. వారానికి ఒకసారి పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించి అభ్యర్థుల ప్రతిభను అంచనా వేయనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ తరగతులు బీసీ స్టడీ సర్కిల్, ఆదిలాబాద్‌లో కొనసాగుతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు బీసీ స్టడీ సర్కిల్, ఎస్సీ స్టడీ సర్కిల్, ఆదిలాబాద్

ఫోన్: 08732-221280, 9949684959, 9494149416 సంప్రదించాలని అన్నారు.

## విద్యార్థుల చదువులకు నరసింహారావు--ప్రసన్న లక్ష్మి దంపతుల చేయూత




**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని గాదంశెట్టి ప్రసన్న లక్ష్మి అన్నారు. వస్త్ర వ్యాపారి గాదంశెట్టి నరసింహారావు--ప్రసన్న లక్ష్మి దంపతుల కుమారుడు నరసింహ దేవ జన్మదినాన్ని పురస్కరించుకొని చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం, శబరి బాలికా నిలయ విద్యార్థులకు 50 కిలోల బియ్యం, భోజనం, బిస్కెట్లు, పెన్నులు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రసన్న లక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సంస్థ ద్వారా ఆదివాసీ చిన్నారులకు విద్యను అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి నిలయానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావడం లేదని, కేవలం దాతల సహకారంతోనే నిర్వహిస్తున్నామని తెలిపారు. దాతల నుంచి నేరుగా నగదు సేకరించకుండా వస్తు రూపంలోనే సహాయం స్వీకరిస్తున్నామని వివరించారు. గాదంశెట్టి నరసింహారావు--ప్రసన్న లక్ష్మి దంపతులు వివిధ సందర్భాల్లో విద్యార్థుల చదువులకు సహకరిస్తుండటం అభినందనీయమని అన్నారు. పేద ఆదివాసీ విద్యార్థులపై వారు చూపుతున్న ప్రేమాభిమానాలు అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు మంచిగా విద్యనభ్యసించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం నిలయ కమిటీ ఉపాధ్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, గాదంశెట్టి సుధారాణి, నంబూరి అశ్వని, లక్ష్మి నర్సింహ, దివిత, లేక్ష్మశ్రీ, నిలయ ప్రముఖులు వరలక్ష్మి, సంతోష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# శంషాబాద్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు.

**పలు పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.**





**శంషాబాద్, ( లోకల్ గైడ్ ):** శంషాబాద్ జోన్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు పలు పాఠశాలల్లో శ్రీ కృష్ణుడు, సత్యభామ వేశాలు వేయించి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కుండలో వెన్న తయారు చేయడం ఆ కుండలో ఉన్న వెన్నను చిన్నారి కృష్ణుడు దొంగిలించి తినడం. అది చూసి అతని తల్లి పట్టుకొని మందలించడం లాంటి ప్రదర్శణలు ఆకట్టుకున్నాయి. చాలమంది చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు - సత్యభామ వేశాల్లో పాఠశాలలకు వెల్లిరావడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేవాలయంలో ఉత్సవాలు : శ్రీకృష్ణజన్మాష్టమి పండుగ సందర్భంగా శంషాబాద్ జోన్ పరిధిలోని బ్రహ్మణవాడలో గల శ్రీకృష్ణమందిర్ దేవేలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. తెల్లవారు జామునుంచే ప్రత్యేకపూజలు జరిగాయి. శ్రీకృష్ణుడి జన్మాష్టమి సందర్భంగా డోలాహరణ పూజ జరుగుంతుందని దేవాలయ పూజారీ తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ఆయా మహిలందరూ తమ తమ ఇండ్ల ముందు భగవంతుడు శ్రీకృష్ణుడు మా ఇంటిలోకి రావాలని పూజలు నిర్వహించి దేవుడు తన చిన్నారిపాదలతో తమ ఇంట్లోకి నడుచుకుంటూ వస్తాడనే నమ్మకంతో సున్నం ముగ్గులు వేసి ఆ ముగ్గ మధ్యలో చిన్ని కృష్ణుడి పాదాలు వేశారు. ఈ ముగ్గులు పలు ఇండ్ల ముందు కనిపించడంతో పండుగ వాతావరణం కనిపించింది.

# ఇందిరమ్మ చీరలు మహిళలకు ఆప్యాయ కానుక...

**పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్.**



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశానుసారం 29వ వార్డు కౌన్సిలర్ పున్నం చందర్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ వార్డులో మహిళలకు చీరల పంపిణీ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతు కేవలం చీరల పంపిణీ కాదని,మహిళల పట్ల గౌరవం,ఆత్మీయతను చాటే ప్రజా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.మహిళల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి కుటుంబంలో ఆనందం,ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు.ఇందిరమ్మ చీర మహిళల గౌరవానికి గుర్తింపు అని,ప్రజా ప్రభుత్వ ఆప్యాయతకు ప్రతిరూపం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవసాని ఆనంద్,కుంబాల రాజేష్,ఎండి వాజిద్,శ్రీనివాస్,సాయి కిరణ్,కుమార్,రాజేశం,గట్టయ్య,మురళి,నరేష్,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరా లో పంప్ హౌస్ లో సాంకేతిక అంతరాయం

**ములుగు జిల్లా సర్పం చు ల పోరం కన్వీనర్ కుమార్ గౌడ్**



**ములుగు జిల్లా( లోకల్ గైడ్) :** ములుగు జిల్లా మరియు ములుగు మండల పరిధిలోని ప్రతి గ్రామ సర్పంచ్ లా కు తెలియజేయునది ఏమనగా, ఈరోజు నుండి మూడు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. పంప్‌హౌస్‌లో సాంకేతిక సమస్యలు మరియు మోటార్లు పాడవడం వల్ల ఈ అంతరాయం ఏర్పడుతున్నది. కావున ప్రతి గ్రామంలో ప్రజలకు తాగునీరు మరియు ఇతర అవసరాల నిమిత్తం గ్రామంలోని వాటర్ ట్యాంకులు, నీటి ట్యాంకర్లు మరియు ట్రాక్టర్లద్వారా నీటిని అందుబాటులో ఉంచి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుచున్నాము. ఈ మూడు రోజుల పాటు ప్రజల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని సహకరించి సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

# ములుగు జిల్లా సర్పంచుల ఫోరం కన్వీనర్

**విద్యా పరిపాలనలో కలెక్టర్ కు విశిష్ట ప్రతిభా పురస్కారం....**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** విద్యా పరిపాలనలో విశిష్ట ప్రతిభా పురస్కారం2026 కు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేస్తు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా ఉత్తర్వులు జారీ చేశారు.2026,27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్య సాధనలో మంచిర్యాల జిల్లా విశిష్ట ప్రతిభ కనబరిచింది.2025,26లో 43వేల 72మంది విద్యార్థులు ఉండగా,2026,27లో ఈ సంఖ్య 45వేల 626కు పెరిగి 2వేల 554మంది అదనంగా చేరారు.2024,25తో పోలిస్తే రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు10.34శాతం పెరిగింది.జిల్లాలోని 282 ప్రభుత్వ పాఠశాలలలో 10శాతానికి పైగా అదనపు నమోదు సాధించగా,మందమర్రి,నస్పూర్,జైపూర్,హాజీపూర్,భీమారం మండలాలలో 10శాతానికి పైగా నమోదు పెరిగింది.అలాగే 2026,27లో 4వేల 346మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది.జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా అదనపు కలెక్టర్,జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య,విద్యాశాఖ అధికారులు,మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఎంఐ ఎస్,సిసిఓలు,సి ఆర్ పి ల సమన్వయంతో చేపట్టిన కార్యాచరణ,నిరంతర పర్యవేక్షణ,సమష్టి కృషి ఈ విజయానికి దోహదపడింది.సెప్టెంబర్ 5న కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకోనున్నారు.ఈ పురస్కారం మంచిర్యాల జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖతో పాటు మంచిర్యాల జిల్లాకు రాష్ట్రస్థాయిలో లభించిన విశిష్ట గుర్తింపుగా పలువురు అభివర్ణించారు.

## విరాట్ మోటార్స్ నూతన ఓలా షోరూం ఘనంగా ప్రారంభం...

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 04**





**(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ, ప్రస్తుత ఎలక్ట్రానిక్ యుగంలో మార్కెట్లో దూసుకుపోతున్న టూవీలర్ ఆటోమొబైల్ రంగంలో ఓలా వాహనాలు దేశంలోనే అత్యధిక సేల్స్ లో ఉన్నాయని తెలిపారు. విరాట్ మోటార్స్ వారి ఓలా ఆధికృత డీలర్ గా వరంగల్. హనుమకొండ. కాజీపేట పట్టణ వాసులకు సేవలను అందించుటకు మొదటిసారిగా అతిపెద్ద షో రూమ్ తో హంటర్ రోడ్ జూ పార్క్ దగ్గర హనుమకొండలో అత్యధిక అప్డేట్ టెక్నాలజీతో శుక్రవారం రోజున ఓలా షోరూంను ఘనంగా ప్రారంభిం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షులు బి రవీందర్ రెడ్డి , వరంగల్ ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్ బి మురళీమోహన్ కృష్ణ ,ఓలా కంపెనీ రీజనల్ మేనేజర్ అంకుష్ గోయల్ పాల్గొన్నారని తెలిపారు.ఈ సందర్భంగా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ నడికట్టు శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ నడికట్టు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ట్రై సిటీలో అతిపెద్ద షోరూం ద్వారా సేల్స్ అండ్ సర్వీస్ తో పాటు టెక్నాలజీకి అనుగుణంగా నిష్ణాయితులైన ట్రైనీ ఎగ్జిక్యూటివ్ లతో వినియోగదారులకు సర్వీస్ అందించగలమని తెలియజేశారు..

# మహిళలు, వృద్ధులు, వికలాంగులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎన్నికల హామీలను తుంగలో తొక్కారు..**

**పథకాలను నిర్వీర్యం చేశారు**

**హామీలు అమలు చేయకపోతే కడ్తాల్ గడ్డ నుంచే ప్రజా ఉద్యమం: మాజీ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయిచంద్**





**లోకల్ గైడ్ ఆమనగల్లు/కడ్తాల్, సెప్టెంబర్ 4:** మహిళలు, వృద్ధులు, వికలాంగుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగలో తొక్కిందని మాజీ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయిచంద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “వంటా వార్పు” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లాకడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజిని సాయిచంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, వికలాంగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మహిళా డిక్లరేషన్ ఏమైంది ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయలేదని రజిని సాయిచంద్ విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్‌లపై విమర్శలు గత ప్రభుత్వ హయాంలో పేద కుటుంబాలకు అండగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు, తులం బంగారం హామీ, అలాగే గర్భిణులు, శిశువులకు ఉపయోగకరంగా ఉన్న కేసీఆర్ కిట్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇస్తామన్న హామీ ఏమైందో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆసరా పెన్షన్లపై ఆగ్రహంవృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఉన్న పెన్షన్లను కూడా సకాలంలో అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని రజిని సాయిచంద్ అన్నారు. మహిళలు, వృద్ధులు, వికలాంగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. “మహిళలు, వృద్ధులు, వికలాంగుల కడుపు కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకే ప్రజలు వంటా వార్పు నిరసనకు దిగారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి. మహిళలకు రూ.2,500 సాయం, తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీల హామీలను నెరవేర్చాలి. లేనిపక్షంలో కడ్తాల్ గడ్డ నుంచే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం” అని రజిని సాయిచంద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ జెడ్పీటీసీ విజితారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, సర్పంచులు శీను నాయక్, చిట్టి రమేష్, మాజీ సర్పంచులు తులసీరామ్ నాయక్, శ్వేత, భూనాథ్, సులోచన, సాయిలు, యాదయ్య, భాగ్యమ్మ, జంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాథమిక విద్య పటిష్టత,

## మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి - టిఎస్పిటిఎ



బహదూర్ పురా, ( లోకల్ గైడ్ ): జిల్లాలో ప్రాథమిక విద్య, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఉపాధ్యాయుల కొరతపై దృష్టి సారించాల్సిన అవసరముందని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టిఎస్పిటిఏ) హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు సయ్యద్ యహీయా, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముబీన్-ఉర్-రహ్మాన్ లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం టి ఎస్పి టి ఎ ప్రతినిధి బృందం బహదూర్ పురా శాసనసభ్యులు మొహమ్మద్ ముబీన్ ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, అద్దె భవనాల్లోని పాఠశాలలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చిడి, ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలను అర్థం చేసుకున్నానని, హైదరాబాద్ జిల్లాలో ప్రాథమిక విద్య పటిష్టతకు, మౌలిక వసతుల కల్పనకు, అద్దే భవనాల్లో నడుస్తున్న పాఠశాలలను శాశ్వత భవనాల్లోకి తరలించడానికి అవసరమగు చర్యలను తీసుకోవడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అదే విధంగా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెలుతానని హామీ ఇచ్చారు. ఈ ప్రతినిధి బృందంలో ఆ సంఘం జిల్లా అదనపు ప్రధాన ప్రధాన కార్యదర్శి మహ్మద్ అన్వర్ అలీ, ఫైనాన్స్ కార్యదర్శి షఫీ ఉద్దీన్ సిద్ధికి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా టిఎస్పిటిఏ యొక్క వాల్ క్యాలెండర్ ను శాసనసభ్యునికి బహుకరించారు.

## ఆర్ వి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకృష్ణుడు గోపికల వేషధారణతో అల్లరించిన చిన్నారి**



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేశంపేట మండలం ఏక్లాస్ ఖాన్ పేట లోని ఆర్ వి కాన్సెప్ట్ స్కూల్లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుని వేషాధారణకు మరి చిన్నారులు గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించే విధంగా పాఠశాలలో ప్రతి పండుగను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కోటపల్లి రవీందర్ ఉపాధ్యాయులు సబిత అరుణ రమ్య సుమలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలపై ఆంజనేయు స్వామివారి ఆశీస్సులు ఉండాలి

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**కాలనీ తండాలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం**

**పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**ఆలయ అభివృద్ధి రూ.50000 విరాళం అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** ఫరూక్ నగర్ మండలం మెల్లగూడ గ్రామపంచాయతీలోని కాలనీ తండాలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధి తన వంతుగా రూపాయలు 50,000 విరాళం అందించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి పై ఆంజజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరి ఇంట ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నిండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెల్లగూడ సర్పంచ్ మంగ రవి నాయక్,కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,మెల్లగూడ ఉపసర్పంచ్ పాత్లావత్ రాజు నాయక్,నాయకులు మహిపాల్ గౌడ్,రామునాయక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి లో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు


**ముత్యాలమ్మ తల్లీ, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు**

**వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 4, లోకల్ గైడ్ న్యూస్ :** కారేపల్లి మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు, సభ్యులు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ముత్యాలమ్మ తల్లి, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లను ప్రార్థించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని, ప్రజలంతా ఐకమత్యంతో పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తి వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడి వేషధారణలో మల్లూరు హేమాచలుడు...



**ములుగు జిల్లా మంగపేట (లోకల్ గైడ్ ) :** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి వేషధారణలో మల్లూరు హేమాచలడు భక్తులకు దర్శన భాగ్యం కల్పించాడు. ఆలయ అర్చకులు ఏడు నూతల ఈశ్వర్ చంద్ శర్మ నరసింహ స్వామిని శ్రీకృష్ణుడి అవతారంలో ముస్తాబు చేశారు అనంతరం స్వామివారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని స్వామివారిని భక్తులు దర్శించుకునే విధంగా అలంకరణ చేశారు. హేమాచ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో మరియు భక్తులు శ్రీకృష్ణుడిగా అవతరించిన నరసింహ స్వామిని కనులారా వీక్షించారు అనంతరం అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కళ్యాణ అర్థం ఆ శ్రీమహావిష్ణువు శ్రీకృష్ణుడి అవతారంలో దుష్ట సంహరణ చేసి లోకాన్ని రక్షించాడని... అందుకే దుష్టులకు శిక్షకుడు... ఇస్తులకు రక్షకుడు గా మారిన మహావిష్ణువు ఉగ్ర నరసింహ స్వామి రూపంలో మల్లూరు హేమాచల గుట్టపై వెలిశాడని స్థలపురాణంపై ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు పూజల అనంతరం సన్నాయి వాయిద్యాలు డోలు చప్పుళ్ళ నడుమ స్వామివారిని దేవస్థానం ప్రాంగణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి పలువురు విచ్చేశారు.

## సూరారం అభివృద్ధికి హెచ్ ఎమ్ డి ఎ

## 2.02 కోట్ల నిధులతో భారీగా మౌలిక వసతుల కల్పన

**అండర్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను శంకుస్థాపన. ఎంపీ డీకే అరుణ. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.**

**వి గార్డ్ కంపెనీ సహకారంతో సూరారం లో రూ.33 లక్షలతో నూతన పాఠశాల భవనం ప్రారంభం.**

**జడ్చర్ల నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం.**

**జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.**



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 4.:** జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని సూరారం గ్రామం ( శంకరయ్య పల్లి తండా) లో హెచ్ ఎమ్ డి ఎ ఆద్వర్యం లో 2.02 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు మౌలిక వసతులు అభివృద్ధి పనులకు శుక్రవారం రోజు శంకుస్థాపన జరిగింది. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ చేతుల మీదుగా, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా పాల్గొన్నారు. అనంతరం వి గార్డ్ కంపెనీ సహకారంతో రూ. 33 లక్షల వ్యాయంతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని ఎంపీ బీకే అరుణ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు మెరుగైన విద్య వాతావరణం కల్పించేందుకు అవకాశం ఏర్పడిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, సూరారం గ్రామ అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి దశలవారీగా నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో చేపట్టనున్న అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను పూర్తయితే గ్రామంలోని ప్రజలకు మెరుగైన రహదారి, పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల దైనందిన సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్షణం అని పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, నియోజకవర్గానికి అవసరమైన నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, త్రాగునీరు, విద్య, విద్యుత్ తదితర ప్రాథమిక మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సూరారం గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పారిశ్రామిక సంస్థల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దమ్ముంటే రాజీనామా చేసి ఇండిపెండెంట్ గా పోటీ చెయ్

**నేనూ ఇండిపెండెంట్ గా పోటీ చేయడానికి సిద్ధం**

**కొండా సురేఖకు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సవాల్**



**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 04 లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ,దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వరంగల్ తూర్పులో ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కొండా సురేఖకు సవాల్ విసిరారు.వరంగల్ లోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ తాను కూడా ఇండిపెండెంట్ గా పోటీకి సిద్ధమని, ఇన్నేళ్లుగా ప్రజల రక్తం తాగుతూ కొండా దంపతులు బీసీ కార్డు వాడుకుంటున్నారని విమర్శించారు.ముఖ్యమంత్రిని తిడితే ఊరుకోమని, హై కమాండ్ కు ఫిర్యాదు చేసింది తానేనని అన్నారు. మంత్రి పదవి పోవడం కొండా సురేఖ వాళ్ళస్వయంకృతాపరాధమేనని, మంత్రి పదవి ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నే తిట్టడం భావ్యం కాదని అన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు కొండా దంపతులవేనని, ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ వారిని బ్లాక్ మెయిల్ చేయడం కొండ వారికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు.దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని,నేను కూడా ఇండిపెండెంట్ గా పోటీ చేస్తా ఎవరి భవిష్యత్తు ఏంటో ప్రజలు నిర్ణయిస్తారని సవాల్ విసిరారు. కష్టం వచ్చినప్పుడే బీసీ నినాదం ఎత్తుకుంటారని, ఒక్కరిని కూడా బీసీలను కొండా దంపతులు ఎదగనివ్వలేదని అన్నారు.రామసహాయం సురేందర్ రెడ్డి లాంటి సీనియర్లను విమర్శించడం వారి స్థాయికి తగదన్నారు. సొంత పార్టీ కార్యకర్తలపైనే కేసులు పెట్టించిన నీచ చరిత్ర కొండ సురేఖదని, వరంగల్ లో ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కూడా వారికి సపోర్ట్ చేయరని అన్నారు.కొండా సురేఖ గెలుపు కోసం పనిచేసిన వారిని పట్టించుకోని వారి బుద్ధి ఇక్కడ అందరికీ తెలుసని,కుడా చైర్మన్ పదవి గుండు సుధారాణికి ఇవ్వడం అధిష్టాన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని చెప్పారు.ఇంకా మరికొందరికి పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు పదవులు రావాల్సి ఉందని, ఇప్పుడు అవి వస్తాయని బస్వరాజు సారయ్య అన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్,బస్వరాజ్ శ్రీమాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి, చాగంటి శ్రీనివాస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## రామాలయంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

- ప్రత్యేక వేషధారణలో చిన్నారుల సందడి..

ములుగు జిల్లా ఏటూరు నాగారం.





- ములుగు జిల్లా ఏటూరు నగరం మండల కేంద్రంలోని రామాలయంలో శుక్రవారం హరే కృష్ణ హరే రామ ఇస్కాన్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నార్త్ పాఠశాల విద్యార్థినులు భక్తి గీతాలకు అన్ని బూతులు ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం పలువురు భక్తులు వేడుకలకు హాజరై స్వామివారి పూజలనూ తిలకించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుని దర్శించుకున్నారు. శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## శ్రీ లక్ష్మి కాసుల అలంకరణలో జడ్చర్ల వాసవి కన్యకా పరమేశ్వరి మాత.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 4.:** జడ్చర్ల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతను పవిత్ర శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా, పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ లక్ష్మీ కాసులతో సుందరంగా భక్తి ప్రపత్తులతో అలంకరించినారు. అనంతరము కుంకుమార్చన లలిత సహస్రనామము వాసవి పారాయణం జరుపబడిందని జడ్చర్ల పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గంధం జ్యోతి ప్రధాన కార్యదర్శి లతా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘ బాధ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు భోజనం వితరణ చేయబడింది.

## మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా రామేశ్వరం దాసు మాదిగ



**గండిపేట్, సెప్టెంబర్ 04 లోకల్ గైడ్:** గండిపేట్ మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా రామేశ్వరం దాసు మాదిగ ఎన్నికయ్యారు. శుక్రవారం నార్సింగి సర్కిల్ మంచిరేవుల ఏఎస్ గార్డెన్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీల నిర్మాణ ప్రక్రియల భాగంగా గండిపేట నూతన మండల కమిటీ ఇంచార్జ్ పుట్ల గారి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ నూతన కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ రాగల ఉపేందర్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉద్యమ అవశ్యకత, ప్రస్తుత పరిణామాలు, భవిష్యత్తు ఉద్యమ లక్ష్యాలు, నాయకుల కర్తవ్యం, వంటి అంశాలపై ప్రసంగించారు. మాదిగ జాతి భవిష్యత్తు కోసం రాజకీయాల కతీతంగా ఏకం కావాలి, చదువుకున్న యువతరం జాతి నాయకత్వ బాధ్యతలు తీసుకొని ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో నూతన కమిటీలు వేస్తూ శక్తివంతంగా తయారు అందుకోసం భవిష్యత్తు ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ

మండల అధ్యక్షులు, రామేశ్వరం దాసు మాదిగ, అధికార ప్రతినిధి ఏర్పుల నర్సింగరావు మాదిగ, ఉపాధ్యక్షులు రేవోల రజనీకాంత్ మాదిగ, ఎం ఎస్ పి మండల కమిటీ మండల అధ్యక్షులుగా బడుగుల బలరాం మాదిగ, ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మాజీ జిల్లా అధ్యక్షులు రావు గల బాబు మాదిగ, పెద్దపులి కృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు గోపాల్ మాదిగ, నరేందర్ మాదిగ, బిక్షపతి మాదిగ, గుండు మల్లప్ప మాదిగ, యాదవ రావు మాదిగ, వివిధ గ్రామాల సభ్యులు రత్నం మాదిగ, శంకర్ మాదిగ, ఉదయ్ మాదిగ, క్రాంతి మాదిగ, రవికుమార్ మాదిగ, చంటి మాదిగ, శేఖర్ మాదిగ, ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడు గా బొంత నర్సింలు



**నారాయణపేట సెప్టెంబర్ 4:** నారాయణపేట జిల్లా రెజ్లింగ్ అధ్యక్షుడిగా రిటైర్డ్ పి ఇ టి బొంత నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెజ్లింగ్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తాననిఅన్నారు. విద్యార్థులను ప్రోత్సహించి అందరి సహకారంతో రెజ్లింగ్ ఆట లో జిల్లాను ముందుంచుతా నన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి రవి కుమార్, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి సాయినాథ్, పిడి కోచ్ శ్రీనివాస్, వీర్యానాయక్, పర్వీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:11

నియామక పత్రం అందుకున్న నర్సింలు

## వివాహానికి ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 4. :** జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల కేంద్రంలో మహమ్మద్ జాఫర్ కూతురు సభ బేగం వివాహానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావలి రామకృష్ణ, మాజీ ఎంపీపీ నర్సింలు, డిప్యూటీ సర్పంచ్ రేష్మ నజీమ్ బేగ్, వార్డు మెంబర్ రాచమల్ల యాదగిరి, షాకీర్, గ్రామస్తులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.

- కృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి.
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**లోకల్ గైడ్/తాండూర్:** తాండూర్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుడి జీవిత విశేషాలు, గోకులంలో ఆయన బాల్య లీలలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు భక్తిగీతాలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ మేరకు, పాఠ శాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారుల కృష్ణుడి వేషధారణ, వారి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పండుగల విశిష్టతను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీకృష్ణుడి బోధనలు, ధర్మం, మంచితనం, ప్రేమ, సత్యం వంటి విలువలను విద్యార్థులు జీవితంలో ఆచరించాలని సూచించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ తీసుకుని జైలుకు వెళ్లిన చరిత్ర మీ మాజీ ఎమ్మెల్యేదే.

- బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ బాతుల నాగరాజు కౌంటర్
- ఆధారాలు ఉంటే బయటపెట్టండి..
- చర్చకు ఎమ్మెల్యే అవసరం లేదు, మేం చాలు"
- రాజు గౌడ్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిక
- విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తిన కాంగ్రెస్ నాయకులు.



లోకల్ గైడ్/తాండూర్: గతంలో మొయినాబాద్ ఫామ్ హౌస్ లో డ్రగ్స్ తీసుకొని జైలుకు వెళ్లి వచ్చిన చరిత్ర మే మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గాని టౌన్ ప్రెసిడెంట్ బాతుల నాగరాజు ఆరోపించారు. అంతే కాకుండా, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై చేస్తున్న భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రజల ముందు బయటపెట్టాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ చేశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదని, అవసరమైతే బీఆర్ఎస్ నాయకుల గత వ్యవహారాలను కూడా ప్రజల ముందుంచుతామని హెచ్చరించారు. శు క్రవారం తాండూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతల ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నీరజ మాట్లాడుతూ.. తాండూర్ ప్రజలు ప్రశాంతమైన వాతావరణాన్ని కోరుకుంటున్నారని, రాజకీయ ఆరోపణలతో అనవసరంగా అశాంతి సృష్టించవద్దని అన్నారు. గత ఐదేళ్లలో రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పదవిలోకి వచ్చిన రెండున్నరేళ్లలో తాండూర్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై పదేపదే ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఆయనకు అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బాతుల నాగరాజు మాట్లాడుతూ.. రాజు గౌడ్ గత వ్యవహారాలపై తమ వద్ద పూర్తి సమాచారం, ఆధారాలు ఉన్నాయని అన్నారు. పైరవీలు, డబ్బుల డిమాండ్లకు సంబంధించిన విషయాలు కూడా తమకు తెలుసని పేర్కొన్నారు. "డ్రగ్స్ తీసుకుని జైలుకు వెళ్లిన చరిత్ర మీ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిది అని అన్నారు. రోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జరిగిన వ్యవహారాలపై కూడా రాజు గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "చర్చకు ఎమ్మెల్యే అవసరం లేదు.. మేం చాలు. ఎక్కడికి రావాలో, ఎప్పుడు రావాలో నువ్వే నిర్ణయించుకో" అంటూ సవాల్ విసిరారు. రాజు గౌడ్ ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. తాండూర్ ప్రజలు ఎవరు ఏం చేస్తున్నారో గమనిస్తున్నారని, తమ వద్ద ఉన్న ఆధారాలను అవసరమైన సమయంలో ప్రజల ముందుంచుతామని అన్నారు. ఇసుక దందాకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారన్న ఆరోపణలను కూడా ఖండించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు నిబంధనల ప్రకారం అనుమతులతోనే ఇసుక సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే బయటపెట్టాలని.. లేనిపక్షంలో నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ నీరజ బాలిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, వైస్ చైర్మన్ కాసిం, టౌన్ ప్రెసిడెంట్ బాతుల నాగరాజు, కౌన్సిలర్ ఎల్లప్ప, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులవ్వాలి....

**పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిర మహిళాశక్తి పథకం అండ**

**మహిళా సంఘాలకు అండగా ప్రభుత్వం.. వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు**

**సత్తుపల్లిలో ఇందిర మహిళాశక్తి సదస్సు లో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన మంత్రి సీతక్క**



**ఖమ్మం/ సత్తుపల్లి సెప్టెంబర్ - 04: లోకల్ గైడ్:** మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవిస్తూ, ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులుగా మారాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మహిళల చేతుల్లో డబ్బు ఉండాలని, తమకు నచ్చిన విధంగా జీవించే ఆర్థిక స్వేచ్ఛను కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని సిద్ధారం రోడ్డులో గల ఎం.ఆర్. గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో 1000 రోజుల ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన ఇందిర మహిళాశక్తి సదస్సులో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌లతో కలిసి పాల్గొన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరవుతున్నారంటే ప్రభుత్వంపై వారికి ఉన్న ప్రేమ, విశ్వాసానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వారి ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని మంత్రి తెలిపారు. మహిళలు తమకు నచ్చిన వ్యాపారాలను ప్రారంభించి, స్వయం ఉపాధి పొందుతూ కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. ఇందుకోసం మహిళా సంఘాలకు ఏపీఎంలు, డీఆర్‌డీఓ అధికారులు అవసరమైన సహకారం అందిస్తారని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి గత రెండున్నరేళ్లలో పంచాయతీరాజ్, మహిళా సంఘాల సంక్షేమం, తాగునీరు తదితర రంగాల్లో సుమారు రూ.300 కోట్ల వరకు నిధులు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పల్లె, గూడెం, తండా, వాడలో అవసరమైన సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంఘాలు కేవలం పొదుపు, రుణాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోకి రావాలని మంత్రి పిలుపునిచ్చారు.



మహిళా అర్థిక పురోగతికి కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మేడారం జాతర సందర్భంగా మహిళా సంఘాలకు సుమారు రూ. 6 కోట్ల మేర రుణ సహాయం అందించగా, మహిళలు కేవలం 15 రోజుల్లోనే సుమారు రూ.9 కోట్ల వ్యాపారం చేసి లాభాలు ఆర్జించారని గుర్తుచేశారు. సత్తుపల్లిలో కూడా టిఫిన్ సెంటర్లు, క్యాంటీన్లు, డెయిరీ, పౌల్ట్రీ, సోలార్, కుట్టు యూనిట్లు, స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తుల ఆధారంగా వివిధ వ్యాపారాలు ప్రారంభించాలని సూచించారు. స్థానికంగా లభించే ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి విక్రయిస్తే మహిళలకు మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, కలెక్టరేట్లు, ఇతర ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో మహిళా సంఘాలతో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో మహిళలు క్యాంటీన్ల ద్వారా నెలకు రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రుణ బీమా సదుపాయం కల్పిస్తూ, రుణం తీసుకున్న సభ్యురాలు మరణించిన సందర్భంలో నిర్దిష్ట పరిమితి వరకు రుణాన్ని మాఫీ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రమాదవశాత్తు మహిళలు మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.10 లక్షల వరకు సహాయం అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆత్మగౌరవ భవనాలు మహిళా సంఘాల సమావేశాలు చెట్ల కింద లేదా ఇతరుల ఇళ్ల వద్ద నిర్వహించాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వీవో భవనాలను నిర్మిస్తోందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక వీవో భవనాలు మంజూరు చేశామని, ఇంకా అవసరమైన భవనాలను కూడా మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా సమాఖ్యల కోసం రూ. 5 నుంచి రూ.7 కోట్ల వ్యయంతో భవనాలను నిర్మిస్తున్నామని, మహిళల శిక్షణ, సమావేశాలు, వ్యాపార కార్యకలాపాలకు అవి ఉపయోగపడతాయని చెప్పారు. మహిళల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత మహిళలకు అక్షరాస్యత కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళా సం ఘా ల్లో ని నిరక్షరాస్యులందరికీ చదువు నేర్పించాలన్న ల క్ష్యంతో కా ర్య క్ర మా లు కొనసాగుతున్నాయని చెప్పారు. మహిళలు విద్యావంతులై, తమ పిల్లలను ఉన్నత స్థా నాలకు తీసుకెళ్లాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు స్వేచ్ఛ మహిళలు అత్యవసర సమయాల్లో తమ పనుల కోసం ఎక్కడికైనా స్వేచ్ఛగా వెళ్లే అవకాశం క ల్పిం చా ల నే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు మహిళలు సులభంగా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేర్లపై

మహిళలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేర్లపై మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇల్లు, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ ప్రయోజనాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని, మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీలుగా మార్చి సిబ్బందికి వేతనాలు పెంచామని, రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంగన్వాడీ పిల్లలకు యూనిఫాంలతో పాటు అల్పాహారం, పోషకాహారం అందించే కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లోనే చిన్నారులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలను తప్పనిసరిగా ప్రైవేట్ పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ అంగన్వాడీలను మరింత బలోపేతం చేస్తున్నామని వివరించారు.

స్థానిక వనరులను ఆదాయ వనరులుగా మార్చుకోవాలి

గ్రామాల్లో లభించే సహజ వనరులు, అటవీ ఉత్పత్తులు, సంప్రదాయ ఆహార పదార్థాలను మహిళలు వ్యాపారాలుగా మలచుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పపువ్వు లడ్డూల వంటి స్థానిక ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, వాటిని పరిశుభ్రంగా, నాణ్యతతో తయారు చేసి మార్కెట్ చేస్తే మహిళలకు మంచి ఆదాయం లభిస్తుందని చెప్పారు. మహిళలు ప్రతి నెలా రూ.10 వేల నుంచి ప్రారంభించి లక్షలు, చివరకు కోట్లు సంపాదించే స్థాయికి ఎదగాలన్న పట్టుదలతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందిస్తున్న పథకాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. చిన్న స్థాయిలో కుట్టు మిషన్‌తో ప్రారంభించిన మహిళలు నేడు పెద్ద కంపెనీలు నిర్వహించే స్థాయికి ఎదుగుతున్నారని అన్నారు. ఇందిర మహిళాశక్తి కార్యక్రమం కింద మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో కూడా మహిళల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం కావడం విశేషమని, దాని ద్వారా నెలకు సుమారు రూ. 2.50 లక్షల వరకు ఆదాయం లభించే అవకాశం ఉందని చెప్పారు. చిన్న స్థాయి వ్యాపారం నుంచి పెద్ద స్థాయి పరిశ్రమల వరకు మహిళలను భాగస్వామ్యం చేస్తూ ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, బీమా తదితర సౌకర్యాలు కల్పించడం ద్వారా ఆర్థిక భద్రతను కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రుణం తీసుకున్న సభ్యురాలు మరణించిన సందర్భంలో కుటుంబ సభ్యులపై రుణభారం పడకుండా లోన్ ఇన్సూరెన్స్, లోన్ వేవర్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మహిళలు ఒకే రంగంకు పరిమితం కాకుండా వివిధ వ్యాపార, పారిశ్రామిక రంగాల్లోకి అడుగుపెట్టి ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు ఐక్యతతో ముందుకు సాగుతూ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, గతంలో మహిళా సంఘాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, రుణాలపై అధిక వడ్డీ భారంతో చాలామంది సభ్యులు సంఘాల నుంచి వైదొలిగిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాల కోసం ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేసి మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత విస్తరిస్తున్నామని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్తగా సుమారు 470 మహిళా సంఘాలు ఏర్పడటం మహిళల్లో పెరుగుతున్న చైతన్యానికి నిదర్శనమన్నారు. మహిళా సంఘాలకు వారి అర్హతను బట్టి పెద్ద మొత్తంలో రుణాలు అందిస్తున్నామని, ఈ రుణాలపై మహిళలు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తోందని తెలిపారు. రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వం భరిస్తోందన్నారు. మహిళల కోసం ప్రమాద బీమా, లోన్ బీమా వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, లోన్ బీమా కింద ఇప్పటికే సుమారు 870 మంది సభ్యులకు ప్రయోజనం అందించామని ఎమ్మెల్యే తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వ్యాపార అవకాశాలు, సోలార్ యూనిట్లు, ఇతర ఉపాధి కార్యక్రమాలు మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహ్మాన్ బేగం, కల్లూరు ఎసీపీ వసుందర, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక



## తులం బంగారంపై కాంగ్రెస్‌ను నిలదీయండి.

**- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో మహిళలకు చేసిందేమిటో చెప్పాలి.**

**- బద్రేశ్వర కూడలిలో వంటావార్పు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**



**లోకల్ గైడ్/తాండూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విమర్శించారు. మహిళలకు తులం బంగారం, రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. శుక్రవారం తాండూర్ పట్టణంలోని బద్రేశ్వర కూడలి వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరుకుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ మహిళలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేసిందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో మహిళలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు తులం బంగారం, రూ.2,500 అందిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు. మహిళలందరూ కాంగ్రెస్ నాయకులను తమకు ఇచ్చిన హామీలపై నిలదీయాలని రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటి అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూచించారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఏం ప్రయోజనం కలిగిందో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి విద్యా మందిర్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.

**- కృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి.**

**- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**





**లోకల్ గైడ్/పెద్దేముల్:** పెద్దేముల్ గ్రామంలోని శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో ముస్తాబై సందడి చేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, భక్తిగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు, పండుగల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో మహిళా సమైక్య భవనం ప్రారంభం.

## ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.

**మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే సమాజం అభివృద్ధి.**

**పేద ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.**

**జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.**



జడ్చర్ల మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తూ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ప్రతి మహిళ తన కాళ్లపై తాను నిలబడేలా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## వైరాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గ్లోబల్ కిడ్స్ ప్లే స్కూల్‌లో చిన్నారుల సందడి**





**ఖమ్మం జిల్లా ప్రతినిధి వైరా సెప్టెంబర్ 04: లోకల్ గైడ్:** ఖమ్మం జిల్లా వైరా పట్టణంలోని గ్లోబల్ కిడ్స్ ప్లే స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. పాఠశాల నిర్వాహకులు చిన్నారులతో ఉట్టి కొట్టే వేడుకను అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని, శ్రీకృష్ణుడి ఆశీస్సులు విద్యార్థులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనగా, గోపికల వేషధారణలో ఉన్న బాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కొత్త తండా అభివృద్ధికి నూతన అధ్యాయం. మహిళా సమైక్య భవనం ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.

**మహిళా సాధికారతే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు.**

**జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.**



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 4.:** జడ్చర్ల మండల పరిధిలోని కొత్త తండాలో నూతనంగా నిర్మించిన మహిళ సమైక్య భవనాన్ని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తో కలిసి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. మహిళా సంఘాల బలోపేతంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను పెంచి, మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

## అక్రమంగా పశువుల తరలిస్తున్న నిందితుల అరెస్టు..





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,టాస్క్‌ఫోర్స్ ఎసిపి శ్రీనివాస్ రావు నేతృత్వంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్,నార్కోటిక్ టీమ్ సిబ్బంది అక్రమంగా పశువుల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు.కౌటాల నుండి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో మందమర్రి టోల్‌ప్లాజా వద్ద టాస్క్‌ఫోర్స్,నార్కోటిక్ టీమ్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పశువులతో వెళ్తున్న 3మహీంద్రా క్యాంపర్ వాహనాలను అడ్డుకుని తనిఖీ చేయగా వాటిలో 13ఆవులు,17దూడలు మొత్తం 30 పశువులు ఉన్నట్లు గుర్తించారు.ముగ్గురు డ్రైవర్లు, 4గురు సహాయకులు కలిపి మొత్తం 7గురిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి 3మహీంద్రా క్యాంపర్ వాహనాలు,4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.జగిత్యాల జిల్లాకు చెందిన నక్క రాజ్‌కుమార్,షేక్ అహ్మద్,సుంకె కుమార్,షేక్ షఫీ,షేక్ షాహీద్,ఒరగంటి రాజ్‌కుమార్,తాండ్ర శ్రీనివాస్,అదేవిధంగా బెజ్జూర్ గ్రామం నుండి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ బృందం తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లగురిజాల గ్రామంలో దాడి నిర్వహించారు.ఈ దాడిలో పశువులతో వెళుతున్న 2మహీంద్రా క్యాంపర్ వాహనాలను తనిఖీ చేసి,వాటిలో 20ఆవులు,7దూడలు ఉన్నట్లు గుర్తించారు.ఈ దాడిలో జగిత్యాల జిల్లాకు చెందిన నిందితులు ఎస్‌కె అయూబ్,ఎస్‌కె ఇర్ఫాన్,సయ్యద్ ఇర్ఫాన్,సయ్యద్ ఫర్హాన్ లను రెండు 2వేర్వేరు ఘటనల్లో కలిపి 57 పశువులు,5 మహీంద్రా క్యాంపర్ వాహనాలు,6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.మొత్తం11మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన నిందితులపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి,తదుపరి చర్యల నిమిత్తం నిందితులను,స్వాధీనం చేసుకున్న వాహనాలు,మొబైల్ ఫోన్లు పశువులను సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు అప్పగించారు.

## గణేష్ ఉత్సవాల్లో మత సామరస్యాన్ని కాపాడాలి...

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు...**

**ఎసిపి వెంకటేశ్వర్లు.**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ఈనెల14 నుండి ప్రారంభం కానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను మతాలకు అతీతంగా,శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు కోరారు.చెన్నూర్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం స్థానిక మార్వాడి భవన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎసిపి మాట్లాడుతు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తు గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మండపాల ఏర్పాటుకు ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.డీజేలు,సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి సంబంధించి అమల్లో ఉన్న నిబంధనలను ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలని సూచించారు.ఉత్సవాల సందర్భంగా మత సామరస్యానికి ఎలాంటి భంగం కలగకుండా అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తు పోలీసులకు సహకరించాలని కోరారు.ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటిని స్వయంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయకుండా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని,పోలీసుల సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించే శాంతియాత్రలో శాంతిభద్రతల పరిరక్షణకు యువత,గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు.నిబంధనల ప్రకారం క్రమసంఖ్య పాటిస్తు ర్యాలీని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,సిఐ బన్సీలాల్,మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ,వైస్ చైర్మన్ వినయ్ కుమార్,కౌన్సిలర్లు అజీమ్,సంతోష్,కో ఆప్షన్ సభ్యులు సాధనబోయిన కృష్ణ,కాంగ్రెస్ నాయకులు పెద్దింటి శ్రీనివాస్,బ్రహ్మయ్య,శాంతి కమిటీ నాయకులు బి జనార్దన్ రావు,బొల్లంపల్లి లక్ష్మీరాజ గౌడ్,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ ఇస్కాన్ టెంపుల్ ల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.







**రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ):** అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఇస్కాన్ టెంపుల్ ను చూడటం తో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనేందుకు భక్తులు ఎంతో ఉత్సాహంతో భారీ ఎత్తున తరలివచ్చారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు అత్తాపూర్ ఇన్స్పెక్టర్ సీతయ్య ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ వేడుకల సందర్భంగా నిర్వాహకులు భక్తుల కోసం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. అత్తా పూర్ ఇస్కకాన్ టెంపుల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్... అత్తాపూర్ లోని ఇస్కాన్ టెంపుల్ లో జరిగినశ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, యువజన, క్రీడా, మత్స్య, డైరీ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిట శ్రీహరి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి గొట్టే గోపాలకృష్ణ యాదవ్ లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ కృష్ణ భగవానుని కటాక్షాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరారు. ముందుగా వేద పండితులు వారిని శాలువా పూలమాలతో సత్కరించి తీర్థప్రసాదాలతో ఆశీర్వదించారు.

## పేటలో మార్కండేయ కళ్యాణ మంటపం ప్రారంబించిన ఎంపీ అరుణ



**నారాయణపేట సెప్టెంబర్ 4:** నారాయణపేట పట్టణం లోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్మించిన నూతనంగా నిర్మించిన పద్మశాలి కళ్యాణ మండపాన్ని శుక్రవారం పాలమూరు ఎంపీ డీకే అరుణప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కండేయ స్వామి ఆలయంలో కల్యాణ మంటపం నిర్మించుకున్న కమిటీ నీ అభినందించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి , పగడాకుల శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్, రఘురామయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్మన్ మంజుల జీ ఆర్ రెడ్డి , జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ , కౌన్సిలర్ సత్య రఘుపాల్ రెడ్డి , ఉమేష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు క్యాతన్ రఘు నాథ్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:12.కల్యాణ మంటపాన్ని ప్రారంభించింది ఎంపీ అరుణ

## ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పోరాటం ఆగదు...

**మాజీ మంత్రి హరీష్ రావు.**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని13వ వార్డు,నేషనల్ హైవే అంగన్వాడీ కేంద్రం ముందు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వృద్ధులకు 4వేల పెన్షన్,వికలాంగులకు 6వేలు,మహిళలకు 2,500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు.మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క ను కలిసిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, మండల నాయకులు



**తల్లాడ, సెప్టెంబర్, 4: లోకల్ గైడ్:** శుక్రవారం సత్తుపల్లి ఎమ్మార్ గార్డెన్ లో మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు దయానంద్ విజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఏఎస్, ~రాజూ వసుంధర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి వచ్చిన మంత్రి సీతక్క ను తల్లడం వల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ , సత్తుపల్లి నియోజకవర్గం బిఎల్ఎ ఇంచార్జి రాయల రాము, అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా విచ్చేసిన మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించారు. లిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, మ రసకట్ల బాబు, మిట్టపల్లి సర్పంచ్ పాట్రూ స్వప్న -శరత్ అన్నారుగూడెం మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, యల్లంకి వెంకటయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు

## ఒకే రోజు 5 ప్రసవాలు: అశ్వారావుపేట ఆసుపత్రి వైద్యుల ఘనత



**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** స్థానిక ఏరియా ఆసుపత్రి వైద్యులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఒకే రోజు ఐదుగురు గర్భిణులకు విజయవంతంగా ప్రసవాలు చేసి తల్లీబిడ్డలను క్షేమంగా కాపాడారు. ఇందులో నాలుగు సాధారణ (నార్మల్) ప్రసవాలు కాగా, మరొకటి సిజేరియన్ ప్రసవం అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా రుక్మిణి తెలిపారు. ప్రస్తుతం తల్లులు, నవజాత శిశువులు అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని ఆమె వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, డీసీహెచ్ఎస్ రవిబాబుల సహకారంతో ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, రోగుల నమ్మకాన్ని నిలబెడుతూ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని సూపరింటెండెంట్ పేర్కొన్నారు. ?క్లిష్ట సమయాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒకే రోజు ఐదు ప్రసవాలు విజయవంతం చేసిన వైద్య బృందాన్ని స్థానికులు, రోగుల బంధువులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వైద్య బృందంలో ఆర్ఎంవో డాక్టర్ మౌనిక (గైనకాలజిస్ట్), మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ మౌనిక, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ వర్ధిని, నర్సింగ్ ఆఫీసర్లు ప్రమీలారాణి, గణేష్, ఏఎన్ఎం స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## పాడుబడిన ఇల్లే పాముల పుట్ట!

**ప్రాణాలు అరచేతిలో 5, 6 వార్డుల వాసులు**

**మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత**





**లోకల్ గైడ్ : శ్వారావుపేట :** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 5, 6 వార్డుల సరిహద్దులో గల ఓ పాడుబడిన భవనం విషసర్పాలకు నిలయంగా మారి స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోందని, ప్రధాన రహదారికి ఆవల ఉన్న ఈ నిరుపయోగ గృహంలో ఏళ్ల తరబడి ఎవరూ నివసించకపోవడంతో విపరీతంగా పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు పెరిగిపోయి చిట్టడవిని తలపిస్తోందని, ఈ పొదల నుంచి తరచూ పాములు, తేళ్లు, ఇతర విష పురుగులు బయటకు వచ్చి సమీపంలోని నివాస గృహాల్లోకి, రోడ్లపైకి ప్రవేశిస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలో చిన్నపిల్లలు, వృద్ధులు ఉన్నారని, ఎప్పుడు ఏ విషసర్పం కాటువేస్తుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయం భయంగా గడపాల్సి వస్తోందని వాపోయారు. ?ఈ తీవ్ర సమస్యపై స్పందించిన స్థానికులు మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. అధికారులు తక్షణమే స్పందించి ఆ పాడుబడిన ఆవరణలోని పిచ్చి మొక్కలను, వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయించాలని, విష పురుగుల భయం నుంచి తమకు విముక్తి కల్పించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో అంతా మోసమే

**బీఆర్ఎస్ ధ్వజం**

**420 హామీల అమలులో ప్రభుత్వం విఫలం!**

**తక్షణమే నెరవేర్చాలని అశ్వారావుపేట బిఆర్ఎస్ డిమాండ్**



**లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట :** ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను, ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా వంచిస్తోందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మండల నాయకులు తీ ్ర వ స్వా ం ౦ ౦ లో మండిపడ్డారు. వెయ్యి రోజుల పాలన పూర్తయినా ప్రజలకు ఒరిగిందేమీ లేదని, రాష్ట్రంలో అంతా మోసపూరిత పాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ?అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న రైతు భరోసా, పూర్తిస్థాయి రుణమాఫీ, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, యువతకు ఉద్యోగ భరోసా వంటి కీలక హామీలు ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదని నేతలు విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు తీవ్ర సంక్షోభంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కేసీఆర్ హయాంలో అశ్వారావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోగా, కాంగ్రెస్ రాకతో అభివృద్ధి చక్రం పూర్తిగా తిరోగమనంలో పడిపోయిందని ధ్వజమెత్తారు. ?ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి ఇచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కాసాని చంద్రమోహన్, డాక్టర్ భూక్య ప్రసాద్, కౌన్సిలర్ ఉదయ జ్యోతి, జుజ్జురపు శ్రీరామ్మూర్తి, గుడవర్తి వెంకటేశ్వరరావు, సత్యవరపు సంపూర్ణ, ఆరెపల్లి గోవిందం తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

10


భారతీయ కంపెనీతో రూ. 769 కోట్ల ఆయుధ ఒప్పందంలో స్కామ్..

# ఎస్టోనియా రక్షణ మంత్రి రాజీనామా

ఆయుధాల కుంభకోణం కారణంగా ఎస్టోనియా రక్షణ మంత్రి హన్నో పెవ్కూర్ రాజీనామా

ఉక్రెయిన్ కోసం భారత కంపెనీతో కుదిరిన 70 మిలియన్ యూరోల డీల్‌లో వివాదం

అడ్వాన్సులు తీసుకున్నా ఆయుధాలు సరఫరా చేయలేదని, నాణ్యత లేదని ఆరోపణలు

కాంట్రాక్టుల రద్దుపై భారత కంపెనీ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌లో కేసు

జాతీయ ఆడిట్ నివేదికతో పెరిగిన ఒత్తిడి, నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నిర్ణయం



ఉక్రెయిన్‌కు సైనిక సహాయం అందించేందుకు ఉద్దేశించిన ఓ భారీ ఆయుధాల ఒప్పందం కుంభకోణంగా మారడంతో ఎస్టోనియా రక్షణ శాఖ మంత్రి హన్నో పెవ్కూర్ తన పదవికి రాజీనామా చేశారు. భారత్‌కు చెందిన ఓ సంస్థతో కుదుర్చుకున్న 70 మిలియన్ యూరోల (సుమారు రూ. 768 కోట్లు) ఈ ఒప్పందంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంలో జరిగిన లోపాలకు పూర్తి రాజకీయ బాధ్యత వహిస్తూ తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పెవ్కూర్ బుధవారం ప్రకటించారు.

అసలేం జరిగింది?

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో తీవ్ర ఆయుధ కొరత ఎదుర్కొంటున్న ఉక్రెయిన్‌ను ఆదుకునేందుకు ఎస్టోనియా ముందుకొచ్చింది. యూరోపియన్ యూనియన్ నిధులతో 2024లో ఇటలీలో రిజిస్టర్ అయిన 'డేటాసెల్ ాాా' అనే సంస్థతో ఫిరంగి గుండ్ల సరఫరా కోసం పలు ఒప్పందాలు చేసుకుంది. అదే ఏడాది ఈ కంపెనీని భారత్‌కు చెందిన నెకో డిఫెన్స్ మునిషన్స్ కొనుగోలు చేసింది. అయితే, ఈ కంపెనీకి ఆయుధాల తయారీ లేదా అమ్మకంలో ఎటువంటి పూర్వ అనుభవం లేకపోవడం గమనార్హం. ఎస్టోనియా సెంటర్ ఫర్ డిఫెన్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ (ఆర్‌కేఐకే), ఈ కంపెనీకి అడ్వాన్సుల రూపంలో దశలవారీగా సుమారు 70 మిలియన్ యూరోలు చెల్లించింది. ఒప్పందం ప్రకారం కొన్ని నెలల్లోనే ఆయుధాలు ఉక్రెయిన్‌కు చేరాల్సి ఉండగా, ఉత్పత్తి సమస్యల పేరుతో సరఫరాలో తీవ్ర జాప్యం జరిగింది. 2025లో కొన్ని ఆయుధాలు అందినప్పటికీ, అవి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

వివాదం.. ఆర్బిట్రేషన్‌కు

తమ కాంట్రాక్టులను ఎస్టోనియా అన్యాయంగా రద్దు చేసిందని ఆరోపిస్తూ డేటాసెల్ కంపెనీ న్యాయపోరాటానికి దిగింది. తాము ఇప్పటికే 59 మిలియన్ యూరోల విలువైన ఆయుధాలను సరఫరా చేశామని, తమకు నష్టం వాటిల్లిందని కంపెనీ వాదిస్తోంది. ఈ వివాదం ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్‌లో ఉన్న యూరోపియన్ ఆర్బిట్రేషన్ సెంటర్‌కు చేరింది. తాము చెల్లించిన 70 మిలియన్ యూరోలను తిరిగి రాబట్టుకునేందుకు ఎస్టోనియా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. "ఇంతకుముందు ఇళ్లు కట్టని కంపెనీకి కాంట్రాక్ట్ ఇస్తే, ఇల్లు పూర్తి కాదనే సందేహం ఉంటుంది. ఈ ఒప్పందం అసలు చేసి ఉండాల్సింది కాదు" అని ఆర్‌కేఐకే డైరెక్టర్ జనరల్ ఎల్మార్ వాహెర్ వ్యాఖ్యానించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

రాజకీయ బాధ్యతతో రాజీనామా

ఈ కుంభకోణంపై ఎస్టోనియా జాతీయ ఆడిట్ కార్యాలయం ఆగస్టు 28న విడుదల చేసిన నివేదిక ప్రభుత్వంలో కలకలం రేపింది. రక్షణ నిధుల వినియోగంలో పారదర్శకత లోపించిందని, ఒప్పందాల నిర్వహణ సరిగా లేదని నివేదిక తీవ్రంగా ఆక్షేపించింది. దీంతో మంత్రి పెవ్కూర్‌పై ఒత్తిడి పెరిగింది. "మంత్రి ప్రతి ఒప్పందాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించనప్పటికీ, ఈ లోపాలకు రాజకీయ బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను" అని పెవ్కూర్ తన సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రధాని క్రిస్టెన్ మిఖల్ కూడా పెవ్కూర్ వ్యక్తిగత తప్పిదం లేదని, కానీ రాజకీయ బాధ్యత అనేది ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ పరిణామం రష్యా పొరుగున ఉన్న చిన్న దేశమైన ఎస్టోనియా రక్షణ విధానంలో పారదర్శకత, జవాబుదారీతనంపై తీవ్ర చర్చకు దారితీసింది.

## ఇరాన్‌పై ఉచ్చు బిగిస్తున్న అమెరికా..

## 2027 వరకు బలగాల మోహరింపు పొడిగింపు!

ఇరాన్‌పై వ్యూహంలో భాగంగా 50,000 మంది సైనికులు, 19 యుద్ధ నౌకల మోహరింపు

సైనికుల సేవా కాలం పొడిగింపుతో వారిపై పెరుగుతున్న తీవ్ర ఒత్తిడి

సైనిక చర్యలతో పాటు ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే అమెరికా లక్ష్యం

ఎప్పుడైనా దాడికి సిద్ధమంటూ ఇరాన్‌కు ట్రంప్ బహిరంగ హెచ్చరిక



పశ్చిమాసియాలో ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో మోహరించిన తమ సైనిక బలగాల గడువును 2027 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు యుద్ధ విషయంలో మరిన్ని ప్రత్యామ్నాయాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన దీర్ఘకాలిక సైనిక వ్యూహంలో భాగమని 'వాల్ స్ట్రీట్ జర్నల్' తన కథనంలో వెల్లడించింది. ఇరాన్‌పై సైనిక చర్యలు, ఆర్థిక ఒత్తిడి, అవసరమైతే విస్తృత స్థాయి యుద్ధం వంటి అంశాలను ట్రంప్ పరిశీలనలో ఉంచడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట ఇరాన్‌పై స్వల్పకాలిక, నిర్ణయాత్మక సైనిక చర్యగా ప్రచారం చేసినప్పటికీ, ఇప్పుడు ఈ మోహరింపు భారీగా విస్తరించింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో సుమారు 50,000 మంది అమెరికా సైనికులు, 19 యుద్ధ నౌకలు, ఫైటర్ స్క్వాడ్రన్లు, వాయు రక్షణ విభాగాలు, పారాట్రూపర్లు మోహరించి ఉన్నారు. ఈ సుదీర్ఘ మోహరింపు కారణంగా అమెరికా సైనికులు, వారి కుటుంబాలు, సైనిక పరికరాలపై తీవ్ర భారం పడుతోందని 'వాల్ స్ట్రీట్ జర్నల్' పేర్కొంది. ఆర్మీ ఎయిర్ డిఫెండర్ల సేవా కాలాన్ని 9 నెలల నుంచి 12 నెలలకు పెంచారు. యూరప్, పసిఫిక్ ప్రాంతాల నుంచి వచ్చిన కొన్ని యూనిట్లు ఏడాదికి పైగా అక్కడే విధులు నిర్వర్తిస్తున్నాయి.నౌకాదళం కూడా ఇదే విధమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రస్తుతం రెండు విమానవాహక నౌకలు, 13 గైడెడ్-మిసైల్ డిస్ట్రాయర్‌లతో సహా మొత్తం 19 యుద్ధ నౌకలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. యుద్ధం ప్రారంభంలో పంపిన యూఎస్ఎస్ డెల్బర్ట్ డి. బ్లాక్, యూఎస్ఎస్ ట్రూయన్స్ వంటి నౌకలు, వాటిలోని 300 మంది సిబ్బంది నెలల తరబడి విరామం లేకుండా సముద్రంలోనే గడుపుతున్నారు. అదే సమయంలో ట్రంప్ యంత్రాంగం ఇరాన్‌పై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ప్రయోగించడం ద్వారా ఆ దేశ నాయకత్వాన్ని తిరిగి చర్చల టేబుల్‌పైకి తీసుకురావాలని వ్యూహరచన చేస్తోంది. ఆర్థిక ఒత్తిడితోనే ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని నిలిపివేస్తుందని, అందుకే ఈ యుద్ధాన్ని ముగిసినట్లుగా ప్రకటించడంపై ట్రంప్ తన సీనియర్ సహాయకులతో చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "హర్మూజ్ జలసంధిపై మాకు పూర్తి నియంత్రణ ఉంది. వాళ్ల ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోంది. ఇరాన్ ప్రజలు ఎప్పుడు తిరుగుబాటు చేస్తారు?" అని రాశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. "ఎప్పుడైనా, ఎక్కడైనా దాడులు చేసేందుకు అమెరికా పూర్తి సన్నద్ధంగా ఉంది. మేము వారి రాడార్ వ్యవస్థను ధ్వంసం చేశాం. వాళ్లు ఏం చేస్తున్నారో మాకు అన్నీ తెలుసు. వాళ్లు బాత్రూమ్‌కు వెళ్లినా మేము చూడగలం" అని వ్యాఖ్యానించారు. రాబోయే నవంబర్ మధ్యంతర ఎన్నికలపై ఈ యుద్ధం ప్రతికూల ప్రభావం చూపుతుందని ట్రంప్ సహాయకులు ఆందోళన చెందుతున్నప్పటికీ, ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకుని తాను నిర్ణయాలు తీసుకోవడం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. సైనిక చర్యలతో పాటు ఇరాన్ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసి, ఆ దేశ వాణిజ్య భాగస్వాములపై ఆంక్షలు విధించడం ద్వారా ఇరాన్‌ను లొంగదీసుకోవాలన్నది అమెరికా వ్యూహంగా కనిపిస్తోంది.

# రఘునాథపాలెం మండల సమగ్ర అభివృద్ధికి, రైతు సంక్షేమానికి అన్ని చర్యలు...

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఎల్నినో దృష్ట్యా రైతులు తక్కువ

కాలపరిమితి పంటలు సాగు చేయాలి

పామాయిల్ సాగుతో రైతులు

ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు

పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తాం

పుతానితండా లో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు

శంకుస్థాపన చేసిన మంత్రి



**ఖమ్మం, సెప్టెంబర్ -4: లోకల్ గైడ్:** రఘునాథపాలెం మండల ప్రజల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వంఅన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం పుతానితాండ గ్రామంలో పుతానితాండ జెడ్ పీ రోడ్డు నుండి రేపల్లెవాడ తాండ వరకు రూ. 330.92 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్నినో దృష్ట్యా తీవ్ర వాతావరణ పరిస్థితులు, వర్షాభావం, అల్ప వర్షపాతం వుందని, రైతులు సాంప్రదాయ పంటల కంటే తక్కువ కాలపరిమితి కలిగిన పంటలు సాగుచేయాలన్నారు. ఆయిల్ పామ్, మిర్చి, కూరగాయల సాగు తో లాభాలొస్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఎకరాకు రూ. 50,000 వరకు ప్రోత్సాహకం, అంతరపంటగా కూరగాయలు వేస్తే అదనంగా రూ. 2,000తో పాటు ఉచితంగా డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా 40 ఏళ్ల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని మంత్రి వివరించారు.మంచుకొండ ద్వారా నీటి విడుదల కు చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. బొగ్గువాగు ప్రాజెక్టు ద్వారా దాదాపు రూ . 100 కోట్ల వ్యయంతో పైప్‌లైన్ల ద్వారా చెరువులను నింపే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు అన్నారు. చెరువులు నిండటం వల్ల భూగర్భ జలాలు పెరిగి, రైతుల బోర్లకు నిరంతర నీటి సరఫరా అందుతుందని మంత్రి తెలిపారు.పోడు భూములకు పట్టాలు పొందిన రైతులకు బోర్లు, విద్యుత్ కనెక్షన్లు, సోలార్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ నెల 10 న సమస్య ఉన్నవారు దరఖాస్తు చేయాలన్నారు.మండలంలోని పొలాల దారులు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ. 100 కోట్ల ప్రతిపాదనల్లో భాగంగా రూ. 75 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే దాదాపు 200 రోడ్లకు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. నూతనంగా ఏర్పాటైన రఘునాథపాలెం మండలానికి తహశీల్దార్ కార్యాలయం, ఇతర మండల స్థాయి కార్యాలయాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి అన్నారు. గిరిజన విద్యార్థుల కోసం ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్' పాఠశాలను త్వరలోనే ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఇంటీగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు జరుగుతున్నాయని, ఇందులో ఇంగ్లీష్ మీడియం లో బోధన ఉంటుందని అన్నారు. స్వామినారాయణ స్కూళ్లలో స్థానిక పేద పిల్లలకు 10% ఉచిత సీట్లు లభించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పిల్లలను మంచిగా చదివించాలని, చదువుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.నిరుపేదలు, గుడిసెలలో నివసించే వారిని గుర్తించి వారికి ప్రాధాన్యత క్రమంలో 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఇతర సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవానికి అందేలా సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోందని, మంత్రుల చొరవతో పెద్ద ఎత్తున నిధులు మంజూరవుతూ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవుతున్నాయని తెలిపారు. ఇతర జిల్లాల్లో పనిచేసిన అనుభవంతో పోలిస్తే, ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులు అత్యంత వేగంగా, పారదర్శకంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాకు భారీగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టా కలిగిన భూమి యజమానులకు బోర్ వెల్ తవ్వుకోవడానికి అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా బోర్ వెల్ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న రోజే పరిశీలించి, అనుమతులు ఇచ్చేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10 న మండల కార్యాలయంలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి అనూప్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డీసీవో గంగాధర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, పిఆర్ ఈఈ మహేష్ బాబు, రఘునాథపాలెం మండల ఎంపీడీవో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, గ్రామ సర్పంచ్ మూడ్ చిన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

# సర్కారీ దవాఖానాలో 'షాడో' దర్బార్

రోగుల ప్రాణాలతో చెలగాటం!

అధికారి అవతారమెత్తిన కాంట్రాక్ట్ సూపర్వైజర్?

అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అరాచకాల పర్వం!

**లోకల్ గైడ్ : అశ్వారావుపేట** : మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ వైద్యశాల పేదలకు సంజీవనిగా మారాల్సింది పోయి, సమస్యల నిలయంగా మారింది. ప్రధాన అధికారుల బాధ్యతారాహిత్యం, సిబ్బంది నిర్లక్ష్యం, నర్సుల అక్రమ వసూళ్లు రోగులను నిలువునా దోచుకుంటున్నాయి. అత్యవసర సమయాల్లో వైద్యం అందించకుండా బాధితులను తప్పించుకునే ధోరణిలో ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయడం నిత్యకృత్యమైంది. మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాథమిక వ్యాధులకు కూడా సరైన కోర్సు ఇంజక్షన్లు వేళకు దొరకని దుస్థితి నెలకొంది. అంతటితో ఆగకుండా, సర్కారు ఆసుపత్రికి వచ్చే నిరుపేదలను దమ్మపేటలోని ప్రైవేట్ క్లినిక్‌లకు తరలించి జేబులు గుల్ల చేస్తున్న దందా బహిరంగ రహస్యంగా మారింది.

పెత్తనం సూపర్వైజర్‌ది, దాసోహం అధికారులది!

ఈ అవకతవకలన్నింటికీ మించి ఆసుపత్రిలో మరొక వ్యవస్థ సమాంతరంగా నడుస్తోంది. మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ వద్ద పనిచేసే ఒక సూపర్వైజర్ ఏకంగా ఆసుపత్రికే 'షాడో ఇన్‌చార్జి'గా అవతారమెత్తడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఒక ప్రముఖ









శాటిలైట్ న్యూస్ ఛానల్ ప్రతినిధి ముసుగు ధరించిన ఈ వ్యక్తి, ఆసుపత్రిలోని ఏ అధికారికి లేని పెత్తనాన్ని చెలాయిస్తున్నాడు.

రోగులకు సమస్య వస్తే పరిష్కరించాల్సిన సూపరింటెండెంట్, ఆర్ఎంవోలు ఆ సూపర్వైజర్ ముందు చేతులెత్తేయడం విస్మయం కలిగిస్తోంది. వైద్యశాల పరిపాలన, అంతర్గత నిర్ణయాలు, చివరికి రోగులకు అందే భోజనం నాణ్యత వరకు సర్వం తానై చక్రం తిప్పుతున్నాడు. మహిళా మండలి పేరుతో పైరవీలు నడిపి దక్కించుకున్న క్యాంటీన్ కేవలం బోర్డుకే పరిమితమైంది. కనీసం టీ, టిఫిన్ కూడా దొరకక సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు, బంధువులు అల్లాడిపోతున్నారు.




మీడియాపై ఆంక్షలు.. బెదిరింపుల దందా

ప్రజల పక్షాన నిలవాల్సిన విలేకరి హోదాను తన అక్రమాలకు రక్షణ కవచంగా వాడుకుంటున్న తీరు విస్మయపరుస్తోంది. లోపాలను వెలుగులోకి తెచ్చేందుకు తోటి మీడియా ప్రతినిధులు ఎవరైనా ఆసుపత్రికి వస్తే తాను విలేకరినేనని బెదిరింపులకు దిగడం నిత్యకృత్యమైంది. నేనుండగా ఇక్కడ ఎవరూ ఏమీ చేయలేరు అంటూ బెదిరింపులకు దిగడమే కాకుండా, సెక్యూరిటీ సిబ్బందిని ఉసిగొల్పి కెమెరాల్లోని ఫోటోలు, వీడియోలను బలవంతంగా డిలీట్ చేయిస్తున్న దాష్టీకం నడుస్తోంది. ?హక్కుల కోసం ప్రశ్నించే సామాన్య రోగులను సైతం భయభ్రాంతులకు గురిచేస్తూ, ఆసుపత్రిలోని లోపాలు బాహ్య ప్రపంచానికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా మేనేజ్ చేస్తున్నాడు. ప్రభుత్వ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ షాడో అధికారి ఆగడాలపై ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలి. కాంట్రాక్ట్ సిబ్బందిగా ఉంటూ ఆసుపత్రిని గుప్పిట్లో పెట్టుకున్న వ్యక్తులపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కాంట్రాక్ట్ సూపర్వైజర్ ముసుగులో విలేకరి హోదాను అడ్డం పెట్టుకుని, ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేట్ దందాలకు తాకట్టు పెడుతున్న ఈ షాడో మాఫియా లీడర్ ఆగడాలకు అధికారులు ఇకనైనా అడ్డుకట్ట వేస్తారా? వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ బృందాలు అశ్వారావుపేట ఆసుపత్రిపై తక్షణమే మెరుపు దాడులు నిర్వహించి, ప్రభుత్వ వ్యవస్థలను హైజాక్ చేసిన ఈ సూపర్వైజర్‌తో పాటు అతనికి వంతపాడుతున్న అధికారులపై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన బాధ్యతాయుతమైన వైద్య సేవలు అందించే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

రూ.2,500 ఆర్థిక సాయం, స్కూటీలు,

కేసీఆర్ కిట్‌పై స్పష్టత ఏది?

ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలి: మాజీ ఎమ్మెల్యే

దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు




**పెద్దపల్లి, సెప్టెంబర్ 4:( లోకల్ గైడ్ ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్య పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి అనంతరం వాటిని అమలు చేయడాన్ని విస్మరించిందన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో మహిళలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కాలపరిమితి నిర్ణయించి, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని ఇచ్చిన హామీనికూడా కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇచ్చిన ఈ హామీని ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మహిళలు, విద్యార్థినుల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను మరిచిపోయారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తల్లీ బిడ్డల సంక్షేమంకోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు ప్రభుత్వ సహకారం అందాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, పిల్లల సంక్షేమానికి సంబంధించిన పథకాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అవసరమైన నిధులను విడుదల చేసి, లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనం అందించాలని కోరారు. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేద కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా నిధులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలు, పేదలు, రైతులు, విద్యార్థులు, వృద్ధులు తదితర వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేశామని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంకూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మమతా రెడ్డి మాట్లాడుతూ మహిళలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. మహిళలు, యువతులు, పేద కుటుంబాల సమస్యలపై దశలవారీగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తాటిచెట్టు చామంతి శ్రీకాంత్, ఆకుల సువర్ణ శ్రీనివాస్ గౌడ్, జూపాక శ్వేత వెంకటేష్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కొయ్యడ సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నాజీమ్ సుల్తానా మోబిన్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, పుదరి చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్, సరేష్ బాబు, రెవెల్లి స్వామి, ఖదీర్ ఖాన్, కార్తీక్, పడాల సతీష్ గౌడ్, వైద శ్రీనివాస్, కాశి పాక వాసు, పల్లె మధు, తీగల సదయ్య, ముత్యాల రాజయ్య, చీకటి పోచాలు, రాంరెడ్డి, కారుపాకల సంపత్, సలేంద్ర రాములు, మేకల లక్ష్మణ్, జై, కొమ్రేష్, మెట్టు సమ్మయ్యగౌడ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు..

## విశ్రాంత కార్మికులకు 50శాతం పెన్షన్ పెంచాలి.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** సింగరేణి సంస్థలో పనిచేసే పదవి విరమణ పొంది అతితక్కువ పెన్షన్ పొందుతున్న బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్15వేలుగా ఇచ్చే విధంగా12వ వేజ్ బోర్డు వేతన సవరణ చర్చల్లో డిమాండ్ చేయాలని విశ్రాంత కార్మికుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతు సిపిఆర్ఎంఎస్ వైద్య సౌకర్యాలకు 8లక్షలకు బదులు 25లక్షలు చెల్లించే విధంగా డిమాండ్ చేయాలని,పెరిగిన గ్రాట్యుటీ సీలింగ్ ను అధికారులకు మాదిరిగానే 2017నుండే విశ్రాంత ఉద్యోగులకు చెల్లించే విధంగా కృషి చేయాలని గుర్తింపు సంఘం యూనియన్ నాయకులను డిమాండ్ చేశారు.సింగరేణిలో జరిగే ఎన్నికల్లలో విశ్రాంత ఉద్యోగులకు ఓటు హక్కు లేదనే ఉద్దేశ్యంతో బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను జాతీయ కార్మిక సంఘాల నాయకులు పట్టించుకోవడం లేదని సింగరేణిలో జరిగే రాబోయే యూనియన్ ఎన్నికలల్లో విశ్రాంత ఉద్యోగులకు ఓటు హక్కు లేకపోయినా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న తమ కొడుకులు,అల్లుళ్లు,కూతుర్లు సింగరేణిలో దాదాపు15,16వేల మంది విధులు నిర్వహిస్తున్నారనే విషయాన్ని జాతీయ కార్మిక సంఘాలు మరిచిపోకూడదని కోరారు.విశ్రాంత ఉద్యోగుల బొగ్గు పెన్షన్ దారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయని జాతీయ,ప్రాంతీయ కార్మిక సంఘాలను రాబోయే సింగరేణి ఎన్నికలల్లో చిత్తు చిత్తుగా ఓడిస్తామని ఈ సమావేశంలో తీర్మానం చేశారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,రాళ్ళబండి రాజన్న,ఎన్ సదాశివ చారి,పూదరి నర్సయ్య,హనుమంత రావు,ఇరుకుళ్ల జనార్ధన్,సంగెం రాంచందర్,బి జ్ఞాని,ఆర్ పర్వతాలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లల్లో తప్పుడు రిపోర్ట్స్ ఇస్తే కమిటీ సభ్యులపై వేటు.

**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 4.:** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తప్పుడు రిపోర్టులు ఇచ్చే ఇందిరమ్మ కమిటీ సభ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా యంత్రాంగం హెచ్చరించింది. అర్హులైన ఒంటరి మహిళలు, పేదలను పక్కన పెట్టి అనర్హులకు సిఫార్సు చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసింది. తప్పుడు రిపోర్ట్స్ ఇస్తే ఎలాంటి చర్యలు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు విఆర్ఓ పంచాయతీ సెక్రటరీ తప్పుడు విచారణ రిపోర్ట్స్ ఇస్తే,1). కమిటీ నుండి తొలగింపు.వెంటనే ఇందిరమ్మ కమిటీ నుండి బర్తరఫ్ చేస్తారు. 2). క్రిమినల్ కేసు. అనర్హులకు లబ్ది చేకూర్చేందుకు తప్పుడు పత్రాలు సృష్టించినందుకు ఐపిసి 420,468 సెక్షన్ల కింద కేసు నమోదు అవుతుంది. 3). ఇల్లు రద్దు.వారి సిఫార్సు మేరకు ఇచ్చిన ఇల్లు వెంటనే రద్దు చేసి అర్హులకు కేటాయిస్తారు 4). ఆస్తి రికవరీ.ప్రభుత్వానికి నష్టం కలిగిస్తే ఆ మొత్తాన్ని వారి నుండి రికవరీ చేస్తారు. ఒంటరి మహిళలకు తొలి ప్రాధాన్యత: భర్త వదిలేసిన మహిళలకు, వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, 30 ఏళ్లు దాటిన అవివాహిత పేద మహిళలకు మొదటి జాబితాలోనే ఇల్లు ఇవ్వాలి. వీరికి భర్త పేరు అవసరం లేదు. ఫిర్యాదు ఎక్కడ చేయాలి తప్పుడు రిపోర్ట్ పై ఎవరైనా సామాన్యుడు మ హబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయం లో 1915 టోల్ ఫ్రీ నంబర్ లో లేదా హెచ్ టి టి పి:ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ గవర్నమెంట్ ఇన్ లో ఫిర్యాదు చేయవచ్చు.ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచుతారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులు స్వాధీనం.



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని తాళ్ల గురజాల ఎస్ఐ బి రామకృష్ణ శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,టాస్క్ ఫోర్స్ ఎసిపి ల విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాల త నిఖీలు చేపట్టగా,అనుమానాస్పదంగా వెళ్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేసి,వాహనంలో పశువులను నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నట్లు గుర్తించామని ఎస్ఐ తెలిపారు.వాహనాన్ని అదుపులోకి తీసుకుని,అందులో ఉన్న పశువులను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం పశువులను సురక్షిత ప్రదేశానికి తరలించే చర్యలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు పశువులను తరలించే సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు,అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని ఎస్సై పేర్కొన్నారు.నిబంధనలను ఉల్లంఘించి పశువులను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా పశువులను ఇరుకుగా కుక్కడం, తగిన ఆహారం,నీరు అందించకుండా తరలించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

### టాటా కెమికల్స్‌కు కెన్యా అధ్యక్షుడి షాక్..

## 100 ఏళ్ల తర్వాత కీలక ఆదేశం!


**టాటా కెమికల్స్ కార్యకలాపాలు ఆపాలని రూటో ఆదేశం**

**వందేళ్లుగా ఉన్న సంస్థపై కెన్యా అధ్యక్షుడి అసంతృప్తి**

**స్థానిక పెట్టుబడులు, ఉద్యోగాలు లేవని రూటో ఆరోపణ**

**టాటా స్థానంలో కొత్త పెట్టుబడిదారులను తెస్తామన్న రూటో**

**'మగాడి'లో 1911లో ప్రారంభమైన టాటా కార్యకలాపాలు**



కెన్యాలో టాటా కెమికల్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. 'లేక్ మగాడి'లో కార్యకలాపాలు నిలిపివేయాలని ఆ దేశ అధ్యక్షుడు విలియం రూటో ఆదేశించారు. వందేళ్లకు పైగా అక్కడ కార్యకలాపాలు సాగిస్తున్నా.. స్థానికంగా తగిన పెట్టుబడులు, ఉద్యోగాలు, పరిశ్రమలు తీసుకురాలేదని ఆయన ఆరోపించారు. కజియాడో ప్రాంతంలో గురువారం జరిగిన అభివృద్ధి కార్యక్రమంలో రూటో ఈ వ్యాఖ్యలు చేశారు. 'లేక్ మగాడి' వనరులతో స్థానిక ప్రజలకు ప్రయోజనం కలగాలని అన్నారు. టాటా కెమికల్స్ స్థానంలో కొత్త పెట్టుబడిదారులను తీసుకొస్తామని చెప్పారు. కజియాడోలోనే గాజు పరిశ్రమ, రసాయనాల తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కెన్యా సహజ వనరులను వెలికితీసి ఇతర దేశాలకు పంపించడం కాకుండా.. దేశంలోనే వాటిని ప్రాసెస్ చేయాలని రూటో అన్నారు. అలా చేస్తే స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని చెప్పారు. పరిశ్రమలు వస్తాయని, పన్నుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. వనరులు ఉన్న ప్రాంత ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం దక్కాలని స్పష్టం చేశారు. అయితే రూటో నిర్ణయంపై ప్రతిపక్ష డెమోక్రసీ ఫర్ ది సిటిజన్స్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ చర్య వెనుక అధ్యక్షుడి వ్యాపార ప్రయోజనాలు ఉన్నాయని ఆరోపించింది. మగాడి ప్రాంతంలో భారీ లిథియం నిల్వలు ఉన్నాయని, చమురు అన్వేషణకు అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. టాటా కెమికల్స్‌ను తప్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఈ నిర్ణయం వల్ల లక్ష మందికి పైగా ప్రజల జీవనోపాధిపై ప్రభావం పడొచ్చని హెచ్చరించింది. జులైలోనే 'మగాడి' సోడా ఫ్యాక్టరీ కార్యకలాపాలు నిలిపివేయాలని కెన్యా ప్రభుత్వం ఆదేశించింది. సోడా యాష్ ఎగుమతులను కూడా ఆపేసింది. 'లేక్ మగాడి'లో టాటా కెమికల్స్ కార్యకలాపాలు 1911లో ప్రారంభమయ్యాయి. 2005లో టాటా కెమికల్స్ సంస్థను సొంతం చేసుకుంది. అక్కడ ట్రోనా నుంచి సోడా యాష్ తయారు చేస్తోంది. గాజు, డిటర్జెంట్లు, రసాయనాలు, నీటి శుద్ధిలో దీనిని ఉపయోగిస్తారు.

# ప్రపంచ పవర్‌ఫుల్ దేశాల సరసన భారత్..

# జాబితా నుంచి అమెరికా ఔట్..!



కిర్గిజిస్థాన్‌లోని షాంఘై సదస్సులో భారత్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. బెలారస్ అధ్యక్షుడు చైనా, రష్యా పక్కన భారత్‌ను మూడు కీలక శక్తులలో ఒకటిగా పేర్కొన్నారు, అమెరికాను జాబితా నుండి మినహాయించారు. ఉగ్రవాదంపై మోడీ స్పష్టమైన వైఖరి, ఇరాన్ సమస్యపై దౌత్యం, పుతిన్‌తో భేటీ భారత్ పెరుగుతున్న అంతర్జాతీయ ప్రభావాన్ని చాటాయి. ఈ పరిణామాలు భారత్ వ్యూహాత్మక ప్రాధాన్యతను పెంచాయి.కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (షాంఘై) శిఖరాగ్ర సమావేశంలో భారత్‌కు అనూహ్య ప్రశంసలు లభించాయి. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో భారత్‌ను ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాల సరసన నిలిపారు. చైనా, రష్యాతో పాటు భారత్‌ను మూడు కీలక శక్తులుగా అభివర్ణించారు.భారత్, చైనా, రష్యానే మూడు శక్తులు వేదికపై లుకాషెంకో మాట్లాడుతూ.. సభ్య దేశాలన్నీ సమానమే అయినప్పటికీ, చైనా, భారత్, రష్యా మూడు అత్యంత శక్తివంతమైన దేశాలని గుర్తించాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మూడు దేశాలు ఆర్థికంగా బలమైనవి, వనరులు కలిగినవి, అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల్లో అమెరికాను ఆ మూడు దేశాల జాబితాలో ప్రస్తావించకపోవడం అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తించింది.ఇరాన్‌పై దాడులపై షాంఘై కీలక ప్రకటనఇదే సమయంలో పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై షాంఘై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌పై జరిగిన సైనిక దాడులను ఖండిస్తూ 'బిష్కెక్ డిక్లరేషన్'ను సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధంగా ఉన్నాయని, అంతర్జాతీయ శాంతి, భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తున్నాయని ప్రకటన పేర్కొంది. అయితే భారత్ ఈ సంయుక్త ప్రకటనకు మద్దతు తెలిపింది. అయితే భారత్ తన ద్వైపాక్షిక ప్రకటనల్లో అమెరికా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా.. ఇరాన్ సార్వభౌమత్వానికి మద్దతు, సమస్యలకు రాజకీయ-దౌత్య పరిష్కారమే మార్గమని తన వైఖరిని కొనసాగించింది.ఉగ్రవాదంపై మోదీ స్పష్టమైన వైఖరి సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భద్రత, కనెక్టివిటీ, అవకాశాలపై భారత్ ప్రాధాన్యతలను వివరించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటువాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు ఉండకూడదని భారత్ మరోసారి స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదితర నేతల సమక్షంలో మోదీ.. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే శక్తులను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.మోదీ--పుతిన్ భేటీ.. కీలక చర్చలుసదస్సు సందర్భంగా భారత ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, ఇంధనం, అంతరిక్షం, ఆర్థిక సహకారంతో పాటు పశ్చిమాసియా, బ్లాక్ సీ ప్రాంత పరిణామాలపై చర్చించారు. యుద్ధాలకు ముగింపు పలికి చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని మోదీ పునరుద్ఘాటించారు.మొత్తంగా బిష్కెక్ షాంఘై సదస్సు.. భారత్‌ను కీలక ప్రపంచ శక్తిగా లుకాషెంకో అభివర్ణించడం, ఇరాన్ అంశంపై సంయుక్త ప్రకటన, ఉగ్రవాదంపై మోదీ స్పష్టమైన వైఖరి, రష్యా-చైనాలతో భారత్ దౌత్య చర్చలు వంటి పరిణామాలతో అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## పవన్‌కు చంద్రబాబు స్పెషల్ కాల్..! పుట్టినరోజున ఫోన్ చేసి ఏం చెప్పారంటే..

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం కేరళలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ ఆరోగ్యంపై ఆరా తీశారు. పంచాయతీరాజ్, గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో పవన్ కృషిని చంద్రబాబు కొనియాడారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ఆయన నిబద్ధతను ప్రశంసించారు. మంత్రి నారా లోకేష్ కూడా పవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనకు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా పవన్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు.. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. చంద్రబాబు తన సందేశంలో పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో చేపడుతున్న సంస్కరణలను ప్రస్తావించారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం నుంచి పచ్చదనం పెంపు వరకు ఆయన తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు పవన్ నిరంతరం పనిచేస్తున్నారని కొనియాడారు. ఇక పవన్ పుట్టినరోజున చంద్రబాబు స్వయంగా ఫోన్ చేసి ఆరోగ్యం గురించి ఆరా తీశారు.

ప్రస్తుతం కేరళలో పవన్ కల్యాణ్

ప్రస్తుతం పవన్ కల్యాణ్ కేరళలో ఉన్నారు. ఇటీవల ముంబైలో భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన.. ఆ తర్వాత కొంతకాలం విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. శస్త్రచికిత్స అనంతర చికిత్సలో భాగంగా ఫిజియోథెరపీతో పాటు ఆయుర్వేద చికిత్స కూడా తీసుకుంటున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రస్తుతం



కేరళలో ఉంటూ చికిత్స కొనసాగిస్తున్నారు. ఈసారి కేరళలోనే పుట్టినరోజుచికిత్స, విశ్రాంతి కారణంగా పవన్ కల్యాణ్ ఈసారి తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్నారు. సాధారణంగా పవన్ జన్మదినం సందర్భంగా అభిమానులు, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, వేడుకలు నిర్వహిస్తుంటారు. అయితే ఈసారి పవన్ స్వయంగా వేడుకలకు దూరంగా ఉండి ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు. శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేష్ ఇదిలా ఉండగా.. పవన్‌కు సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్‌ను సినీ అభిమానులకు 'పవర్ స్టార్', జనసైనికులకు 'సేనాని', తనకు దేవుడిచ్చిన అన్నయ్యగా లోకేష్ అభివర్ణించారు. ఆయన ఆయురారోగ్యాలతో వందేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు..

# అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!

మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్

డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే సూచనలు

500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం

భారత్ విశ్వసనీయ రక్షణ భాగస్వామి అన్న గోర్

జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

భారత స్థిరత్వం కీలకం

భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు.

రక్షణ బంధం మరింత బలోపేతం



భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు.

వరుస పర్యటనలతో బంధం బలోపేతం

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.

క్వాడ్‌పై అమెరికా ప్రత్యేక ఆసక్తి

భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ కూడా ఇరు దేశాల భాగస్వామ్యంలో కీలకమని గోర్ అన్నారు. మానవతా సాయం, విపత్తుల నిర్వహణ, సైనిక సహకారం, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, కీలక ఖనిజాల రంగాల్లో నాలుగు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. త్వరలో నాలుగు దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం నిర్వహించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# నిధి అగర్వాల్ కొత్త సినిమా.. ఈసారి ఏకంగా మైథలాజికల్ థ్రిల్లర్!



**వరాహ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న సినిమా**
**నిధి పుట్టినరోజున ప్రారంభమైన చిత్రీకరణ**
**సినిమాకు శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం**
**హీరోయిన్ ప్రధానంగా సాగే కథ**

హీరోయిన్ నిధి అగర్వాల్ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసారి ఆమె ఓ విభిన్న కథతో అలరించనున్నట్లు తెలుస్తోంది. నిధి తదుపరి చిత్రం మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కనుందని సినీ వర్గాల సమాచారం. హీరోయిన్ ప్రధానంగా సాగే ఈ కథలో ఆమె ఇప్పటివరకు చేయని పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వరాహ ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా ఆ సంస్థకు తొలి ప్రొడక్షన్. సునీత్ పడోల్కర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'తంత్ర' ఫేమ్ శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిస్తున్నాడు. నిధి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. అదే రోజు చిత్రీకరణ కూడా మొదలైంది. సినిమా ప్రారంభోత్సవంలో పి. అశోక్, పి. రేణుక తొలి షాట్‌కు కెమెరా స్విచాన్ చేశారు.



నిధి అగర్వాల్ చిత్రబృందంతో కలిసి కార్యక్రమంలో పాల్గొంది. ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్', పవన్ కల్యాణ్ నటించిన 'హరి హర వీర మల్లు' చిత్రాల్లో నిధి నటనకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ఆమె ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

సినిమా ప్రారంభం సందర్భంగా మేకర్స్ నిధి ఫస్ట్‌లుక్‌ను కూడా విడుదల చేశారు. అందులో ఆమె ఒక చేతిలో దీపం పట్టుకుని.. మరో చేతితో దానికి రక్షణగా నిలిచినట్లు కనిపిస్తోంది. వెనుక భాగంలో అనేక చేతులతో ఉన్న దేవత ఆకారం కనిపిస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి హీరోయిన్ చుట్టూ తిరిగేలా బలమైన కథను సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే సినిమా టైటిల్‌ను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.



# 'సలార్ 2'పై బిగ్ అప్డేట్.. అదే టైమ్‌లో రిలీజ్ కన్‌ఫర్మ్!






ఇండియాన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్, మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'సలార్ 2: శౌర్యాంగపర్వం'. మొదటి భాగం 'సలార్: పార్ట్ 1 - సీజ్‌ఫైర్' థియేటర్లలో తెచ్చిన తుఫాన్ ఎలాంటిదో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ సీక్వెల్ షూటింగ్ రిలీజ్ కి సంబంధించి, ఒక సాలిడ్ అప్డేట్ బయటకు వచ్చింది. ఈ వార్తతో ప్రభాస్ అభిమానుల్లో ఒక్కసారిగా పండగ వాతావరణం నెలకొంది. మరి ఆ అప్డేట్ పైన మనము ఓ లుక్ వేద్దాం.. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్న 'సలార్ 2' షూటింగ్ ఇప్పటికే కొంత భాగం పూర్తయింది. మిగతా చిత్రీకరణను వచ్చే ఏడాదిలోనే అంటే 2027లో పూర్తి చేయాలని మేకర్స్ గట్టిగా డిసైడ్ అయ్యారు. ఇక ఖాన్సార్ సామ్రాజ్యంలో దేవ, వరదరాజ మన్నార్ ల మధ్య రాబోయే అసలైన యుద్ధం కోసం ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ తాజా క్లారిటీతో సినిమాపై మరింత హైప్ పెరిగింది. ఎన్టీఆర్ సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీ: ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో కలిసి 'డ్రాగన్' సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుండగా, 2027 ప్రారంభం నాటికే దీన్ని పూర్తి చేయాలని నీల్ ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమా పనులు ముగియగానే ప్రశాంత్ నీల్ తన దృష్టినంతా పూర్తిగా 'సలార్ 2' పైనే పెట్టనున్నారు. వరుస ప్రాజెక్టులతో ప్రభాస్ హడావిడి: మరోవైపు ప్రభాస్ కూడా తన చేతిలో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'ఫౌజీ' చిత్రం ముగింపు దశకు చేరుకుంది. అలాగే 'స్పిరిట్', 'కల్కి 2' చిత్రాల షూటింగ్‌లు కూడా రీసెంట్‌గానే మొదలయ్యాయి. ప్రశాంత్ నీల్ వచ్చేలోగా ప్రభాస్ తన 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్స్ ఒక కొలిక్కి తీసుకురానున్నారు.

# 25వ సినిమా.. చైతూ ఏ లెక్కలో వెళ్తాడో!



నాగచైతన్య కెరీర్ ఇప్పుడు 25వ సినిమా దగ్గరకు వచ్చేసింది. మైల్‌స్టోన్ నంబర్ కావడంతో సహజంగానే ఫ్యాన్స్‌లో కాస్త ఎక్కువ అంచనాలు ఉంటాయి. అయితే అంతకంటే ముందు చైతూ చేస్తున్న వృషకర్మ కూడా చిన్న సినిమా కాదు. తండేల్ తో ఇప్పటికే వంద కోట్ల క్లబ్ చూసిన చైతూ, ఇప్పుడు తన కెరీర్‌లోనే పెద్ద కాన్వాస్‌లో కనిపించే సినిమాతో ముందుకు వస్తున్నాడు. విరూపాక్షతో తొలి సినిమాకే వంద కోట్ల రేంజ్ చూసిన కార్తీక్ దండు వృషకర్మను తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటివరకు బయటకు వచ్చిన కంటెంట్‌లో మిస్టరీ, అడ్వెంచర్, గ్రాఫిక్స్‌కు మంచి స్పేస్ కనిపిస్తోంది. చైతూ కూడా ఇంతకుముందు చేయని ప్రపంచంలోకి వెళ్లాడు. సినిమా కంటెంట్ క్లిక్ అయితే తండేల్ తర్వాత ఆయన మార్కెట్‌ను మరో మెట్టు ఎక్కించే అవకాశం దీనికి ఉంది.

అందుకే వృషకర్మ తర్వాత వచ్చే 25వ సినిమా మీద ఫ్యాన్స్ లెక్క కూడా కాస్త వేరుగా ఉంటుంది. మైల్‌స్టోన్ కాబట్టి భారీ బడ్జెట్ ఉండాలనే రూల్ ఏమీ లేదు. కానీ ముందు సినిమా విజువల్‌గా పెద్ద స్థాయిలో ఉండి, బాక్సాఫీస్ దగ్గర కూడా మంచి రిజల్ట్ ఇస్తే తర్వాత వచ్చే సినిమాకు అంచనాలు ఆటోమేటిక్‌గా పెరుగుతాయి. అప్పుడు 25వ సినిమా కోసం చైతూ ఎలాంటి కథ ఎంచుకుంటాడన్నదే ఎక్కువ ఆసక్తి పెంచుతుంది. ఇక్కడే వెంకీ అట్లూరి పేరు వినిపిస్తోంది. నాగవంశీ నిర్మాణంలో చైతూ 25వ సినిమాను వెంకీ డైరెక్ట్ చేసే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇంకా అధికారికంగా ఏమీ ఫిక్స్ కాలేదు. కానీ ఈ కాంబినేషన్ నిజమైతే ఫ్యాన్స్ లో అంచనాలు మళ్ళీ మరోలా పెరుగుతాయి. వృషకర్మ తరహా భారీ అడ్వెంచర్ తర్వాత వెంకీ అదే రూట్‌లో వెళతాడా అనేది అసలు డౌట్

# డిలే భారాన్ని సంక్రాంతి మోయగలదా

సాయి దుర్గా తేజ్ నటిస్తున్న 'సంబరాల ఏటిగట్టు' సినిమాను ఇంకా ఎంత కాలం సాగదీస్తారు అనే టాక్ అయితే ఉంది. మొదట్లో ఈ మూవీని 2025 సెప్టెంబర్ 25న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. ఆ డేట్ వర్కౌట్ కాలేదు. ఆ తర్వాత ఈ ఏడాది జూన్ లో ఒక అప్డేట్ ఇస్తూ 2026 డిసెంబర్ లో థియేటర్లలోకి తీసుకొస్తామని చెప్పారు. కట్ చేస్తే ఇప్పుడు ఏకంగా 2027 జనవరి 12కి వాయిదా వేశారు. ఫైనల్ గా సినిమాను సంక్రాంతి బరిలో దించుతున్నారు. పండగ సీజన్ దొరకడం పెద్ద ప్లస్ పాయింట్ అయినా, ఇన్నాళ్ల డిలేని సంక్రాంతి అడ్వాంటేజ్ ఒక్కటే బ్యాలెన్స్ చేయగలదా అనే డౌట్ వస్తుంది. వచ్చే ఏడాది సంక్రాంతి రేసు ఇప్పటికే టైట్ అయిపోయింది. జనవరి 8న మహాకాళి థియేటర్లలోకి వస్తుంటే, శర్వానంద్ శ్రీను వైట్ల కాంబోలో తెరకెక్కిన జార్జ్ క్రిష్ జనవరి 14న రాబోతోంది. నాగార్జున కూడా సడన్ సర్ ప్రైజ్ ఇవ్వచ్చు. వీటికి తోడు వెంకటేష్ కళ్యాణ్ రామ్ లతో అనిల్ రావిపూడి చేస్తున్న మల్టీస్టారర్ సినిమా కూడా పండగనే టార్గెట్ చేసింది.




రిలీజ్ టైమ్ కి వీటిలో ఎన్ని సినిమాలు రేసులో నిలబడతాయో ఇప్పుడే చెప్పలేం కానీ, బాక్సాఫీస్ దగ్గర మాత్రం గట్టి ఫైట్ తప్పదనే విషయం క్లియర్ గా తెలుస్తోంది. సంబరాల ఏటిగట్టు టీమ్ కు ఉన్న అసలు సమస్య రిలీజ్ డేట్ ఒక్కటే కాదు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్, క్యారెక్టర్ పోస్టర్లు ఎప్పుడో బయటకు వచ్చేశాయి. మధ్యలో ఇలా పదే పదే రిలీజ్ వాయిదా పడుతూ వస్తుంటే జనాల్లో ఆటోమేటిక్ గా ఆసక్తి తగ్గిపోతుంది. జనవరి వచ్చేసరికి ఇది ఎప్పటినుంచో నానుతున్న సినిమా అనే ఫీలింగ్ రాకుండా చూసుకోవాలి. ఇప్పుడే చూడాల్సిన ఫ్రెష్ మూవీ అనే వైబ్స్ క్రియేట్ చేయాలి. దానికి తగ్గట్టుగానే మేకర్స్ ప్రమోషనల్ కంటెంట్ ను చాలా కొత్తగా డిజైన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. పండగ సీజన్ అనగానే బిజినెస్ పరంగా రేట్లు పెంచి అమ్ముకునే ఆస్కారం ఉంటుంది. అయితే ఇప్పటికే చాలా డిలే అయిన ప్రాజెక్ట్ కావడంతో, సంక్రాంతి పేరు చెప్పి థియేట్రికల్ టార్గెట్ ను అమాంతం పెంచేస్తే అసలుకే మోసం వస్తుంది. ఒకేసారి ఐదారు సినిమాలు థియేటర్లలో ఉన్నప్పుడు కచ్చితంగా స్క్రీన్స్ పంచుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. అలాంటప్పుడు సినిమా టాక్ కాస్త అటూ ఇటూగా ఉన్నా కలెక్షన్స్ రికవర్ చేసుకోవడానికి టైమ్ దొరకదు. కాబట్టి రేట్ల విషయంలో మేకర్స్ జాగ్రత్తగా అడుగులు వేయాలి. వరుస సెలవులు ఉండటం, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కట్టడం వల్ల మంచి టాక్ వస్తే రెండో రోజు నుంచే కలెక్షన్స్ పికప్ అవుతాయి. ఈ సినిమా కోసం సాయి దుర్గా తేజ్ తన లుక్, ఫిజిక్ ను పూర్తిగా మార్చేశాడు. ఐశ్వర్య లక్ష్మి, జగపతి బాబు, శ్రీకాంత్, సాయికుమార్ లాంటి స్ట్రాంగ్ కాస్టింగ్ కూడా ఈ ప్రాజెక్ట్ లో ఉంది. కాబట్టి సినిమాలో కంటెంట్ పరంగా కావాల్సినంత స్టఫ్ ఉందనే చెప్పాలి.

# రాశి ఖన్నా స్టన్నింగ్ లుక్స్.. సోషల్ మీడియాలో క్రేజీ ఫొటోలు



టాలీవుడ్ అందాల భామ రాశి ఖన్నా సరికొత్త గ్లామరస్ ఫొటోషూట్‌తో సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఆమె అద్భుతమైన అందాలు, స్టైలిష్ లుక్స్ అభిమానులను కట్టిపడేస్తున్నాయి. వింటేజ్, వింటర్-చిక్ శైలిలో ఆమె పంచుకున్న ఈ లేటెస్ట్ పిక్స్ ప్రస్తుతం నెట్టంట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. రాశి ఖన్నా గ్లామర్, ఆమె ఫ్యాషన్ సెన్స్ చూసి నెటిజన్లు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తూ ఈ ఫొటోలను తెగ ట్రెండ్ చేస్తున్నారు. 5 అదిరిపోయే డ్రెస్సింగ్ స్టైల్ : ఈ లేటెస్ట్ ఫొటోషూట్‌లో రాశి ఖన్నా ధరించిన దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భుజాలపై నుండి జారిపడేలా డిజైన్ చేసిన ఎరుపు రంగు శాలువాను టాప్‌లా స్టైల్ చేయగా, దానికి మ్యాచింగ్‌గా హై-వేస్ట్ బ్లాక్ అండ్ వైట్ ప్లీటెడ్ చెకర్డ్ మిడ్డీ స్కర్ట్ ధరించారు. ఇక ఈ కలర్ కాంబినేషన్ ఆమెకు వింటాజ్ లుక్‌తో పాటు రాయల్ ఎలిగెన్స్ తెచ్చిపెట్టింది. అలరిస్తున్న మేకప్, హెయిర్ స్టైల్: సాఫ్ట్ వేవీ హెయిర్, వార్మ్ బ్రాంజ్ మేకప్, ప్లష్ నూడ్ లిప్‌స్టిక్‌తో రాశి చాలా క్లాసీగా కనిపిస్తున్నారు. కెమెరా వైపు ఆమె చూస్తున్న తీరు, చూపులతోనే మాయ చేసేలా ఉంది. ఇక సౌత్ నుంచి నార్త్ వరకు అన్ని భాషల ప్రేక్షకులను తన నటనతో, అందంతో మెప్పిస్తున్న రాశి ఖన్నా, ఫ్యాషన్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలు చేస్తూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. చేతినిండా క్రేజీ ప్రాజెక్టులు: ప్రస్తుతం రాశి ఖన్నా కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉంది. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌లలో ఆమె వరుసగా పెద్ద సినిమాల్లో నటిస్తున్నారు. రాశి ఖన్నా తమిళంలో 'అగత్య', తెలుగులో 'తెలుసు కదా' అలాగే వార్ డ్రామా '120 బహదూర్' సినిమాల్లో నటించి మెప్పించారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి 'ఉస్తాద్ భగత్ సింగ్'లో కూడా నటించారు. ఇక రజనీకాంత్‌తో 'ధర్మన్' మూవీలో నటిస్తూ భారీ ప్రాజెక్టులను తన ఖాతాలో వేసుకున్నారు. గతంలో షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిలతో కలిసి నటించి మంచి విజయం సాధించిన 'ఫర్జీ' సిరీస్‌కు సీక్వెల్‌గా రాబోతున్న 'ఫర్జీ 2' షూటింగ్‌లో తాజాగా ఆమె పాల్గొంటున్నారు. ఇందులో ఆమె 'మేఘా వ్యాస్' అనే పాత్రలో మరోసారి మెప్పించనున్నారు. ఈ విషయాన్ని రాశి స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఇటీవల వెల్లడించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు గ్లామరస్ ఫొటోషూట్‌లతో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ, మరోవైపు వైవిధ్యమైన సినిమాలతో దూసుకుపోతున్న రాశి ఖన్నా, రాబోయే





# న్యూయార్క్‌లో 'ఇండియా డే పరేడ్'.. చీఫ్ గెస్ట్‌గా మెరిసిన పూజా హెగ్డే!




అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఆగస్టు 16న నిర్వహించిన 44వ 'ఇండియా డే పరేడ్' అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు టాలీవుడ్, బాలీవుడ్ నటి పూజా హెగ్డే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పసుపు రంగు సాంప్రదాయ దుస్తుల్లో ఆమె మెరిసిపోతూ భారతీయులందరినీ ఆకట్టుకున్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతిని చాటిచెప్పే ఈ వేడుకలో పూజా హెగ్డే సందడి చేయడం మనందరికీ ఎంతో గర్వకారణంగా మారింది. అమెరికా వీధుల్లో భారతీయ కోలాహలం: ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ (ఫీఐూూ) ఆధ్వర్యంలో జరిగిన ఈ పరేడ్, భారతదేశం వెలుపల జరిగే అతిపెద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఒకటిగా నిలిచింది. ఇక మాడిసన్ అవెన్యూలోని ఈస్ట్ 38వ వీధి నుండి ఈస్ట్ 27వ వీధి వరకు ఈ వేడుకలు ఎంతో ఉత్సాహంగా సాగాయి. న్యూయార్క్ వీధులన్నీ భారతీయ జెండాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మారుమోగిపోయాయి. ప్రత్యేక ఇతివృత్తంతో స్వాతంత్ర్య వేడుకలు: ఈ ఏడాది వేడుకలను "సాంప్రదాయంలో సామరస్యం" అనే ప్రత్యేక ఇతివృత్తంతో నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర్య 80వ వార్షికోత్సవానికి చిహ్నంగా ఈ కార్యక్రమం నిలిచింది. ఇక విదేశాల్లో ఉంటున్న భారతీయులంతా ఒక్కటై తమ దేశభక్తిని, ఐక్యతను చాటుకోవడానికి ఈ వేడుక ఒక వేదికగా ఉపయోగపడింది. బుల్లితెర నటుల సందడి: ఈ పరేడ్‌లో పూజా హెగ్డేతో పాటు ప్రముఖ టీవీ సిట్‌కామ్ 'తారక్ మెహతా కా ఊల్టా చష్మా' నటీనటులు కూడా పాల్గొని రచ్చ చేశారు. దిలీప్ జోషి (జేఠాలాల్), బల్విందర్ సింగ్ సూరి (రోషన్ సింగ్), నితీష్ భలుని (టప్పు), సోనాలికా జోషి (మాధవి), అమిత్ భట్ (చంపక్‌లాల్) మరియు మందార్ చంద్వద్కర్ (భిడే) తమ నటనతో, సందడితో అభిమానులను అలరించారు. వేడుకల అనంతరం పూజా హెగ్డే అక్కడి ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "వేలాది మంది భారతీయులు న్యూయార్క్‌లో మన సంస్కృతిని గర్వంగా చూపించడం నిజంగా గొప్ప విషయం. ఇక ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొనడం నాకెంతో గర్వంగా, గౌరవంగా ఉంది. ఈ తీపి జ్ఞాపకం నా గుండెల్లో ఎప్పటికీ ఉండిపోతుంది" అని ఆమె రాసుకొచ్చారు. గ్లోబల్ స్టేజ్‌పై భారతీయ అందం: గ్లోబల్ వేదికపై మన మాతృభూమికి ప్రాతినిధ్యం వహిస్తూ పూజా హెగ్డే ఎంతో గౌరవంగా, హుందాగా వ్యవహరించారు. పసుపు రంగు చీరలో ఆమెను చూసిన అభిమానులు "గ్లోబల్ స్టేజ్‌పై ఇండియాను ఎంతో చక్కగా రిప్రజెంట్ చేశారు" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. విదేశీ గడ్డపై మన సంస్కృతిని సగర్వంగా చాటిచెప్పిన ఈ వేడుక ప్రతి ఒక్కరి హృదయాలను గర్వంతో నింపేసింది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499